RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వసంతంలోకి వ దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 54 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, జూన్, 10, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## ప్రాజెక్ట్ ఏకపక్ష నిర్ణయం కాదు..

### కాళేశ్వరం ప్రాజెక్ట్ విమర్శలపై కేటీఆర్ కౌంటర్.. రాజకీయ కుట్రలపై గట్టి విమర్శలు !

**హైదరాబాద్, జూన్,9,తెలంగాణ పత్రిక:** తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ పై జరుగుతున్న దుష్ప్రచారానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి ఒకే ఎజెండాతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేయాలనే రాజకీయ కుట్రలో నిమగ్నమయ్యాయని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక వ్యక్తిగత నిర్ణయం కాదని, అప్పటి మంత్రివర్గం సమిష్టిగా తీసుకున్న నిర్ణయంగా కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని అప్పటి మంత్రులు ఈటల రాజేందర్, హరీష్ రావు కూడా స్పష్టంగా చెప్పారు. "ప్రాజెక్ట్ అనేది ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం, దాని అమలు బాధ్యత అధికారులదే," అని కేటీఆర్ తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తిగా పారదర్శకంగా జరిగిందని, దాచాల్సిందేమీ లేదని కేటీఆర్ తెలిపారు. "ఈ రోజు హరీష్ రావు చేసిన ప్రజెంటేషన్ చూస్తే, కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యత, ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ అర్థమవుతాయి.

## 11 ఏళ్ల మోదీ పాలన..

# ప్రజాసేవలకు స్వర్ణయుగం: షా



**న్యూఢిల్లీ,జూన్, 09:** ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి బాధ్యతలు చేపట్టి సోమవారానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా'ఎక్స్' వేదికగా మోదీ పాలనపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని 11 ఏళ్ల పాలనను.. ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకితభావంతో కూడిన 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. మోదీ మూడో హయాంలో మనదేశం స్వావలంబన వైపు వేగంగా పరుగులు తీస్తుందన్నారు."దేశ ప్రజల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి.. భారత్‌ను ప్రతి రంగంలోనూ నంబర్ వన్‌గా మార్చేందుకు ఈ ప్రయాణం కొనసాగుతోంది. ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోంది.

## 'మహాలక్ష్మి'తో ఆర్టిసికి

# లాభాల పంట: భట్టి



**సూర్యాపేట, తెలంగాణ పత్రిక:** మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టిసి లాభాల బాటలో నడుస్తోందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బస్ డిపోలో సోమవారం ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కాలుష్యం నుండి పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని వాతావరణాన్ని కాపాడు కుంటూ ఆర్టిసి సంస్థ ముం దుకు వెళ్తోందని అన్నారు. పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి అయినప్పటి నుండి ఆర్టిసిలో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్లడం శుభ పరిణామమని అన్నారు. గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్టి సి సంస్థ ఎంతగానో కృషి చేసింది కానీ లాభాలు లేకుండా ఎప్పుడూ నష్టాల బాటలో కొనసాగిందని, కానీప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆర్టిసిని కాపాడు కునేందుకు, ఆర్థికంగా నిలబెట్టేదుకు తగిన చర్యలతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.



## కేసీ వేణుగోపాల్‌తో ముగిసిన సీఎం రేవంత్ భేటీ

**న్యూఢిల్లీ,జూన్, 09:** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిఢిల్లీలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా కొద్దిసేపటి క్రితం ఎఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కొత్తగా నియమితులైన మంత్రులకు శాఖల కేటాయింపు, టీపీసీసీ కార్యవర్గ ఏర్పాటు, కార్పొరేషన్ ఛైర్మన్ పదవుల భర్తీ, రాష్ట్ర కేబినెట్ విస్తరణ తదితర అంశాలపై చర్చించారని సమాచారం. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కూడా పాల్గొన్నారు. వేణుగోపాల్ రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికలకు సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. కాగా మరికాసేపట్లో రేవంత్ రెడ్డి ఎఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కానున్నారు. కేబినెట్ లోకి మరో ముగ్గురిని తీసుకోవడం, ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన వంటి అంశాలను ఖర్గేతో చర్చించనున్నారని తెలుస్తోంది.

## ప్రజలు కట్టిన పన్నులతోనే అభివృద్ధి పనులు

### - మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల



**హైదరాబాద్, జూన్,9,తెలంగాణ పత్రిక:** రాష్ట్రాలు అభివృద్ధి చెందుతనే దేశం అభివృద్ధి చెందినట్లు అని, ఇది మోడీ విధానమని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం అల్వాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులను వివరించారు. నడిచే రోడ్డు పారే మురికి కాలువ పెరిగే మొక్కలు తినే బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పుకోవడమే తప్ప నిధులు మాత్రం కేంద్రప్రభుత్వానివని ఈటల రాజేందర్ అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివరించారు. ప్రధానంగా రోడ్లు, రైల్వే గేట్ల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి నివారణకు రైల్వే ట్రాక్ ల వద్ద ఆర్ యూబీలు, ఆర్ ఓబీలు జాతీయ రహదారులు, ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరైన అభివృద్ధి పనుల అని తెలిపారు.



## వరద కట్టడికి హైడ్రా చర్యలు

**హైదరాబాద్, జూన్,9,తెలంగాణ పత్రిక:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధి లోని మాదాపూర్ డివిజన్ లో వరద ముప్పు ప్రాంతాలను సోమవారం హైడ్రా కమిష నర్ ఏవీ రంగనాథ్ క్షేత్ర స్థాయిలో పర్యటి ంచి పరిశీలి ంచారు. నాలాల్లో వరద సాఫీగా సాగుతుందా లేదా.. ఎక్కడైనా ఆటం కాలున్నాయా అనే అంశాలను పరిశీ లిచారు. వర్షం పడితే నీట ముని గుతున్న నెక్టార్ గార్డెన్స్ పరిసరాలలో వర్షపు నీరు నిలవకుండా తీసుకోవా ల్సిన చర్యలపై జీహెచ్ఎంసీ, ఇరిగేష న్, జలమండలి అధికారులతో చర్చిం చారు. దుర్గం చెరువుకు ఎండాకాల ంలో కూడా నీటి కొరత వుండదు కను క.. వర్షాకాల ంలో నీటి నిలువల స్థాయిని తగ్గిస్తే వరద పోటెత్తదని అధికారులు సూచించారు. వర్షం పడితే నడుములోతు నీళ్లు తమ కాలనీలో నిలబడుతున్నాయని స్థాని కులు కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకువచ్చా రు.దుర్గం చెరువుకు ఇన్ ఫ్లో ఎంత మొ త్తంలో ఉంది.. ఔట్ ఫ్లో ఎంతనే అంశాల ను చెరువు చుట్టూ తిరిగి పరిశీలించారు.



*కోల్‌కతా,జూన్, 09:దేశంలో కరోనా మహమ్మారి చాపకింద నీరులా విస్తరిస్తోంది. క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతూ ఇవాళ 6 వేలు దాటింది. దాంతో జనం ఆం దోళన చెందుతున్నారు.*


## భయం వద్దు.. ప్రభుత్వం మీతో ఉంది..

### కొవిడ్ విస్తృతిపై మమతాబెనర్జి

పశ్చిమ బెంగాల్ లో కూడా కరోనా కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయి.బెంగాల్ ప్రజలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతాబెనర్జీ అభయమిచ్చారు. కరోనా విస్తృతి నేపథ్యంలో సంబంధిత అన్ని విభాగాల అధికారులతో తాము సమావేశం నిర్వహించామని మమతాబెనర్జీ చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో మనమంతా అవగాహనతో, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కొవిడ్‌ను ఎదుర్కొనేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మీతో ఉన్నదని భరోసా ఇచ్చారు.

## అమిత్‌షా తెలంగాణ పర్యటన ఖరారు

**హైదరాబాద్, జూన్,9,తెలంగాణ పత్రిక:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతెలంగాణ పర్యటన ఖరారైంది. ఈ మేరకు ఆయన కార్యాలయం నుంచి సోమవారం అధికారిక ప్రకటన వెలువడినట్లు తెలుస్తోంది. జూన్ చివరివారంలో అమిత్‌షా తెలంగాణకు రానున్నారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభించనున్నారు. దీంతో పాటు పసుపుబోర్డు లోగో ఆవిష్కరణలో కూడా అమిత్‌షా పాల్గొంటారని సమాచారం. ఇదిలా ఉంటే.. నిజామాబాద్ నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నెలవారీ అద్దె ప్రాతిపదికన పసుపు బోర్డు కార్యాలయానికి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి వాస్తు దోషం కారణంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఉపయోగించడం లేదు.



## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ముగిసిన ప్రభాకర్ రావు విచారణ



**హైదరాబాద్, జూన్,9,తెలంగాణ పత్రిక:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు మాజీ చీఫ్ ప్రభాకర్ రావునేటి సిట్ విచారణముగిసింది. దాదాపు 8గంటలపాటు సుదీర్ఘంగా ఆయనను సిట్ అధికారులు విచారించారు. అయితే ఈనెల 11న మరోసారి విచారణకు రావాలని అధికారులు ప్రభాకర్ రావుకు తెలియజేశారు. దీంతో మరోమారు ఆయన సిట్ ముందుకు రానున్నారు.తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో1 నిందితుడుగా ఉన్న ప్రభాకర్ రావు.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2014-2023 మధ్య రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, వ్యాపారవేత్తల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై 2024 మార్చి 10న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆయనపై కేసు నమోదైంది. ఆ తర్వాత ప్రభాకర్ రావు అమెరికాకు పరారయ్యారు.

## రెండేళ్లలో అమెరికాను తలపించేలా మన రోడ్లు: గడ్కరీ

**న్యూఢిల్లీ,జూన్, 09:** భారతీయ రహదారులు మరో రెండేళ్లలో అమెరికాను తలపిస్తాయని కేంద్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. రోడ్ల మౌళిక సదుపాయాలు పెరుగుతున్నట్లు చెప్పారు. గత పదేళ్ల నుంచి రోడ్డు, రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఖర్చులను పెంచుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఫేస్‌లిఫ్ట్ గురించి ప్రశ్నలు కాదు.. ఎప్పుడో రోడ్డు, రవాణా వ్యవస్థ మారిందని, మీరు కేవలం న్యూస్ రీల్ చూశారని, అసలైన సినిమా స్టార్ట్ కావాల్సి ఉందని, ప్రస్తుతం కొన్ని ప్రాజెక్టులు పురోగమన దిశలో ఉన్నాయని, మరో రెండేళ్లలో భారతీయ రోడ్ల వ్యవస్థ.. అమెరికాకు సమానంగా ఉంటుందని మంత్రి తెలిపారు. అమెరికాకు చెందిన కొందరు తనను కలిశారని, వాళ్ల రోడ్ల వ్యవస్థ కన్నా మనది బెటర్‌గా ఉన్నట్లు చెప్పారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం వేసిన నాణ్యమైన రోడ్ల వల్ల.. లాజిస్టిక్ ఖర్చులు ఇండియాలో తగ్గినట్లు మంత్రి తెలిపారు. దీని వల్ల ఎగుమతిలో పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఒకవేళ మనం మన ఎగుమతుల్ని పెంచితే, అది మన వ్యవసాయ, ఉత్పత్తి, సేవా రంగాలను బలోపేతం చేస్తుందన్నారు.

## నవంబర్ నాటికి మహిళా శక్తి భవనాల పూర్తి :మంత్రి సీతక్క

**హైదరాబాద్, జూన్,9,తెలంగాణ పత్రిక:** తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళా సంఘాల మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతోపలు కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనససీతక్క, సీఎస్ కే.రామ కృష్ణా రావు లతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.





## పథకం మేరకే ప్రభాకర్‌రావు లొంగుబాటు: బండి

హైదరాబాద్, జూన్,9,తెలంగాణ పత్రిక: ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగిపోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిం దని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



నల్లబెల్లి జూన్ 09 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం రోజు నల్లబెల్లి మండలం మేడపల్లి. రాంపూర్. ఆసరవెల్లి. గ్రామలలో ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులు ఇంటికి ముగ్గుపోసి నిర్మాణం పనులను ప్రారంభించిన నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్. ఇస్తారు శేఖర్. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుపూరి జ్యోతి. మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మాలోత్ మోహన్ గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగర వెంకన్న. జలగం రాజు. మేడపల్లి పంచాయతీ కార్యదర్శి ఉల్లెంగుల అనిల్.రాంపూర్ కార్యదర్శి రంజిత్. ఎన్ ఎస్ యు ఎల్ అధ్యక్షులు మంద చింటు. యూత్ ఉపాధ్యక్షులు ఆవుల రనిల్. సీనియర్ నాయకులు కాడబోయిన సదానందం. సట్ల ఎల్లగౌడ్. వజ్జ కొమురయ్య. బోడిగే శివ.పాలుగోన్నారు

## రాజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, జూన్,9, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో సోమవారం రోజున పోటెత్తిన భక్తులు. ముందుగా భక్తులు తలనీలాలు సమర్పించి, కోనేరులో స్నానం ఆచరించి, స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకొని, స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు రాజన్న అందరూ చల్లగా చూడు అని వేడుకున్నారు. భక్తులకు క్యూ లైన్ లో ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రాజన్న ఆలయం మూసివేస్తారు కావచ్చు అని అనుకోని భక్తులు రోజు రోజుకు ఎక్కువ గా వస్తున్నారు.

## బస్ పాస్ రేట్లను పెంచిన తెలంగాణ ఆర్టీసీ




సికింద్రాబాద్/కంటోన్మెంట్/జూన్ 09 తెలంగాణ పత్రిక : తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులు లో ప్రయాణం చేయటం విద్యార్థులకు, సామాన్యులకు ఇక కష్ట కాలం గా మారింది. నేటి నుంచి కొత్త బస్ పాస్ ధరలు సాధారణ ప్రజలతో పాటు,విద్యార్థుల బస్ పాస్ ధరలను 20 శాతం పైగా రేట్లను పెంచిన ఆర్టీసీ.ఇప్పుడు ఉన్న రూ.1150 ఉన్న ఆర్డినరీ పాస్ రూ. 1400 కు,రూ. 1300 ఉన్న మెట్రో ఎక్స్ ప్రెస్ పాస్ రూ.1600 కు,రూ.1450 ఉన్న మెట్రో డీలక్స్ పాస్ రూ. 1800 పెరిగింది రేట్లు వెంటనే అమలులోకి వచ్చాయి..

## వడ్డే వీరయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జూన్ 09 (తెలంగాణ పత్రిక): నర్సంపేట పట్టణం 11 వ వార్డుకు చెందిన వడ్డే వీరయ్య మృతి చెందిన విషయం తెలుసుకుని వీరయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి .వారి వెంట బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ , బీజేవైఎం జిల్లా నాయకులు జూలూరి మనీష్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి కందికొండ శ్రీను ,అబ్బరబోయిన రాజు ,బానోత్ రమేష్ ,చిలువేరు అన్వేష్ తదితరులు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట జూన్ 09 (తెలంగాణ పత్రిక): దుగ్గొండి మండలం లోని మహ్మదాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004 2005 లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు యోగ క్షేమాలు తెలుసుకున్నారు ఆనాటి గురువులైన గుండా శ్రీనివాస్ ఉమాశంకర్ సాయిలు ఆహ్వానించి ఘనంగా సన్మానం చేశారు పూర్వ విద్యార్థులు పెంచాల సతీష్ నన్న నరేష్ పొన్నం అశోక్ ఇనుముల కిషోర్ రేగుల శివ ఎలకంటి మహేష్ మోటం మహేందర్ పలకల మధుసూదన్ రెడ్డి వంగ ప్రకాష్ గాజు నాగరాజ్ ఎద్దు రంజిత్ మురారి మహేందర్ రావులకోల రాణి రంపిస సంగీత మర్రి స్రవంతి ఎలకంటి స్వప్న బరిగల కోమల చల్ల శ్రీలత చొప్పరి శ్రీలత అంబీర్ లతా పుష్పనీల యమునా రాధా మంజుల తోపాటు స్కూల్ చైర్మన్ చింత సాంబయ్య పాల్గొనడం జరిగింది



# స్వకృషి ఉద్యమంలో నూతన కంప్యూటరీకరణ

### సహకార సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ద్వారా గ్రామాల అభివృద్ధి.

### - సహవికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్..-విజయవంతంగా దుగ్గొండి పురుషుల పొదుపు సమితి వార్షిక మహాసభ..

నర్సంపేట జూన్ 09 (తెలంగాణ పత్రిక):దుగ్గొండి మండలం స్వకృషి ఉద్యమంలో నూతన కంప్యూటరీకరణ వలన సంఘాల్లో సభ్యులకు ఎంతగానో మేలు జరుగుతున్నదని సహవికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు.దుగ్గొండి మండల కేంద్రంలో గల దుగ్గొండి పురుషుల పొదుపు సమితి అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ అధ్యక్షతన ఆ సమితి 12 వ వార్షిక మహాసభ కార్యాలయం ఆవరణలో జరిగింది.సమితి పరిధిలోని దుగ్గొండి,చంద్రయ్యపల్లి,దేశాయిపల్లి, రేబల్లె,వెంకటాపురం,నేరేడుపల్లి, వసంతాపురం,ప్రగతిసింగారం,అక్కంపేట అనే 10 సంఘాలు ఉండగా మొత్తం 4382 మంది సభ్యులు కాగా మొత్తం రూ.10 కోట్ల నిధులు ఉన్నాయి.సమితి నిర్వహణ పట్ల స్థితిగతులు,అభివృద్ధి పట్ల చర్చించుకున్నారు.ఈ నేపథ్యంలో 2024-25 వార్షిక నివేదికను అధ్యక్షుడు మహమ్మద్ ఉస్మాన్,గణకులు పోలోజు రమణాచారిలు చదివి ప్రవేశపెట్టారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న సహకార వికాస సంస్థ మేనేజర్ లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామాల్లో సహకార సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు మంచిన నడిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఉద్దేశ్యంతో సహకార వికాస సంస్థ ఏర్పాటు చేయగా నేడు స్వకృషి ఉద్యమం వజయవంతంగా నడుస్తున్నాయని తెలియజేశారు. 1995 చట్టం ద్వారానే రాజకీయ పార్టీలకతీతంగా సహవికాస సంస్థ సంఘాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. సహకార ఉద్యమంలో 54 సమితిలు ఉండగా సేవా దృక్పథంతో నిర్వహణలో ఉన్నాయని తెలిపారు.సిడీఎఫ్ ధర్మకర్తల మండలి ప్రతినిధి దర్మవతి మాట్లాడుతూ సంఘాల అభివృద్ధికి



పాలకవర్గ సభ్యులు కృషి కీలకమని అన్నారు.రానున్న రోజుల్లో సభ్యులు ,సంఘాలు ఇబ్బందులు పదద్దనే ఉద్దేశ్యంతో సహవికాస కార్యశాల నిర్ణయించిందని దీంతో కొన్ని ఖాతాలు నిలిపివేసిందని తెలియజేశారు.సిడీఎఫ్ అభివృద్ధి అధికారి నవీన్ మాట్లాడుతూ సంఘాల్లో బకాయి శాతం జీరో చేస్తేనే మెరుగు లభిస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు కందికొండ రవీందర్,సంఘాల అధ్యక్షులు,సమితి పాలకవర్గ సభ్యులు కందుల శ్రీనివాస్ గౌడ్, మోతుకూరి ప్రభాకర్,పెద్దిరెడ్డి మహేందర్ రెడ్డి,బట్టి బక్కయ్య,పొగాకు రమేష్ గౌడ్,వేములపల్లి బాబు,పెండ్యాల మల్లేశం,రాయరాకుల రమేష్,ప్రేమ్ సాగర్,ఆయా సంఘాల ఉపాధ్యక్షులు,పాలకవర్గ సభ్యులు,గణకులు పాల్గొన్నారు.

# మారెళ్ళ మోహన్ రావుకు విశిష్ట సంఘ సేవ అవార్డు

### శ్రీ గురు పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేత



శివంపేట /తెలంగాణ పత్రిక 09 శివంపేట మండల పరిధిలో గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి మరియు శ్రీ శషిరిడి సాయిబాబా దేవాలయాల దివ్యమూర్తుల ప్రాణప్రతిష్ట విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా సీనియర్ ట్రస్ట్ మెంబర్ సాయి దర్బార్ చైర్మన్, సాయి పదరేణు శ్రీ మారెళ్ళ మోహన్రావు గారికి శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ తరఫున శ్రీ గురు పీఠం విశిష్ట సంఘ సేవ అవార్డును ప్రధానం చేయడం జరిగినది. మోహన్ రావు గారు ఆధ్యాత్మిక రంగంలో అత్యున్నతమైన స్థాయికి ఎదిగిన వారు. సాయి సేవకులు ప్రతిక్షణం సాయి స్మరణ లోనే ఉంటారు. వారికి శ్రీ విశ్వయోగి విష్వంజీ మహారాజు గారు సాయి పదరేణు అనే బిరుదును ప్రధానం చేశారు. శ్రీ మోహన్ రావు గారు మా సాయి దర్బార్ దేవాలయానికి మేనేజింగ్ ట్రస్టీ, గత 25 సంవత్సరాల నుండి ప్రతినెల మూడవ ఆదివారం 300 మంది పేదలు నివసిస్తున్న కాలనీలోకి వెళ్లి నిరంతరంగా క్రమం తప్పకుండా అన్నదానం చేయడం జరుగుతుంది. అదేరోజు సాయిదర్భారు కు వచ్చిన సుమారు 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుంది, గత 25 సంవత్సరాల నుండి సాయి సేవలో సాయి దర్బారులో ఎన్నో గ్రంథాల ఆవిష్కరణ చేసాం. నిరంతర భజనలు హెూమాలు నిర్వహిస్తున్నాం, మోహన్ రావు గారు కరోనా సమయములో పోలీసు సిబ్బందికి, శరణార్థులందరికీ అన్న ప్రసాదము మరియు వివిధ రకాల సహాయాలను అందించడం జరిగింది. ఎందరో సహాయాన్ని పొందినవారు సాయిదర్బార్ చేస్తున్న సేవలకు ప్రశంసలు కురిపించారు. శ్రీ మోహన్ రావు బిక్షచేసి వచ్చిన డబ్బుల తో భారతదేశంలో గల దత్తాత్రేయ మందిరాల అన్నిటిని 60 నుండి 70 మంది భక్తులతో కలిసి సందర్శించి ప్రతి చోట అభిషేక అర్చనలు పల్లకి సేవలు నిత్య అన్నదానము, పేదలకు బ్లాంకెట్లు బట్టల పంపిణీ, ఇలా ప్రతి దేవాలయములు మూడు రోజులపాటు చేశారు, మొట్టమొదటిసారిగా పితాపురంలోని శ్రీపాద వల్లభుల దేవాలయంలో పూజలు జరిపించాం,మేము కూడా అందులో పాల్గొన్నాము తర్వాత కురుపురంలోని దత్త క్షేత్రాన్ని శ్రీ శ్రీ విశ్వ యోగి విశ్వంజి మహారాజ్ బృందంతో మరియు సాయి దర్బార్ భృందముతో కలిసి దర్శించుకుని పూజలు చేశాం, అదేవిధంగా నరసోభావాడి లోని శ్రీ నరసింహ సరస్వతి మందిరములు, హుమ్నాబాద్ మాణిక్య ప్రభు స్వామి, సమర్థ అక్కల్ కోట స్వామి మందిరము షిరిడి సాయి మందిరం గుజరాత్ లోని పంచద్వారకలు, గిరినార్, మరియు మహారాష్ట్రలోని మాహెూర్, షిరిడి సాయి జన్మించిన పర్తి గ్రామము ఇంకెన్నో క్షేత్రాలను దర్శించి ఆ క్షేత్రంలలో సేవలు అందించారు ఒకవైపు సంఘ సేవ కార్యక్రమాలు స్కూల్ విద్యార్థులకు పేదలకు ఆర్థిక సహాయం ఎందరో అనాథలకు సహాయం అందించడం ఇలాంటి సంఘ సేవలు వారు భక్తుల నుండి స్వచ్ఛందంగా సేకరించిన విరాళాల ద్వారానే శ్రీ షిరిడి సాయినాథుడు జరిపిస్తున్నారు. శ్రీ గురు పీఠం స్థాపనలో శ్రీ మోహన్ రావు గారు ప్రధాన పాత్ర పోషించారు. ఎనలేని సహాయ సహకారాలు అందించారు. ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో భక్తులు నాగారం నుండి సుమారు 30 మంది భక్తులు బస్సులో వచ్చి సేవలందించారు. సాయి భక్తులను ఆహ్వానించడంలో ప్రముఖ పాత్ర వహించారు, ఆగమ శాస్త్ర పండితులు ఈ పులికేటి గణపతి శర్మ గారి బృందాన్ని వారే ఏర్పాటు చేశారు, శ్రీ గురు పీఠం లోకి కావాల్సిన సాహిత్యాలు అన్నిటిని నేను పంపించిన విధంగా ప్రింట్ చేయించారు ఇలా ప్రతి విషయంలో నిరంతరం చురుకుగా పాల్గొని ఎనలేని సేవలందించారు వారు ఒక పేద కుటుంబానికి చెందిన బ్రాహ్మణులు, భక్తుల నుండి విరాళాలు, బభిక్ష సేకరించి నిస్వార్థం గావారు చేస్తున్న సంఘ సేవలు గుర్తించి శ్రీ గురుపిఠం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశిష్ట సంఘ సేవ అవార్డును ప్రధాన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ పెద్దగోని శివకుమార్ గౌడ్ సభ్యులు రమాదేవి సూర్య కుమార్ గౌడ్ జిన్నారం శ్రీనివాస్ గౌడ్ పబ్బ మహేష్ గుప్తా రాజా రమణ గౌడ్ రాజ్యం బిక్షపతి నోముల హనుమంతు మారెళ్ళ మోహన్ రావు శాస్త్రుల వామన్ శర్మ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడే ముద్దు

నర్సంపేట జూన్ 09 (తెలంగాణ పత్రిక): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగ్గొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ఉపాధ్యాయులు దుగ్గొండి, వెంకటాపురం, లక్కమారపల్లి, రేబల్లి ,స్వామి రావు పల్లి ,గుడి మహేశ్వరం, బంధంపల్లి ,లక్ష్మీపురం, దేశాయిపల్లి, తొగరురామయపల్లి, కేశవపురం గ్రామాల్లో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి బడి ఈడు పిల్లలను గుర్తించి వారి యొక్క విద్యాభ్యాసం ఎక్కడ జరుగుతూ ఉన్నదో తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సౌకర్యాలు , ఉపాధ్యాయ బృందము వారి యొక్క అనుభవము, ప్రభుత్వము ఇచ్చేటువంటి సౌకర్యాలు 24 మార్కులు కలుపుతూ ఉన్నటువంటి విషయము అనేక అంశాలు తెలియజేసి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చదివించడం వల్ల పదవ తరగతి వరకు వెచ్చించేటువంటి డబ్బులను ఉన్నత తరగతులకు, ఆపైన ఉపయోగించుకోవడం వల్ల కుటుంబము ఆర్థికంగా బలపడుతుందని తెలిపి ప్రభుత్వ పాఠశాలలలో మీయొక్క పిల్లలను నమోదు




చేయించుకోవాలని అవగాహన కల్పించడం అయినది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ రామస్వామి ఉపాధ్యాయ బృందం సుశీల విజయలక్ష్మి సునీత అహ్మద్ సంధ్యారాణి సంధ్యారాణి ఐలయ్య చుమిలాల్ రజని కిరణ్ కుమార్ లీలావతి శ్రీనివాస్ సతీష్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దండు శ్రీనివాసరావు దశదినకర్మల్లో పాల్గొన్న,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి జూన్ 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం కోపరేటివ్ సొసైటీ చైర్మన్,మండే వీర హనుమంతరావు,వియ్యంకుడు,దండు శ్రీనివాసరావు,ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. సోమవారం సుజాతనగర్ నాయకుల గూడెంలో ఆయన స్వగృహంలో జరిగిన దశదిన కర్మల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, పాల్వంచ మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, రేగళ్ల శ్రీను, సాంబయ్య, మండే శ్రీనివాసరావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు2)పాత పాల్వంచకు చెందిన సీనియర్ కార్పెంటర్,మద్దోజు మాధవాచారిలి గుండెపోటుతో మరణించారు. సోమవారం పాత పాల్వంచలోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాల సత్యనారాయణ, ముత్యాల రమణమూర్తి, జానీ మియా, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ఎల్లావుల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని, వధు వరులను ఆశీర్వదించిన హేమచంద్రపురం గ్రామ పెద్దలు.



కొత్తగూడెం ఆర్ సి జూన్ 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని. హేమచంద్రపురం గ్రామపంచాయతీలో. ఎల్లావుల గోపాల్ యాదవ్ %ఽ% లక్ష్మి దంపతుల కుమారుడైన. ఎల్లావుల పృధ్వి %ఽ% దుర్గ వీరి వివాహ మహెూత్సవంలో పాల్గొని. నూతన వధూవరులను ఆశీర్వదించిన. హేమచంద్రపురం పెద్దలు. ఎల్లావులో పాపారావు యాదవ్. వీరిరువురు సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవాది దేవుని ప్రార్థిస్తున్నాను. ఈ యొక్క కార్యక్రమంలో. తెలంగాణ పత్రిక ఆర్సి రిపోర్టర్ కొప్పుల రమేష్ మహారాజ్. మాగం నరేష్ యాదవ్. ఎల్లావుల కృష్ణమూర్తి యాదవ్. యూత్ నాయకులు. తరాలు మహేష్ యాదవ్. సాయి తదితరులు పాల్గొన్నారు.

## మన పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పిద్దాం అంటూ బడిబాట కార్యక్రమం




ఊరుకొండ జూన్ 09(తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట లో మన పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పిద్దాం అంటూ బడిబాట కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు హబీబునిస బేగం అన్నారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించిన ఊరుకొండ పేట పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ బడీడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం పథకాలను విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని గ్రామ ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు జగన్, కన్నజీ, తదితరులు పాల్గొన్నారు.

## 119 డివిజన్ లో నూతన విద్యుత్ పోల్స్,వీధి దీపాలు ఏర్పాటు

### బిజెపి నాయకులు ఏనుగుల తిరుపతి

సికింద్రాబాద్/కంటోన్మెంట్/జూన్ 09 తెలంగాణ పత్రిక : ఓల్డ్ బోయిన్ పలిడివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలును పరిష్కారం చూపుతున్న బిజెపి నాయకులు ఏనుగుల తిరుపతి. సోమవారం ఓల్డ్ బోయిని పల్లి 119 డివిజన్ లో జయశంకర్ నగర్,హరిజన బస్తీ కాలనీలలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆదేశాలతో భారతీయ జనతా పార్టీ నాయకులు ఏనుగుల తిరుపతి,విద్యుత్ అధికారులు ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో 18 విద్యుత్ సిమెంట్ పోల్స్ వేసి,వీధి దీపాలు బిగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నర్సింగ రావు,అశోక్ యాదవ్, రమేష్, దేవయ్య, మణి,రవి,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు అయిన తీరుపై. మండిపడ్డ బిజెపి



కొత్తగూడెం ఆర్సి జూన్ 9 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.నూతనంగా ఏర్పడిన కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లుగా విభజించిన తీరు చాలా అస్పష్టంగా ఉందని శాస్త్రీయ పద్ధతిని పాటించకుండా పూర్తిగా ఏకపక్షంగా ఏర్పాటు చేశారు, ఆరోపిస్తూ అఖిలపక్ష పార్టీలను తెలియజేసి స్వయంగా కలెక్టర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించి పార్టీలకు ప్రజలకు ఉన్న అనుమానలను నివృత్తి చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది,ఇట్టి విషాన్ని సాధారణ పరిపాలన అధికారి కి వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో,కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు శీలం విద్యాసాగర్,కొత్తగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శులు గుంపుల మహేష్,కృష్ణారెడ్డి మాజీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు, జిల్లా ఆర్గనైజర్ జీవికే శివ,గొడుగు శ్రీధర్ యాదవ్,బానోత్ రాంబాబు నాయక్,కనకం నవీన్,కొదురుపాక జ్యోతి ప్రకాష్,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోథ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లుకు భూమి పూజ చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

బోథ్, జూన్ 9,తెలంగాణ పత్రిక: బోథ్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసి లబ్ధిదారులకు ప్రొసిడింగ్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతు గత పాలకుల నిర్లక్ష్యంతో పేద ప్రజలకు ఇండ్లు లభించలేదని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరుగుతుందని సంతోషించి లబ్ధిదారులు పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, గొర్ల రాజు,శేక్ రజియా బేగం, శేఖర్, అబ్రార్, కురుమే మహేందర్, షేక్ షాకీర్, మేరుగు భోజన్న, షేక్ మొహమ్మద్, గంగుల రాజన్న, లబ్ధిదారులు అక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పనిగంటల భారం...

సంబంధిత శ్రేణులతో ఒక చర్చ, సంభాషణా లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా కార్మిక చట్టాల్లో మార్పులు తీసుకురావటం తీవ్ర అభ్యంతరకరం, అప్రజాస్వామికం. ఇప్పటికే అనేక రంగాల్లో కార్మికులు అదనపు పనిగంటలతో సతమతమవుతుంటే- అందుకు పరిష్కారం చూపకపోగా- ఆ భారాన్ని మరింత పెంచటం అమానుషం. గతంలో ఉన్న ఉపశమనాలకు, చట్ట రక్షణకు చెల్లుచీటి రాసి, కార్పొరేట్లకు అనుకూలంగా పనిగంటల్లో మార్పులు తీసుకురావడం దుర్మార్గ చర్య. తమ ఏడాది పాలనలో ప్రజలకు అనేక మేళ్లు చేకూర్చామని రాష్ట్ర ప్రభుత్వం ఘనతలు వినిపించిన రోజునే- కార్మిక హక్కులను హరించే కర్కశానికి ఒడిగట్టింది. బుధవారం మంత్రివర్గం చేసిన నిర్ణయాల ప్రకారం %ొ% గతంలో ఉన్న 8 గంటల పనిదినం ఇకపై 12 గంటలకు పెరుగుతుంది. ఐదు గంటల పని తరువాత తీసుకునే అరగంట విశ్రాంతి ఇకపై ఆరుగంటలు పనిచేస్తేనే వర్తిస్తుంది. మూడు నెలల వ్యవధిలో 50 నుంచి 75 గంటలే అదనంగా పనిచేయించవొచ్చు అన్నది గతంలో నిబంధన అయితే- ఇప్పుడది 144 గంటలకు పెరుగుతుంది. రాత్రి వేళల పనిలో మహిళలకు ఎలాంటి మినహాయింపూ ఉండదు. పైగా ఇదేదో పురుషులతో సమంగా పనిచేసే గొప్ప అవకాశంగా, సమానత్వ సూచికగా తలకిందుల తర్కంతో పాలకులు సమర్థించుకోవడం శోచనీయం.కార్పొరేట్ల కళ్లల్లో సంతోషం చూడడం కోసం కార్మిక హక్కులను పణంగా పెట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పోటీ పడుతున్నాయి. కార్పొరేటు అధిపతులు కొన్నేళ్లుగా వినిపిస్తున్న అధిక పనిగంటల పాటకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పరవశించి తలూపుతోంది. 29 కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తేవడంలోనే దాని కార్పొరేట్ విధేయత స్పష్టంగా కనిపించింది. మానవీయతను, విలువలను తుంగలో తొక్కి లాభాలను కొల్లగొట్టటమే కార్పొరేట్లకు ప్రధానం. నయా ఉదార విధానాలు అమల్లోకి వచ్చిన నాటి నుంచి పాలకుల అండతో కార్పొరేట్ సంస్థలు ఈ నాజూకు దోపిడీని నిరాటంకంగా కొనసాగిస్తున్నాయి. ఫలితంగా 1990- 91 నాటికి 27.64 శాతంగా ఉన్న వేతనాల వాటా 2022-23 నాటికి 15.94 శాతానికి హరించుకుపోయింది. అదే సమయంలో కార్పొరేట్ల నికర లాభాల వాటా 19.06 శాతం నుంచి 51.92 శాతానికి ఎగబాకింది. ఈ వ్యత్యాసపు పర్యవసానం కార్మికుల బతుకుల్లో అప్పులు, అభద్రతతో తీవ్ర అస్తవ్యస్తతకు దారి తీస్తోంది. వేతనాలను పెంచి ఈ సమస్యను సరిదిద్దటానికి బదులు%ొ% అందుకు విరుద్ధంగా కార్మికుల చేత మరింత పని చేయించాలని కార్పొరేట్ వర్గం చాలా కాలంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే యాజమాన్యాలు అప్రకటితంగా రోజుకు నాలుగైదు గంటలు అదనంగా పనిచేయిస్తుంటే- పాలకులు దానిని చట్టబద్ధం చేసి, కార్పొరేట్ భక్తిని చాటుకుంటున్నారు.వాస్తవానికి అదనంగా పనిచేస్తే అదనపు ఉత్పాదన ఉండదని, అది క్రమేణా మందకొడితనానికి దారి తీస్తుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పదేళ్ల క్రితం ఐస్‌లాండ్‌లో వారానికి 32 గంటల పనివిధ్ధతిని ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పుడు మంచి ఫలితాలు వచ్చాయని, ఉద్యోగులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉన్నారని ఒక అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అనుభవాలు అనేకం ఉన్నాయి. ఆధునిక యంత్రాల వినియోగం, నైపుణ్య పద్ధతులు, సమాచార సాంకేతిక రంగాల్లో వచ్చిన మార్పులు మానవ శ్రమను మరింత తగ్గించాలి. అందుకు విరుద్ధంగా రెండు శతాబ్దాల క్రితం నాటి బండ చాకిరీ దిశగా కార్మికులను మళ్లించటం ఆధునికత అనిపించుకోదు.రాత్రి వేళల పనిలో మహిళలకు ఎలాంటి మినహాయింపూ ఉండదు. పైగా ఇదేదో పురుషులతో సమంగా పనిచేసే గొప్ప అవకాశంగా, సమానత్వ సూచికగా తలకిందుల తర్కంతో పాలకులు సమర్థించుకోవడం శోచనీయం.కార్పొరేట్ల కళ్లల్లో సంతోషం చూడడం కోసం కార్మిక హక్కులను పణంగా పెట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పోటీ పడుతున్నాయి. కార్పొరేటు అధిపతులు కొన్నేళ్లుగా వినిపిస్తున్న అధిక పనిగంటల పాటకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పరవశించి తలూపుతోంది. 29 కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లను తేవడంలోనే దాని కార్పొరేట్ విధేయత స్పష్టంగా కనిపించింది. మానవీయతను, విలువలను తుంగలో తొక్కి లాభాలను కొల్లగొట్టటమే కార్పొరేట్లకు ప్రధానం. నయా ఉదార విధానాలు అమల్లోకి వచ్చిన నాటి నుంచి పాలకుల అండతో కార్పొరేట్ సంస్థలు ఈ నాజూకు దోపిడీని నిరాటంకంగా కొనసాగిస్తున్నాయి. ఫలితంగా 1990-91 నాటికి 27.64 శాతంగా ఉన్న వేతనాల వాటా 2022-23 నాటికి 15.94 శాతానికిహరించుకుపోయింది. అదే సమయంలో కార్పొరేట్ల నికర లాభాల వాటా 19.06 శాతం నుంచి 51.92 శాతానికి ఎగబాకింది. ఈ వ్యత్యాసపు పర్యవసానం కార్మికుల బతుకుల్లో అప్పులు, అభద్రతతో తీవ్ర అస్తవ్యస్తతకు దారి తీస్తోంది. జీవన రంగాల్లో వచ్చిన వేగం ఇప్పటికే అనేక కొత్త సమస్యలను సృష్టిస్తోంది. క్షణక్షణం లాభాలను సముపార్జించటమే లక్ష్యంగా ఉన్న పెట్టుబడీదారీ వ్యవస్థ ప్రతి మనిషినీ వినియోగదారుని చేసి, నేటి సౌఖ్యం పేరిట రేపటి భవిష్యత్తునూ హరించి వేస్తోంది. బతుకును దినదిన గండంగా, నూరేళ్ల ఇఎంఐల జీవితంగా మార్చేస్తోంది. పని %-% వికాసం-విశ్రాంతి అన్న మూడెనిమిది గంటల రోజును రూపొందించుకోవటానికి కార్మికవర్గం ఎన్నో పోరాటాలూ, త్యాగాలూ చేసింది. దానిని నిలబెట్టుకోవటం ద్వారానే శారీరకంగా, మానసికంగా, సాంస్కృతికంగా బలమైన సమాజం నిర్మించబడుతుంది. కార్మిక హక్కులను హరించే చట్ట సవరణలను, నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి. మనుషుల మెరుగైన జీవనానికే శ్రమ తప్ప శ్రమించటం కోసమే మనుషులు కాదన్న సర్వకాలిక సత్యాన్ని గౌరవించాలి.

# రైతులు ఇందిర సౌర-గిరిజల వికాస పథకం వినియోగించుకోవాలి

### ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 9: విద్యుత్తు వినియోగం లేకుండా, రైతుపై ఏలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జల వికాస పథకం ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. గతంలో ఈ పథకాన్ని ఇందిర జల ప్రభ, తదితర పేర్లతో అటవీ ప్రాంతంలోని గిరిజన రైతులకు అమలు చేయడం జరిగిందని,అయితే విద్యుత్తు ద్వారా బోర్లతో సాగునీటిని అందించే పద్ధతి ఉండేదని, ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద రైతులకు ఇలాంటి ఇబ్బందులను తొలగించడం, ముఖ్యంగా ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ ఇందిర సౌర గిరి జల వికాస పథకం దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలైన దేవరకొండ,మిర్యాలగూడ తదితర గిరిజన ప్రాంతాలలోని 14 మండలాలలోఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు.గుర్తించిన ఈ 14 మండలాల్లో సుమారు 6800 మంది గిరిజనులను ఇందిర సౌర గిరి జల వికాస పథకానికి గుర్తించడం జరిగిందని , ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద గిరిజనులకు పంపిణీ చేసిన భూముల్లో ఈ పథకం కింద సాగు చేసుకునే అవకాశం ఉన్నట్లు ఆమె వెల్లడించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇందిర సౌర గిరి జల వికాస పథకం పై ఆమె సమీక్షించారు. గిరిజన భూములు వర్షాధారమైనప్పటికి,ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద బోర్ మోటార్ ని ఏర్పాటు చేసి సోలార్ ద్వారా విద్యుత్ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఒక యూనిట్ కు 6 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా పొందిన, రెండున్నర ఎకరాల పొలం ఉన్న గిరిజన రైతులకు సోలార్ యూనిట్ ను ఇవ్వడం జరుగుతుందని,మొదటి సంవత్సరం జిల్లాలో 270 మంది గిరిజనులకు ఈ పథకం అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు .జిల్లా స్థాయి కమిటీలో పూర్తిగా చర్చించిన మీదట కార్యాచరణ ప్రణాళికను రూపొందించి మండల స్థాయిలో ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత మండల ప్రత్యేక అధికారులు సైతం భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్డిఐ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. ఈసీఐఎల్ ద్వారా దివ్యాంగులకు పంపిణీ చేయనున్న మోటార్ బ్యాటరీ సైకిళ్లు,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సోమవారం (68) ఫిర్యాదులు వచ్చాయి. ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, జిల్లా అధికారులు ఉన్నారు.

### అట్లూరి లక్ష్మణ్ కు మంత్రి పదవి ఇచ్చినందుకు

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన

### మాదిగ సంఘం నాయకులు. వేల్పుల భాస్కర్.-కొప్పుల రమేష్ మాదిగ



కొత్తగూడెం ఆర్ సి జూన్ 9 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాదిగ సంఘం నాయకులు,మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8 న జరిపిన మంత్రివర్గ విస్తీర్ణలో మాదిగలకు చోటు కల్పిస్తూ ధర్మపురి శాసనసభ్యులుగా గెలుపొందిన అట్లూరి లక్ష్మణ్ కు క్యాబినెట్ హోదా కల్పించినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మాదిగ సంఘం నాయకులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు "ఈ కార్యక్రమం మాదిగ వనభోజనాల కన్వీనర్ చదలవాడ సూరి ఆధ్వర్యంలో జరిగింది" ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ,ఎన్నో సంవత్సరాలుగా ఆర్థిక రాజకీయ వివక్షను అనుకుంటున్న మాదిగ జాతి ఇప్పుడిప్పుడే రాజకీయ చైతన్యం వైపు అడుగులు వేస్తున్నదని, నేటి ఆధిపత్య రాజకీయ పోరులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగల చిరకాల వాంఛ వర్గీకరణ అమలు చేయడం గొప్ప అంశమని, అదే పద్ధతుల్లో కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుండి పార్టీకి వీర విధేయుడుగా ఉన్న అట్లూరి లక్ష్మణ్ కు క్యాబినెట్ హోదా కల్పించడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు, అట్లూరిని మంత్రిగా ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, మాదిగ జాతి అభ్యున్నతి కోసం ఏ పార్టీ కృషిచేసిన పార్టీలకతీతంగా వారిని అభినందిస్తామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక సుజాతనగర్ మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ , మాదిగ సంఘం సీనియర్ నాయకులు కొప్పుల రమేష్ మాదిగ,మాదిగ సంఘం జిల్లా నాయకులు కొండా జంపన్న, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి కనకం సూరిబాబు, , కొత్తగూడెం అంబేద్కర్ యూత్ అధ్యక్షులు గండిపల్లి కిరణ్, ప్రత్యేక ఆహ్వానితులు కాకి ప్రసాద్ మురిపిటి నాగేష్ ,చర్మకారుల సంఘం గౌరవ అధ్యక్షులు పెద్దపూడి రాము చర్మకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెట్టెల సతీష్ మొగిలిపాక మురళి ,తదితరులు పాల్గొన్నారు.

### ధరణి పోర్టల్ నుండి రైతులను

# ఆదుకునేందుకే భూభారతి

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



కొత్తగూడెం ఆర్ సి జూన్ 9 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. గత ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేసిందని అప్పుడు రూపొందించిన ధరణి పోర్టల్ వలన రైతులు ఎంతో విలపించారని, రైతులను ఆదుకునేందుకే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం,భూభారతి పోర్టల్, ను రూపొందించి రైతులను ఆదుకుంటుందని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతు సదస్సులు నిర్వహణలో భాగంగా సోమవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో రైతు వేదిక వద్ద రైతు సదస్సు, నిర్వహించారు. గ్రామ రైతులు తమ భూ సమస్యలను రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు, రైతు సదస్సులో,కొత్వాల, పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల, మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిరక్షించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం,భూభారతి, చట్టాన్ని రూపొందించింది అన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు తమ భూ సమస్యలను రైతు సదస్సులలో అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ ధారా ప్రసాద్, పట్టణ రెవెన్యూ అధికారి ఎస్ రవికుమార్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కలగట్ల నాగిరెడ్డి, అడ్వకేట్ పిట్టల రాము, లింగం శ్రీను, మార్గం అంకయ్య, గంగిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.,

## సీతారామ ప్రాజెక్టు జలాలను. ఐదు నియోజకవర్గాలకు అందేలా చూడాలనిడిమాండ్ చేసిన. టిఆర్ఎస్ పార్టీ. లక్ష్మీదేవి పెల్లి మండలాధ్యక్షులు. కొట్టి వెంకటేశ్వరరావు



కొత్తగూడెం ఆర్‌సి జూన్ 9 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి మండలంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ శ్రీ వనమా వెంకటేశ్వరరావు, నాయకత్వంలో బిఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు లక్ష్మీదేపల్లి మండల బి ఆర్ఎస్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు,ఆధ్వర్యంలో సీతారామ ప్రాజెక్ట్ జలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు అందేలా చేయాలని అదేవిధంగా కాంగ్రెస్ గవర్నమెంట్ అమలు చేస్తానని చెప్పిన ఆరు గ్యారెంటీల లోని 13 అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ మండల కమిటీ నాయకులు లక్ష్మీదేవి పల్లి తహసీల్దార్ కార్యాలయం లో మెమోరాండం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు , మాజీ సర్పంచులు తాడూరు రజాక్, గడ్డి గుట్ట రవి, మైనార్టీ అధ్యక్షులు ఇగ్బాల్ పాషా, బిఆర్ఎస్ నాయకులు తుంపిరి ప్రసాద్, బద్రు, చందర్, పొదిలి వెంకటాచలం(చిన్న ),చిర్రా వెంకన్న, కోటా రాంబాబు, రాజవరపు మురళి, గోనె సురేష్, మెరుపు రమేష్, ఆకురాతి నరేందర్, తంబళ్ల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు,తరాల మహేష్, లాలు తండా శ్రీను, కొంపల్లి వెంకన్న, పరిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థుల సమగ్ర వికాసం



నంగునూరు, జూన్ 9 (తెలంగాణ పత్రిక) :ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల సమగ్ర వికాసం జరుగుతుందని నర్మెట ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ఎనగందుల మనీష్ కుమార్ అన్నారు. బడి బాటలో భాగంగా సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో ఇంటింటికి తిరిగి విద్యార్థుల వివరాలను సేకరించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళే విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ప్రైవేటు బడులకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల ఆదరణ చూపిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీన్ సుల్తానా, అర్షద్ బదనపురం యాదగిరి, దాసరి సునీత, గడీల లలిత పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమం..



వీణవంక ప్రతినిధి, జూన్ 9( తెలంగాణ పత్రిక).వీణవంక మండలంలో బడిబాట కార్యక్రమాన్ని మండల విద్యాధికారిణి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. వీణవంక,నర్సింగాపూర్, కనపర్తి గ్రామాలలోనిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి ఎస్ శోభారాణి మాట్లాడుతూ.. బడి బయట ఉన్న పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ వీణవంక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ఎంపీపీ ఎస్ నర్సింగాపూర్ ఎంపీ యుపిఎస్ కనపర్తి, ఎంపీ యుపిఎస్ వల్భపూర్ గ్రామాల ప్రధానోపాధ్యాయులు ఎంపీపీ ఎస్ వీణవంక ఎంపీపీ ఎస్ గర్ల్స్ వీణవంక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వీణవంక గ్రామ అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పినపాక జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు బడిబాట



తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూన్ -9తల్లాడ మండలంలోని పినపాక గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో హెచ్ ఎం పొన్నం నరసింహారావు. మరియు తోటి ఉపాధ్యాయులు. గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్ గ్రామ ప్రజలు పిల్లలు పాల్గొన్నారుగ్రామంలోని బడి ఈడు పిల్లలు అందరూ సర్కారు బడులు ఆశ్రయించాలని ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లి డబ్బు ఖర్చు చేసుకోకూడదని హెచ్ఎం మాట్లాడారు. పినపాక నందు 1 నుండి 10 వరకు సర్కారు బడులలో చదువుకోవాలని మాట్లాడారు .ప్రైవేట్ బడులు కు వెళ్లి డబ్బు ఖర్చు చేసుకోకుండా ఉండి ఆ డబ్బును ఉన్నత చదువుల కొరకు ఉపయోగించుకోవాలన్నారు.

## మన ఊరు మన అంగన్వాడి

డోర్నకల్ జూన్ 09 (తెలంగాణ పత్రిక) :మన ఊరు మన అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని చిన్నారుల జీవితానికి పూలబాట అవుతుందని అంగన్వాడి టీచర్ బనోతు సరిత తెలిపారు. గురువారము మరిపెడ మండలం ఎలమంచిలి తండ గ్రామ పంచాయతీలోని ఎలమంచిలి తండా-2 సెంటర్ గ్రామంలో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రం టీచర్ బానోతు సరిత ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంలో చిన్నారులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో రెండు సంవత్సరాల నుంచి ఐదేళ్లలోపు బడియుడు పిల్లల్ని తప్పకుండా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కార్యకర్త సరిత మాట్లాడుతూ చిన్నారులకు మానసిక ,శారీరక వృద్ధి ,వ్యాధి నిరోధక టీకాలు ఆరోగ్య పరీక్షలు పౌష్టికాహారం ఆటపాటలతో కూడిన విద్యా సమహిక అక్షర అభ్యాసాలు ,పాలు గుడ్డు ఒక పూట సంపూర్ణ ఆహారం తమ అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్నమని తెలిపారు. తల్లితండ్రులు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అంగన్వాడీ బడిబాట కార్యక్రమం ద్వారా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు అంగన్వాడి టీచర్లు బానోతు సరిత, విజయ అంగన్వాడి హెల్పర్ శారద ఆశ వర్కర్ కవిత గ్రామస్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కాలువలపై దుకాణాల అక్రమ నిర్మాణాలను తొలగించాలి

### - కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన బీసీ ఫెడరేషన్ రాష్ట్ర బృందం



వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 09 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో మున్సిపల్ మురుగు కాలువలపై అక్రమంగా అక్రమించి నిర్మించిన దుకాణాలను వెంటనే కూల్చివేయాలని టాపిక్ సమస్యను పరిష్కరించాలని ఫుట్పాత్ ఏర్పాటు చేసి కాలినడకన వెళ్లే వాళ్లకు సౌకర్యం కల్పించాలని, దీనివల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది యాక్సిడెంట్లు కూడా తగ్గుతాయి ఈ ప్రాంతంలో హాస్పిటల్స్ ఉండటం వల్ల అనారోగ్యంగా వచ్చినటువంటి రోగులకు ట్రాఫిక్ లో ఇరుక్కుపోవడం వల్ల తీవ్ర అసౌకర్యంగా ఉన్నది ఒక్కొక్కసారి తీవ్ర అనారోగ్యంగా ఎమర్జెన్సీలో ఉన్నటువంటి పేషెంట్లు జిల్లా ఆస్పత్రికి వెళ్లాలన్నా లేదా హైదరాబాదుకు వెళ్లాలన్న కర్నూలుకు వెళ్లాలన్న ఈ రోడ్డు గుండాన్ని పోవాల్సి వచ్చినప్పుడు పేషెంట్లు ఒక్కొక్కసారి మధ్యలోనే చనిపోయేటువంటి దుస్థితి ఏర్పడుతుంది కాబట్టి భవిష్యత్ తరాలకు కాని ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలంటే వెంటనే ఈ షాపులను కుల్చివేసి మున్సిపల్ చట్టాలు ఇచ్చే చర్య తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో బీసీ ఫెడరేషన్ బృందం కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. దీనిపై కలెక్టర్ గారు స్పందిస్తూ వెంటనే విచారణ చేపడతామని సదరు స్థలాన్ని పరిశీలిస్తామని తప్పు చేసిన వారిపై తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గారు హామీ ఇచ్చారు ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించిన ఎలాంటి చర్య ఇప్పటివరకు తీసుకోలేదు కాబట్టి కలెక్టర్ చొరవ తీసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం ఈ అంశంపై పత్రికా విలేకరులు సమావేశంలో చెన్న రాములు మాట్లాడుతూ పై విషయాలన్నీ కూడా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి సి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.వెంకటేశ్వర్లు, అమడబాకుల రామన్ గౌడ్, మాజీ ఎంపీటీసీ, ఏర్పుల తిరుపతి యాదవ్, బీసీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తిరుపతయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు సురేందర్ బాబు, కొత్తకోట మండలం కార్యదర్శి దేవేందర్ గౌడ్, బి సి ఎఫ్ వనపర్తి పట్టణ కార్మిక విభాగం అధ్యక్షులు బొడ్డుపల్లి మన్నెం, వనపర్తి పట్టణ అభివృద్ధి సంఘం నాయకులు పుట్టపాకుల బాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రమైన. న్యాయస్థానంలోనైనా. కూనం నేని దే గెలుపు- శేషగిరి నగర గ్రామపంచాయతీలో సంబరాలు జరుపుకున్న. మహిళా సమైక్య అధ్యక్షురాలు. కరిసే రత్నకుమారి.



కొత్తగూడెం ఆర్ సి జూన్ 9 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాదరి కొత్తగూడెం లో సిపిఐ ఆధ్వర్యంలో %మీరా% కూనమనేని సాంబశివరావు గారి యెన్నిక పై అపడోవిఓట్ల తప్పులు వున్నాయని దాకలయిన పిటిషన్ ను కొట్టి వేసిన తెలంగాణ హైకోర్థ ఈ సందర్భంగా శేషగిరి నగర్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వీట్స్ పంచి సంబరాలు జరుపు కోవడం జరిగినది,యెన్ని దుష్టశక్తులు యెన్ని ప్రయత్నలు చేసిన రెడ్ టైగర్ కూనమనేని సాంబశివరావు గారి ని యేమీ చేయలేరు ఖబడ్దార్ దొడ్డి దారిలో వచ్చే గుండాల్లారా కమ్యూనిస్టులని ముట్టు కోవాలని చూస్తే మసయి పోతారు కార్యక్రమంలో ధర్మ ,గోపి,ఈశ్రన్న. కరిష రత్నతగు కుమారి, శాంతి,లక్ష్మి,సునీత,బుజ్జమ్మ, ప్రమీల, సరోజ షమీమ్,కేసర్ ,బీబమ్మ,పుష్ప,రాణి, అరుణ, సునీత, మానస,మౌనిక,, తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరం...



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..కోనరావుపేట జూన్ 9(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అర్హులైన 56 మంది లబ్ధదారులకు 18 లక్షల 37 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను సోమవారం వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు.దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేసామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, జిల్లా కిసాన్ సేల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు నాలుక సత్యం గోట్టే రుక్మిణి, చేపూరి గంగాధర్, నరసింహ చారి, పల్లె రవీందర్, బండి ప్రభాకర్,నాగండ్ల భూమేష్, బొర్ర రవీందర్,బోయిని దేవరాజు,పెంతల శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



నంగునూరు, జూన్ 9 (తెలంగాణ పత్రిక):ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, రాజగోపాల పేట హెడ్ కానిస్టేబుల్ యాదవ రెడ్డిలు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్మెట గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో కార్మికులకు చట్టాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సామాజిక రుగ్మతల గురించి వివరించారు. తమకు ఏ రకమైన ఇబ్బందులు కలిగినా మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియ పరచాలని చెప్పారు. మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అపరిచితుల మాటలు నమ్మవద్దని సూచించారు. షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి వివరించారు. షీటీమ్ ద్వారా పొందే రక్షణ గురించి వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మ వద్దన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు. సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని తెలిపారు. సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దని కోరారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడాలని తెలిపారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసైనా, అవహేళనగా మాట్లాడినా వెంటనే డయల్ 100 నెంబర్ కు గానీ, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 కు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, రాజగోపాలపేట హెడ్ కానిస్టేబుల్ యాదవ రెడ్డితో పాటు మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రత్నం, ఉపాధి హామీ పథకం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం

### -ఎం.డి. ఇమ్రాన్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు



నంగునూరు, జూన్ 9 (తెలంగాణ పత్రిక):సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల మాజీ అధ్యక్షుడు ఎం.డి.ఇమ్రాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటిస్తూ మంత్రి వర్గ విస్తరణ చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో దళిత వర్గానికి చెందిన వారికి నలుగురికి, బిసి వర్గానికి చెందిన ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్ర సందర్భంగా కులాల వారిగా జనాభా ప్రాతిపదికన కిత్న ఆద్మీ హై ఉతున రోటీ దేనేక హై అని చెప్పి పదవులు ఇవ్వడం హర్షణీయమని చెప్పారు. మంత్రి వర్గ విస్తరణతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రుజువైందన్నారు.

# అర్హులైన పేద ప్రజలకు అన్యాయం సిపిఐ

### - సంక్షేమ పథకాలు అందించడంలో పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదు.- ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాస్ పథకంలో కాంగ్రెస్ పార్టీ జోక్యం తగదు.- చిగురుమామిడి ఎంపీడీవో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలాగా వ్యవహరించడం సిగ్గుచేటు..-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్..-ఎంపీడీవో కార్యాలయం ముట్టడికి సీపీఐ నాయకుల యత్నం అరెస్టు చేసిన పోలీసులు..



చిగురుమామిడి,జూన్09(తెలంగాణ పత్రిక):మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక, రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారుల ఎంపికలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీడీవో వైఖరి పై జిల్లా స్థాయి అధికారులు సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముట్టడి కి యత్నించడంతో పోలీసులు అరెస్ట్ చేశారని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ ముట్టడికి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలకు అందించే క్రమంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదని,ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగాప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం లబ్దిదారుల ఎంపికలో జిల్లా వ్యాప్తంగా అనేక అవతకవలు చోటు చేసుకున్నాయని శ్రీనివాస్ ఆరోపించారు. చిగురుమామిడి మండలంలో పూర్తిగా అధికార పార్టీ కాంగ్రెస్ కనుసన్నల్లోనే లబ్దిదారుల ఎంపిక జరగడంతో అర్హులైన వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందని,అర్హులైన వారిని ఎంపిక చేయాల్సిన చిగురుమామిడి ఎంపిడీవో తన చాంబర్ లో అర్ధరాత్రి వరకు కాంగ్రెస్ నాయకులను కూర్చోబెట్టుకుని లబ్దిదారులను ఎంపిక చేయడం వివాదాస్పదమైందని,ఎంపిడీవో స్థాయి అధికారి ఓ కాంగ్రెస్ కార్యకర్తలాగా వ్యవహరించడం సిగ్గుచేటని,లబ్దిదారుల ఎంపికలో గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసినా అధికారులు కూడా వారి విధులు సక్రమంగా నిర్వహించలేదని,ప్రత్యేక అధికారి ఉన్నప్పటికీ లబ్దిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకుల మితిమీరిన జోక్యంతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు అంతటా నెలకొన్నాయని శ్రీనివాస్ ఆరోపించారు.లబ్దిదారుల ఎంపికలో చిగురుమామిడి ఎంపిడివోపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటూనే అర్హులైన లబ్దిదారులను గుర్తించి న్యాయం చేయాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో డబుల్ బెడ్ రూం పథకం పేరిట ఊరించినప్పటికీ ఒక్క ఇల్లు ఇవ్వలేదన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల డబుల్ బెడ్ రూంలు ఇండ్లు నిర్మించినా పేదలకు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు.పదేళ్ల పాటు పేదల సొంతింటి కల నెరవేలేక పోయిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కళ నెరవేరుతుందనుకుంటే అర్హులకు అందకపోవడం బాధాకరమని,ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీతో స్నేహపూర్వకంగా కొనసాగుతున్నప్పటికీ పేద ప్రజలకు అన్యాయం జరిగితే సిపిఐ చూస్తూ ఊరుకోదని,పేదల పక్షాన అండగా నిలిచి సర్కారు మెడలు వంచేలా మిలిటెంట్ పోరాటాలకు సీపీఐ సిద్దమవుతుందని శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి,బోయిని అశోక్,గూడెం లక్ష్మి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి,అందె చిన్న స్వామి,మావురపు రాజు,తేరాల సత్యనారాయణ,బామండ్ల పెల్లి యుగేందర్,సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ,పైడిపల్లి వెంకటేష్,మాజీ సర్పంచులు గోలి బాపురెడ్డి కోమటిరెడ్డి జయపాల్ రెడ్డి,గ్రామ శాఖ కార్యదర్శిలు ఎలగందుల రాజు,కయ్యం తిరుపతి,మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారానే సాధ్యం

### రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి-సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్



నల్లబెల్లి జూన్ 09 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేట, నందిగామ గ్రామాలలో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెస్ట్, నోట్ బుక్స్ ఉచితంగా అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయనిఅన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను వీటి పట్ల అవగాహన కల్పించాలని, బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న దృష్ట్యా తరగతి గదులతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కన్నారావుపేట ప్రాథమిక పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా నందిగామ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్రం నిర్వహణకు సక్రమంగా లేనందున పాఠశాలలోని ఒక గదిని ఏర్పాటు చేసి అందులోకి మార్చాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.కన్నారావుపేట, నందిగామలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో డీఈవో జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ అనురాధ, తహసిల్దార్ పప్పు కృష్ణ, ఎంపిడిఓ నరసింహమూర్తి, ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు చేరుకుంటున్న దుస్తులు



నంగునూరు, జూన్ 9 (తెలంగాణ పత్రిక) :ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసేందుకు అవసరమైన దుస్తులు పాఠశాలకు చేరుకుంటున్నాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో నెల కిందటే నోటు పుస్తకాలు, పక్షం రోజుల కిందట పాఠ్యపుస్తకాలు ఆయా పాఠశాలలకు చేరుకున్నాయి. విద్యార్థులకు అవసరమైన యూనిఫారాలు కుట్టించేందుకు బట్ట కూడా నెలన్నర కిందటనే బట్టలు కుట్టే వారికి అందించారు. పాఠశాల పునః ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు దుస్తులు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం వీటిని స్థానిక దర్జీలతో కుట్టించింది. ఇందుకోసం ఏప్రిల్ నెల ఆఖరిలో అవసరమైన బట్టను పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా దుస్తులను కుట్టే ఏజెన్సీలకు అందించింది. డ్రెస్ ల కోసం బట్టలను తీసుకున్న ఏజెన్సీలు విద్యార్థుల కొలతలను తీసుకుని వేసవి సెలవులలో దుస్తులను తయారు చేశాయి. ఈ మేరకు మండలంలోని నర్మెట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కుట్టిన దుస్తులను సోమవారం పాఠశాలకు అందజేశారు. కట్టించిన దుస్తులను ఐకేపీ ఏపీఎం మహిపాల్, సీసీ పంగ లింగం, నర్మెట్ట గ్రామ సీఏలు భాగ్య, మౌనిక, ఏపీసీ లింగంపల్లి రజిత కుమార్, స్వయం సహాయక బృందం సభ్యులు ప్రతిభ, లత తదితరులు ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ కు అందజేశారు. ఈ నెల 12 వ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున కుట్టిన స్కూల్ యూనిఫారాలను ముందస్తుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తాహసీన్ సుల్తానా, అర్షద్, యాదగిరి, దాసరి సునీత, లలితలు పాల్గొన్నారు.

# జాతీయ నాణ్యత ప్రమాణాల కార్యక్రమాన్ని సందర్శించిన ఉప వైద్యాధికారి డాక్టర్ విపిన్



ఏటూరునాగారం(ములుగు) జూన్9 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ములుగు జిల్లాలోని జేడిబి మల్లంపల్లి మండలంలోని పందికుంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జరుగుతున్న జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ పొందేందుకు జరుగుతున్న , ఎక్స్టర్నల్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. విపిన్ కుమార్సందర్శించినారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పందికుంట సెంటర్ లోని గదులను, మందుల నిల్వలను, రిజిస్టర్లను, ఐఇసి మెటీరియల్ పోస్టర్లను పరిశీలించి, మాట్లాడుతూ జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ను పొందితే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పందికుంట సెంటర్ లో, మౌలిక సదుపాయాలు మెరుగవుతాయని,రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, దానితో పాటు అవసరమైన మందులు ఎక్కువగా వస్తాయని, దానితోపాటు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కు ఆరోగ్య సేవలకు వచ్చే రోగి యొక్క ఆరోగ్య భద్రత పెరుగుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగ అన్వేష్ డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ శరత్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ నందకిషోర్, జితేందర్, సాయి చంద్, ఆర్.బి.ఎస్.కె వైద్యాధికారులు మల్లికార్జున్, సబ్ యూనిట్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, ఫార్మసీ ఆఫీసర్స్ వినోదర్, స్వామి, సూపర్వైజర్స్ దేవేందర్, దేవమ్మ ఆరోగ్య కార్యకర్తలు దేవమ్మ, నాగరాణి ,వెంకన్న, హరి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లో లెవెల్ వంతెనను నిర్మించండి:భాజపా



కోనరావుపేట జూన్ 9 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రహదారిపై ప్రమాద కరంగా మారిన లో లెవెల్ వంతెనను నిర్మించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి అధికారులు,ఎన్నో పనులను నిమిత్తం వివిధ గ్రామాల నుండి నిత్యం వందలాది మంది వస్తుంటారని వచ్చేటటువంటి క్రమంలో లో లెవెల్ వంతెన పై ఏర్పడిన ప్రమాద కరమైన గుంతల వల్ల ఎంతోమంది వాహనదారులు కింద పడడంతో కాళ్లు చేతులు విరిగాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్ ప్రత్యేక చొరవ చూపి ఈ లోవ లెవెల్ వంతెన నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.ఇక్కడ మాజీ జెడ్పిటిసి పల్లం అన్నపూర్ణ,బైరుగొని సురేష్, వన్ నేషన్ వానే ఎలక్షన్ కో కన్వీనర్ సురేష్ రావు, విజయ్, రాజు, తిరుపతి, శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యావాహిని ప్రచార రథం ప్రారంభం

## ఇల్లందకుంట మండల విద్యాధికారి కే.రాములు..

హుజురాబాద్ జూన్ 09 తెలంగాణ పత్రిక):ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లందకుంట లో విద్యావాహిని ప్రచార రతాన్ని ఇల్లందకుంట మండల విద్యాధికారి కే. రాములు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గోపి ప్రారంభించడం జరిగినది. మండల విద్యాధికారి కె. రాములు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రతి విద్యార్థికి రెండు జతల దుస్తులు, షూస్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఆధునాతనమైనటువంటి డిజిటల్ బోర్డులపై విద్య బోధన అందిస్తున్నామని,అనుభవాద్యులైనటువంటి శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు బోధిస్తున్నారని మా పాఠశాలలో కంప్యూటర్ విద్య, సైన్స్ ల్యాబ్ మరియు బాలికల ఆత్మ రక్షణ కొరకై కరాటే శిక్షణ ఇప్పిస్తున్నామని అలాగే ఇల్లంతకుంట పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 50 మందికి గాను 50 మంది ఉత్తీర్ణత సాధించి 100% ఉత్తీర్ణులయ్యారని ఈ పాఠశాల నుండి మండల స్థాయి జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీలకు మరియు సైన్స్ ప్రతిభ పోటీలకు హాజరై చక్కటి ప్రతిభను కనబరిచి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను తీసుకున్నారని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయ ప్రకాష్ మాట్లాడుతూ మా పాఠశాల పీఎం శ్రీ పాఠశాలగా గత సంవత్సరం ఎంపిక అయినదని అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ మరియు ప్రతి తరగతులు ఐఎఫ్బి ఇంట్రాక్టివ్ ఫ్లాంట్ పానల్ బోర్డ్ పై విద్యాబోధన చేయుచున్నామని మా పాఠశాలలో అధినాతనమైనటువంటి కంప్యూటర్ విద్య మరియు ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనము, చక్కటి ఆట స్థలము, సాంస్కృతిక కార్యక్రమాలు, పిఎం శ్రీ లో భాగంగా ఎక్స్పోజర్ విజిట్, ఫీల్డ్ ట్రిప్స్, విజ్ఞాన విహార యాత్ర కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని




ఈ సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు 50 మంది పరీక్ష రాయగా 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఇల్లంతకుంట మండలంలో ప్రథమ స్థానాన్ని పొందడం జరిగిందని మా విద్యార్థులు గణిత ప్రతిభ పోటీలు సైన్స్ ప్రతిభ పోటీలు ఆంగ్ల ప్రతిభ పోటీలు జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి వరకు కూడా వెళ్లి పాల్గొనడం జరిగిందని అలాగే ఈ సంవత్సరం ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని వీరికి ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున స్కాలర్షిప్ వస్తుందని తెలియజేశారు. మా పాఠశాలలో అనుభవధ్యులైనటువంటి ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్నామని మా పాఠశాల ఇల్లంతకుంటలో విద్యార్థులందరినీ చేర్పించగలరని తెలియజేశారు. మాజీ ఎంపీటీసీ రామ్ స్వరన్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఇల్లంతకుంట పాఠశాలకు మంచి పేరు ఉందని అలాగే ప్రస్తుతం ఉన్నటువంటి ఉపాధ్యాయ బృందం విద్యను బోధించడంలో చక్కటి కృషి చేస్తున్నారని ఈ సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధించి మండలంలో మంచి పేరు తీసుకురావడం జరిగిందని కావున గ్రామంలోని మరియు పరిసర ప్రాంతాల గ్రామస్తులు వారి పిల్లలను ఇల్లందకుంట పాఠశాలలోనే చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ విద్యా వాహిని ప్రచారరత ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల విద్యాధికారి కే. రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గోపి, గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి, రామ్ స్వరణ్ రెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమ్మిరెడ్డి, అన్నపూర్ణ , సిహెచ్. రామకృష్ణ, ఎం. సుధాకర్ , కే. శంకర్, ఎం. ఐలయ్య, కే. సురేష్, పరమేష్, వీరస్వామి, వరలక్ష్మి, సతీష్, మరియు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో దళితులకు పెద్దపీట వేయడం పట్ల హర్షం

నంగునూరు, జూన్ 9 (తెలంగాణ పత్రిక):మంత్రి వర్గంలో దళితులకు పెద్దపీట వేయడం అభినందనీయం టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో దళితులకు పెద్దపీట వేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నంగునూరులో విలేకరులతో మాట్లాడారు. కేవలం కాంగ్రెస్ తోనే సామాజిక న్యాయం సాధ్యమని, ఇది కేబినెట్ విస్తరణతో మరోసారి రుజువైందని అన్నారు. కుల గణన చేస్తే ఏం లాభం అని ప్రశ్నించిన వారికి, మంత్రి వర్గ విస్తరణ సరైన జవాబు అని పేర్కొన్నా రు. రాహుల్ గాంధీ ఆలోచనలకు మంత్రివర్గ విస్తరణ అద్దం పడుతున్నదన్నారు. కులగణన



చేస్తే బడుగు, బలహీన వర్గాలకు ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లభిస్తుందో తెలంగా ణలో రుజువవుతున్న దన్నారు. దేశంలో కులగణన చేస్తే ఎస్సీ, బీసీలకు ఎలాంటి రాజకీయ, ఇతర ప్రాధాన్యాలు చేకూరుతాయనే విషయంలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. కొత్త మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరికి శుభాకాం క్షలు తెలిపారు. మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ, బీసీలకు తగిన న్యాయం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేశ్ గౌడ్ లకు కృతజ్ఞతలు చెప్పారు.

## గుర్తుతెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నంగునూరు, జూన్ 9 (తెలంగాణ పత్రిక):ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అమాయక ప్రజలను చూసి కొన్ని డబ్బులు పెడితే ఎక్కువ డబ్బులు వస్తాయి అని మోసం చేసేవారు ఉంటారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, రాజగోపాల పేట హెడ్ కానిస్టేబుల్ యాదవ రెడ్డిలు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్మెట గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో కార్మికులకు చట్టాలపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సామాజిక రుగ్మతల గురించి వివరించారు. తమకు ఏ రకమైన ఇబ్బందులు కలిగినా మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియ పరచాలని చెప్పారు. మహిళల రక్షణకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అపరిచితుల మాటలు నమ్మవద్దని సూచించారు. షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి వివరించారు. షీటీమ్ ద్వారా పొందే రక్షణ గురించి వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మ వద్దన్నారు. సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉ ండాలని సూచించారు. సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని తెలిపారు. సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది



దానికి అలవాటు పడి బానిసలు కావద్దని కోరారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర లేదా డాబాపై పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు వ్యవసాయ పనులపై ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడాలని తెలిపారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసైనా, అవహేళనగా మాట్లాడినా వెంటనే డయల్ 100 నెంబర్ కు గానీ, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 కు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, రాజగోపాలపేట హెడ్ కానిస్టేబుల్ యాదవ రెడ్డితో పాటు మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ రత్నం, ఉపాధి హామీ పథకం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 31 ఫిర్యాదులు.
### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఏటూరునాగారం(ములుగు) జూన్9 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 31 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండివచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీ లించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 31 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 21, భూ



సమస్యలు 04, ఇతర శాఖలకు సంబంధించినవి 06 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరే ట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి..!

### ఏబీవీపీ ఆధ్వర్యంలో మావోయిస్టులు ఆయుధాలు విడాలని భారీ ర్యాలీ..!!



హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 9 (తెలంగాణ పత్రిక):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో మావోయిస్టులు ఆయుధాలు విడి జనజీవన స్రవంతిలో కలవాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎస్ ఐ జాన్ విల్సన్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ దేశంలో సుమారు 60 సంవత్సరాలుగా మావోయిజం పేరుతో రాజ్యాంగ విరుద్ధంగా అప్రజాస్వామ%శీ%గా కేవలం తుపాకీ ద్వారానే రాజ్యాధికారం సాధ్యం అని కొన్ని వేల ప్రాణాలు తీసిన మావోయిస్టులకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతూ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో మావోయిజానికి మద్దతుగా అర్బన్ నక్సలైట్లు కమ్యూనిస్టులు శాంతి చర్చలు జరలపాలి అంటున్నారని నక్సలైట్లు ఇన్ని రోజులుగా హింసచేసినప్పుడు ఆదివాసీలను, గిరిజనలను, దళితలను అన్యాయంగా చంపినప్పుడు శాంతి చర్చలు గుర్తురాలేదా ? అని ప్రశ్నించారు సిఆర్పిఎఫ్ బలగాలను విధులు నిర్వహిస్తూన్న హుస్నాబాద్ ఎస్సై జాన్ విల్సన్ అలాగే ఇన్చార్జి సిఐ యాదగిరి లాంటి పోలీస్ అధికారులను క్రూరంగా చంపినప్పుడు శాంతి చర్చలు గుర్తురాలేదా, పరదేశి నాయుడు లాంటి ఉన్నత అధికారులను, శ్రీపాదరావు లాంటి ప్రజాప్రతినిధులను చంపినప్పుడు శాంతి చర్చలు గుర్తు రాలేదా అని అన్నారు. ఆయుధాలు వీడి జనజీవనంలో కలిసి నిజమైన అభివృద్ధిలో పాల్గొనాలని అన్నారు, లేనియెడల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షులు రాజేష్, రాజు సంయుక్త కార్యదర్శి చరణ్, కళాశాల కార్యదర్శి అంజి విద్యార్థులు పాల్గొన్నారు.

## భరోసా ఇస్తున్నాం- నమ్మకం ఉంచండి : బడిబాట గ్రామసభలో ఎంఈఓ చందా రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 09 ( తెలంగాణ పత్రిక):విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తామని, క్రమశిక్షణ గలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దుతామని భరోసా ఇస్తున్నాం,ప్రభుత్వ పాఠశాల ల పై నమ్మకం ఉంచాలని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు.సోమవారం మండలంలో అనేక పాఠశాలలతో పాటు పాముకుంట గ్రామంలో బడిబాట గ్రామసభ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కావాలంటే విద్యార్థుల నమోదును తప్పనిసరిగా పెంచాలని ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అనేక ఉచిత వసతులు కల్పిస్తూ, మౌలిక వసతులు మెరుగు పరుస్తున్నారని, వినియోగించుకోవాలన్నారు.పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామ సభ ద్వార తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి చంద్రారెడ్డి,కార్యదర్శి ఆంజనేయులు, ఉన్నత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యానంద్,ధనలక్ష్మి,గ్రామ ప్రముఖులు ఎడ్ల నరేష్ రెడ్డి,రంగా నరేష్ గౌడ్,నవీన్ చంద్రారెడ్డి, రాజు,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు-ఎంపీడీవో రాజేశ్వర్

చెన్నూర్/జూన్ 09(తెలంగాణ పత్రిక): మందమర్రి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ స్పష్టం చేశారు. మండలంలోని అందుగులపేట గ్రామంలో సోమవారం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, హౌసింగ్ ఏఈ జోష్నా, కార్యదర్శి వీరేందర్,కాంగ్రెస్ నాయకులు రేగుంట రాజయ్య, వేముల భాస్కర్, చాంద్ పాషా, లింగాల మల్లయ్యలు పాల్గొన్నారు.



## వన మహోత్సవం శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి:కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 09 (తెలంగాణ పత్రిక )వన మహోత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం రోజు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో డి ఎఫ్ ఓ పద్మజా అధ్యక్షత న జరిగిన సమావేశం లో స్థానిక సంస్థ ల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 20.531లక్షలు మొక్కలు నాటాలన్నారు.మొత్తం మొక్కలు నాటెందుకు సిద్ధం చేశారని తెలిపారు.డి ఆర్ డి ఏ,అటవీ,అగ్రికల్చర్,హార్టికల్చర్, జిల్లా పంచాయతీ,ఇరిగేషన్,ఆర్ అండ్ బీ, మున్సిపాలిటీ అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తమకిచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.ఎక్సైజ్ శాఖ వారు ఈత వనాలను స్థలాలలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా ఒక రోజు పెద్ద మొత్తంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సరిపడే స్థలాలను గుర్తించాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం మొదలైనందున జూలై లోపే మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటిన రోజు నుండి చెట్లకి నీళ్లు పొసేందుకు పాదులు చేయాలనీ, ఎరువు వేయాలని,ప్రతిరోజు నీళ్లు పెట్టాలని, మొక్కలకి చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలన్నారు.వర్షాలు కురుస్తున్నప్పుడు మొక్కలు నాటాలని అన్నారు.జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలు టిజిఎఫ్ఎంఐఎస్ వెబ్సైట్ లో జియో-కోఆర్డినేట్ లతో నమోదు చేయాలని ఆన్నారు.ఈ సమావేశం లో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, సీఈఓ శోభారాణి,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు ఎస్ఐ లకు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి కల్పించిన మల్టీ జోన్- 2 ఐజి, శ్రీ వి. సత్యనారాయణ

సంగారెడ్డి కాంసెన్సీ (తెలంగాణ పత్రిక) జూన్ 9 పదోన్నతి పొందిన ఇన్స్పెక్టర్స్ వెంకట్ రెడ్డి, ప్రసాద్ రావ్ లను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్ 2012లో పోలీసు శాఖలో సబ్-ఇన్స్పెక్టర్స్ గా నియామకమైన వెంకట్ రెడ్డి ఎస్ఐ, ప్రసాద్ రావ్ ఎస్ఐ లు గడిచిన 13 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో యస్.హెచ్.ఓ. లుగా విధులు నిర్వహించి, విశిష్ట సేవలందించచారు. సర్వీసులో ఎలాంటి రిమార్క్ లేకుండా అధికారుల మన్ననలు పొందారని, వీరు అందించిన ఉత్తమ సేవలకు గాను ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతి కలిస్తూ గౌరవ మల్టీ జోన్- %××% ఐజి శ్రీ వి.సత్యనారాయణ ఐపియస్ గారు ఉత్తర్వులు వెలువరిచారని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సుధీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతి పొందడం అభినందనీయమని, పదోన్నతి పొందిన వెంకట్ రెడ్డి, ప్రసాద్ రావ్ లను ఎస్పీ అభినందించి, ఇన్స్పెక్టర్ ర్యాంక్ చిహ్నంను ధరింపజేసి



శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ.. ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింతగా పెంచే విధంగా కృషి చేస్తూ.., సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

# ఎంపీపీఎస్ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం

ధర్మసాగర్ జూన్ 8 (తెలంగాణ పత్రిక): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ బాలికల పాఠశాల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత మంగళవారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ధర్మసాగర్ ఎస్సీ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు స్వర్ణలత కాలనీలో తిరుగుతూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల విద్య ప్రాముఖ్యత లాభాలను వివరించారు. తమ పిల్లలని లక్షలు ఖర్చుపెట్టి పైపై మెరుగుల ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి ఆర్థికంగా నష్టపోకూడదని వారికి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అంకితభావంతో పనిచేసి అర్హత గల ఉపాధ్యాయులు ఉన్నారని నాణ్యమైన బోధన చేస్తారని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని కనుక తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించ తల్లిదండ్రులు ఆసక్తి చూపాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి దేవి ప్రణయిత అటెండర్ రజిత మున్ని పేరెంట్స్ సారయ్య చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా యూపీఐ మోసాలు..

తల్లాడ ( తెలంగాణ పత్రిక)జూన్-9 తల్లాడ మండలం లోయూపీఐ మోసాలు. ఫోన్ పే. గూగుల్ పే. ఇతర యాపుల ద్వారా జరుగుతుంది తల్లాడ మండలం లో రెండు షాపుల దగ్గర యూపీఐ మోసం జరిగింది. షాపు ఓనర్ తెలిపిన వివరాలు అమౌంట్ క్రెడిట్ అయినట్టు మెసేజ్ రావడం జరిగింది కానీ ఎకౌంటు కు లింక్ కాలేదు షాపు దగ్గర ఉన్న స్కానర్ను తీసి తొందరగా స్కామర్లు వారి యొక్క స్కానర్ అంటించడం జరుగుతుంది ఇలా జరగడం వలన ఒకరికి వెళ్లాల్సిన అమౌంట్ మరొకరికి క్రెడిట్ అయ్యి ప్రజలు మోసపోతున్నారు. కొందరు మొబైల్ అడిగి దానికి మెసేజ్ పంపి మన డీటెయిల్స్ వారి మొబైల్ కి వెళ్లేలా ప్లాన్ చేసుకొని అకౌంట్ ను ఖాళీ చేయడం జరుగుతుంది ఇలాంటి మోసాలు గతంలో ఎక్కడో జరగడం చూశాం గత రెండు రోజులుగా తల్లాడలో రెండు షాపులు దగ్గర ఇలా జరగడం షాపుల యజమానులను భయభ్రాంతులను చేస్తుంది.షాపు ఓనర్ వివరాల మేరకు ఇతర షాపుల మరియు




ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగింది. మోసం జరిగిన ట్రాన్సాక్షన్ ఐడిని. షాపు ఓనర్ మండల ఎస్సై కు పంపించడం జరిగింది

# అన్నారుగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ..

తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూన్-9ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన అధికారులు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు.పేదల సొంతింటి కలను నెరవేర్చిన ప్రభుత్వం. మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లపట్టాలు. .40 మంది పేద కుటుంబాలకు ఇండ్ల పట్టాలు అందించిన సందర్భంగా ప్రజలు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇందులో భాగంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు పెద్దలు అధికారులు పాల్గొన్నారు..



# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ను కలిసిన బోయినిపల్లి రజకులు

**- రజక కమ్యూనిటి భవనం, మడెల్లేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం కోసం**
**- నిధులు మంజూరు చేయమని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేత**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్, 09)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బోయినిపల్లి రజక సంఘం ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , ను కరీంనగర్ లోని తమ నివాసం లో కలవడం జరిగింది, రజకుల కుల సంఘ భవనం కొరకు ,మడేలేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయమని ఈరోజు మర్యాదపూర్వకంగా, ఎమ్మెల్యే ని కలవడం జరిగినది. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే, అతి త్వరలో కమ్యూనిటీ భవన నిర్మాణమునకు దేవాలయ



నిర్మాణమునకు నిధులు మంజూరు చేయిస్తానని తెలపడంతో బోయినిపల్లి గ్రామ రజక సంఘం నాయకులు ,సభ్యులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ బోయిని ఎల్లేష్, బోయినిపల్లి రజక సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలోనే నాణ్యమైన విద్య

**- హెచ్.ఎం అర్జున్ నాయక్**

డోర్నకల్ జూన్ 09(తెలంగాణ పత్రిక)ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పూల బజార్,కున్య తండా లో విద్యార్థుల నమోదు కోసం ఇంటింటికి ప్రచారం చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రెండు జతల యూనిఫారాలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, విద్యార్థులకు వారంలో మూడుసార్లు కోడిగుడ్లు రాగిజావ పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నత విద్యార్హతలు కలిగి అంకిత భావంతో పనిచేస్తున్నారని అన్నారు.బడి ఈడు పిల్లలందరిని తల్లిదండ్రులు




ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు,సందీప్ కుమార్,ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దారి తప్పుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యం

**- భూమి లేని వారిని గుర్తించి లబ్ధిదారులుగా కేటాయించండి.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జూన్,09)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో ఇండ్లు , జాగ లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేయాలని ఒక సదుద్దేశంతో పెట్టిన ఈ పథకాన్ని ఇందిరమ్మ కమిటీ నాయకులు సరైన లక్ష్యంతో పనిచేయడం లేదు. గ్రామాల్లో నిజమైన అర్హులకు చెందాల్సిన ఇందిరమ్మ ఇండ్లను దాదాపు భూమి ఉన్న వారికే, వారికి అనుకూలంగా ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్లకు పేర్లను అర్హులుగా ప్రకటించి అమలు చేస్తున్నారు. నిజమైన లబ్ధిదారులకు చెందడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి గ్రామసభల ద్వారా నిజమైన అర్హులను గుర్తించి ప్రభుత్వ లక్ష్యానికి చెడ్డ పేరు రాకుండా చూడాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం మీద ఉంది కాబట్టి ఆ



దిశగా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని చెప్పి ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ పత్రిక ముఖంగా తెలియజేయడం జరుగుతుంది..

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి...





**- అదనపు కలెక్టర్ డి.వేణు**

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 09 ( తెలంగాణ పత్రిక ) ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు.రామగిరి మండలం రాజపూర్ గ్రామానికి చెందిన ఖతీజా బేగం సింగరేణి భూసేకరణ కింద సర్వే నెంబర్ 207 లో ఉన్న తన కోల్పోయిన భూమికి అవార్డు రాలేదని, జాయింట్ సర్వే చేయించి అవార్డు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా సూపరింటెండెంట్ జి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం భోజం పేట గ్రామానికి చెందిన కే.సాయి కృష్ణ తన తండ్రి కే.రమేష్ 2019 సంవత్సరంలో మరణించాడని తన తండ్రి పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమి ఏళ్లు తనకు బదలాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామానికి చెందిన టి.ఎం.మల్లయ్య కుమారులు స్వామి, మల్లేష్ గ్రామంలో తమ ఇంటికి వెళ్లే దారిని కబ్జా చేస్తే తమను బెదిరింపులకు గురి చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకో తహసిల్దార్ కు రాస్తూ వెంటనే విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

# దివ్యాంగులకు అన్నదానం..

పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 9 ( తెలంగాణ పత్రిక ) సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రం లో సోమవారం కీర్తిశేషులు వల్ల చంద్రమౌళి జ్ఞాపకార్థం వారి కుమారుడు పల్లా శ్రీనివాస్ నందిని కన్ఫెక్షనరీ యజమాని ది వ్యాంగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పల్ల శ్రీనివాస్ మాట్లాడు తూ అన్ని దానాల కన్నా అన్నదాన గొప్పదని. ప్రతి ఒక్కరూ, మానసిక వికలాంగులకు అన్నదానం చేయాలన్నారు, ఈ కార్యక్రమం లో ఏపీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు కొమురవెల్లి భాస్కర్, మంద శ్రీనివాస్ గౌడ్ , సామాజిక సేవకులు ఎలగందుల మల్లేశం , మియాపురం ఏకశిల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.



# ఇందానీ (మోఖసిగూడ) లో నల్ల జెండాను ఎగురవేసి నిరసన తెలిపిన రాష్ట్ర అధ్యక్షులు కొట్నక విజయ్ కుమార్

కొమురం భీమ్ ఆసిఫాబాద్. తెలంగాణ పత్రిక. జూన్ 9.కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఇందాని గ్రామపంచాయతీలోని మోఖసిగూడ గ్రామంలో టైగర్ జోన్ రద్దు చేయాలని నిరసన కార్యక్రమంలో భాగంగా నల్ల జెండా ను ఎదురేసి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైగర్ కారిడార్ పేరిట జీవో నెంబర్ 49 ను వెంటనే రద్దు చేయాలని లేకుంటే ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వరంలో భారీ నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు ఏజెన్సీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారుల వలన ఆదివాసులు చాలా ఇబ్బంది పడుతున్నారని అనుమతులు నెపంతో రోడ్లు బ్రిడ్జిలు లేక చాలా అవస్థలు పడుతున్నారని ఫారెస్ట్ అనుమతులు అనుకుంటూ ఏజెన్సీ ప్రాంత ప్రజలను ఇబ్బంది పట్టే ఈ జీవోలను వెంటనే రద్దు చేయకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు స్వతంత్రం రాకముందు భారతదేశాన్ని గోండు రాజులే పరిపాలించిన చరిత్ర ఇప్పుడు కూడా ఉందని అడవిని కాపాడింది ఆదివాసులే అని నీ భారత దేశంలో మూల వాసులు అని చరిత్రనే చెబుతుందని అన్నారు ఈ జీవో 49 తీసుకొని రాకముందు 349 గ్రామాల దగ్గర వెళ్లి అందరి సమతి అడిగినమని ఉందని చెబుతున్న అటవీశాఖ అధికారులు అది బూటకపు అబద్ధపు పత్రమని ఆదివాసి గ్రామాలను తరలించే కుట్రలు చేస్తున్నారని కాబట్టి వెంటనే టైగర్ కారిడార్ పేరిట 49 జీవోను రద్దు చేయకుంటే రాష్ట్రమంతటా తీవ్ర నిరసనకు దిగుతామని తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# తాటిపాముల గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోండి

**- శ్రీరంగాపురం మండల తహసిల్దార్ రాజు**

వనపర్తి జిల్లా జూన్ 09 తెలంగాణ పత్రిక: శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాజు భూభారతి రెవెన్యూ సదస్సుపై రైతులకు అవగాహన కల్పించారు. భూ సమస్యలు




ఉన్నవారు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తాటిపాములలో రెండు రోజులపాటు సదస్సు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటీ అనురాధ, ఆర్ఐ రాధాకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ ఉమామహేశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు, రాములు యాదవ్, సూక్య నాయక్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్కు సన్మానించిన మాజీ సర్పంచ్

తెలంగాణ పత్రిక జూన్ 09 న్యాల్కల్ మండల్ నూతన తహశీల్దారిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి మల్గి గ్రామానికి భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సుకు విచ్చేసిన ఎమ్మార్వో ప్రభులు కు సన్మానించిన మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి మైనార్టీ నాయకులు అఖిల్ మియా తదితరులు పాల్గొన్నారు



## అనాధ బాలకార్మికులం..



కామాంధులు  తిని వదిలేసిన చిదిమేసిన
ఎంగిలి విస్తరాకులం మేము
మేము అనాధ బాలకార్మికులం..!

బ్రతుకు కోసం మెతుకుకోసం పోరాటం చేస్తున్న
ఆరవ పంచభూతమైన
ఆకలికి వారసులం మేము
మేము అనాధ బాలకార్మికులం..!

రోజంతా మస్తు పని చేస్తాం...కడుపును పస్థులు
ఉంచుతాం...
వెట్టిచాకిరి చేస్తున్న భావిభారత పౌరులం మేము
మేము అనాధ బాలకార్మికులం..!

సమాజంలో తన్నులు తిట్లుపావార్డులు పొందిన
ఉదయిస్తున్న సూర్యులం మేము
మేము అనాధ బాలకార్మికులం..!

ఇరానీ హోటల్ నుండి ఇటుకల బట్టీల వరకు అంతట
కట్టు బానిసలమై జీవనోపాధి కోసం
బాల్యాన్ని బలిపశువులుగా చేస్తూ...
మోములో మోదమంటే ఎరగనోల్లం మేము
మేము అనాధ బాలకార్మికులం..!
మేము అనాధ బాలకార్మికులం..!
బడి ఈడు పిల్లలని బడిలో చేరుద్దాం!
బంగరు భవితకు బాటలు వేద్దాం!!

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (జూన్ 12) సందర్భంగా..బాలకార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి మనం అంతా కలిసి పనిచేయాలని ముఖ్యంగా ప్రభుత్వాలు, సామాజిక సంస్థలు కలిసి పనిచేయాలని కోరుకుంటూ..వారికి మంచి రోజులు రావాలని కోరుకుంటూ...



**మంజుల పత్తిపాటి (కవయిత్రి).**
**ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్.**
**యాదాద్రి భువనగిరి జిల్లా.**

# ఆలేరు మున్సిపాలిటీలో భద్రత లేని "రుద్రభూమి"

**- కనీసం బోర్డు కూడా లేని దుస్థితిలో ఆలేరు వైకుంఠ ధామం**
**- ముండ్ల పొదలు, కంప చెట్లతో అడవిని తలపిస్తున్న శ్మశాన వాటిక**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 09 (తెలంగాణ పత్రిక)ఒకసారి పార్వతీ దేవి శివుడితో ఎప్పుడూ స్మశానంలోనే ఎందుకు ఉంటావని అడిగింది. అప్పుడు హరుడు భావోద్వేగంతో ఇలా అన్నాడట.ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ మాయ, భౌతిక లాభాలు, బంధాలు మరియు సంబంధాలలో పూర్తిగా మునిగిపోయి, తమలో పరమాత్మపాఉన్నాడని గ్రహించకుండా ఈ జగన్మాయలో చిక్కుకుని జనన మరణ చక్రం నుండి ఎలా విముక్తి పొందవచ్చో ఆలోచించరు. ఈ మాయ నుండి బయటపడక ముందే చనిపోయి రుద్రభూమికి వెళతారు. చనిపోయిన తర్వాత భార్య, పిల్లలు, బంధువులు అందరూ అతన్ని విడిచిపెడతారు. వారు అతని గురించి ఆలోచించకుండా అతను కష్టపడి సంపాదించిన డబ్బును,ధనాన్ని,ఆస్తులను ఎలా పంచుకోవాలో మాట్లాడుకోవడం ప్రారంభిస్తారు.ఎందుకంటే వారు కూడా అతను ఉన్న మాయలోనే ఉన్నారు.అప్పుడు, ఈ జీవుడు హృదయ విదారకంగా ఏడుస్తూ, తన జీవితం ఎంత వ్యర్థంగా అర్థరహితంగా మారిందోనని రుద్రభూమిలో ఒంటరిగా విలపిస్తూ ఉంటాడు.అతనికి జ్ఞానం పొందడానికి నేను మళ్ళీ అవకాశం ఇస్తానని చెప్పడానికి, అతను ఒంటరిగా లేడని నేను కూడా అక్కడే ఉండి అతన్ని ఓదార్చడానికి నేను రుద్ర భూమిలో ఉంటాను. "జగతా పితరో వందే పార్వతీ పరమేశ్వర".అంటే మనం ఈ సృష్టిలోని ప్రతి జీవికి తల్లిదండ్రులము. కాబట్టి తండ్రిగా బాధలో ఉన్న బిడ్డ నన్ను చేరుకోవడానికి సహాయం చేయడం నా కర్తవ్యం అని బదులిస్తాడు మహాదేవుడు.స్థూలంగా ఇది మన దేశంలో స్మశానాలకు మన పూర్వకాలం నుండి లభిస్తున్న గౌరవం.స్మశానంలో సాక్షాత్తూ ఆ పరమ శివుడే సంచరిస్తూ ఉంటాడని మనం నమ్ముతాం.అలాంటి శ్మశాన భూములకు ఈ ఆధునిక సమాజంలో మళ్ళీ ఉచ్ఛ స్థాయి లభించింది అంటే అంటే అది మన తెలంగాణ రాష్ట్రంలోనే.కానీ ప్రస్తుత పరిస్థితి మరోలా ఉంది.

**ఆలేరు మున్సిపాలిటీలో అలంకార ప్రాయంగా వైకుంఠ ధామం...**







మన రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలలో వైకుంఠ ధామాలు కూడా ఒకటి.ప్రతి వైకుంఠ ధామంలోనూ 2 బర్నింగ్ ప్లాట్ ఫాంలు,స్నానాల గదులు,చుట్టు ప్రహరి, సీసీ రోడ్డు, ముఖ ద్వారం వంటి మౌలిక సదుపాయాలతో నిర్మించాలి.ఐతే లక్షల రూపాయలతో నిర్మించిన వైకుంఠ ధామం ఆలేరు మున్సిపాలిటీలో అలంకార ప్రాయంగా మారింది.లక్షల రూపాయల ప్రజా ధనంతో నిర్మించిన వైకుంఠ ధర్మంలో సరైన సౌకర్యాలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.వైకుంఠ ధామానికి నీటి సౌకర్యం లేక అంత్యక్రియల అనంతరం ప్రజలు బయటకు వెళ్లి పంట పొలాల బోర్ల వద్ద,చెరువు,కుంటలలో స్నానాలు చేయాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు.వైకుంఠ ధామాలకు విద్యుత్ సౌకర్యం లేక రాత్రి వేళల్లో నిర్వహించే అంత్యక్రియలకు తిప్పలు తప్పడం లేదు.ఆలేరు మున్సిపాలిటీ నిర్వాహన లోపంతో ప్రజలకు ఇబ్బందులు రోజు రోజుకూ ఎక్కువైపోతున్నాయి. కనీసం వైకుంఠ ధామం అనే బోర్డు కూడా ఇంతవరకూ ఏర్పాటు చేయలేదంటే ఆలేరు మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాల్సి ఉన్నా ఇప్పటివరకూ ఆ ఊసే ఎత్తడంలేదు మున్సిపాలిటీ అధికారులు.కంప చెట్లు, ముండ్ల పొదలతో అడవిని తలపించేలా తయారైంది శ్మశాన వాటిక.విద్యుత్,నీటి సౌకర్యం కల్పించక పోవడతో ఆలేరు మున్సిపాలిటీ లో వైకుంఠ ధామం అలంకార ప్రాయంగా మారింది.దీంతో పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి రాకముందే శిధిలావస్థకు చేరినట్లు తయారైంది శ్మశాన వాటిక పరిస్థితి.ప్రభుత్వం వైకుంఠథామం నిర్మాణానికి వంద శాతం నిధులు కేటాయించినా అధికారులు మాత్రం ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా వదిలేయడం వలన వైకుంఠ ధామానికి వచ్చే ప్రజలు స్నానాలు ఇతర కార్యక్రమాలు చేసుకోవడానికి నానా కష్టాలు పడుతున్నారు.కేటాయించిన నిధులు అధికారులే కాజేసారని పుకార్లు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి వైకుంఠ ధామంలోని కంప చెట్లు,ముండ్ల పొదలు తొలగించి,ప్రహరీ గోడ నిర్మించి విద్యుత్ మరియు నీటి సౌకర్యాలు కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు నిలిపేయాలి.. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**- సిరిసిల్లలో ఎస్ టి యు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా నేతల డిమాండ్**



సిరిసిల్ల టౌన్ జూన్ 9(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఎస్ టి యు భవన్లో 79 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ద్వితీయ కార్యవర్గ సమావేశంలో స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం మాట్లాడారు. పాఠశాలల్లో పాఠశాలల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలని దీనికి ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు సర్దుబాటు పేరిట ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు లేకుండా చేయడానికి పూనుకోవడం సరైన పద్ధతి కాదని ఆవేదన చెందారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గిపోతుందని, ఈ విద్యా సంవత్సరం నమోదు పెంపు కోసం సమిష్టిగా కృషి చేద్దామని చెప్పిన విద్యాశాఖ అధికారులు ఏకపక్షంగా సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడాన్ని ప్రశ్నించారు. పాఠశాల ప్రారంభ ం ప్రారంభం కాకుండానే విద్యార్థుల నమోదు పట్టించుకోకుండా జూన్ 12 నాటికి సర్దుబాటు చేస్తే నూతనంగా జూన్ నుండి జులై వరకు దాదాపు చాలా పాఠశాలల్లో పిల్లలు పెరిగే అవకాశం ఉందన్నారు కానీ ప్రభుత్వం జూన్ 12 వరకే సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని చూస్తోందని ఇది సరైంది కాదన్నారు. ప్రతి తరగతి కి ఒక ఉపాధ్యాయుని నియమిస్తామని చెప్పిన ప్రభుత్వం బడిబాట పూర్తి కాకముందే సర్దుబాటు ప్రక్రియ చేయడంలో ఆంతర్యం అర్థం కావడం లేదన్నారు. ఇది విద్యారంగానికి గుడ్డలు పెట్టన్నారు. వీలైతే ఆగస్టు వరకు వేచి చూసి ఆ తర్వాత సర్దుబాటు చేసినట్లయితే బావుంటుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చాట్ల మల్లేశం, అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కొరివి శ్రీనివాస్, కొక్కొండ సత్యనారాయణ, రాజయ్య, కోనేటి తిరుపతి, మెడపట్ల కిషన్, రమణ, ప్రశాంత్, సురేష్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# జగిత్యాల లో ప్రముఖ వైద్యుని హఠాన్మరణం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూన్ 9జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు,నవీన ఆసుపత్రి నిర్వాహకులు నక్క నారాయణ (58) గుండెపోటుతో మృతి చెందారు. జగిత్యాలలో ఎండి ఫిజీషియన్ గా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ నారాయణ హఠాన్మరణం స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన ఆకస్మిక మరణం పట్ల పలువురు డాక్టర్లు కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేసి సంతాపం వెలిబుచ్చారు. గతంలో డాక్టర్ నారాయణ గొల్లపెల్లి మండలం జడ్పిటిసి గా కూడా పని చేశారు.జగిత్యాల పట్టణంలోని సీనియర్ వైద్యుల్లో డాక్టర్ నారాయణ ఒకరు.ఆయన సాధారణ కుటుంబం నుండి వైద్యునిగా ఎదిగారు.ఆయన మరణం పట్ల సన్నిహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. కాగా వారికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

# తెలంగాణ ముస్లింలను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ

**- ఆరోపించిన ఝరాసంగం మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బాని**



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 9 (తెలంగాణ పత్రిక) జహీరాబాద్ నియోజకవర్గంఝరాసంగం మండల ఎంఐఎం పార్టీ అధ్యక్షులు షేక్ రబ్బాని మాట్లాడుతూ అయ్యో కాంగ్రెస్ పార్టీలో ముస్లింలకు ప్రాముఖ్యత లేదు ఒక్క ముస్లింను కూడా మంత్రివర్గంలోకి తీసుకోలేదు. ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ పార్టీని మంత్రివర్గంలోకి తీసుకున్నారు అందులో ముగ్గురు కొత్త మంత్రులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అత్యున్నత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఒక ముస్లింను చేర్చుకుంటారని తెలంగాణ ముస్లింలు ఆశించారు మంత్రివర్గంలో ఒక్క ముస్లింను కూడా చేర్చకపోవడం విచారకరం తెలంగాణలో ముస్లింల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. ముస్లింల ఓట్లు అందుకు అనుకూలంగా మారాయి కాంగ్రెస్ పార్టీలో ముస్లింలకు ప్రాముఖ్యత లేదు. ముస్లింలు అసూయపడే మంత్రి లేరు కాంగ్రెస్ పార్టీ లౌకిక పార్టీ అవును,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముస్లింలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు కానీ బిజెపి మరియు మోడీ ప్రభుత్వాల మాదిరిగానే సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పాలిస్తున్నారు. తదుపరి ఎన్నికల్లో ముస్లింలు కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్ రెడ్డికి అందరూ మంచి గుణపాఠం నేర్పించాలని కోరారు ముస్లింలను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు వచ్చే గ్రామ పంచాయతీ జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లలో ముస్లింలందరూ కలిసి కాంగ్రెస్ పార్టీని గుణపాఠం నేర్పించాలని కోరారు

# ఎస్ సి ఈ ఆర్ టి బెస్ట్ ప్రాక్టీసెస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు సఫియా సుల్తానా



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 9(తెలంగాణ పత్రిక)జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం రేజింతల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సఫియా సుల్తానా ఎస్ సి ఈ ఆర్ టి బెస్ట్ ప్రాక్టీసెస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ఎంపికై తన వినూత్న బోధనా పద్ధతులతో అందరి ప్రశంసలు అందుకున్నారు హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం జూబ్లీహిల్స్‌లో నిర్వహించిన మూడు రోజుల రాష్ట్రస్థాయి మండల విద్యాధికారుల సమావేశంలో సఫియా సుల్తానా తన పాఠశాలలో అమలు చేసిన సృజనాత్మక బోధనా పద్ధతులు భవిష్యత్తులో చేపట్టబోయే నూతన కార్యక్రమాలు మరియు వీటి ద్వారా పాఠశాలలో సాధించిన గణనీయమైన ప్రగతిని అత్యంత ఆకర్షణీయమైన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్.సి.ఈ.ఆర్.టి. డైరెక్టర్ జి రమేష్ ఆర్.జె.డి. విజయలక్ష్మి మల్టీ జోన్-2కు చెందిన 350 మందికి పైగా మండల విద్యాధికారులు హాజరయ్యారు సఫియా సుల్తానా అద్భుతమైన ప్రదర్శనను తిలకించిన ఎస్.సి.ఈ.ఆర్.టి. డైరెక్టర్ రమేష్ మరియు ఆర్.జె.డి. విజయలక్ష్మి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే ఎస్.సి.ఈ.ఆర్.టి. శ్రీ సురేష్ బాబు సురేందర్ మరియు న్యాల్కల్ మండల విద్యాధికారి మారుతి రాథోడ్ కూడా ఆమె కృషిని అభినందించారు

# కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చాలి..





**- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం**

పినపాక,, జూన్ 09(తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ఎన్నికల హామీలను నెరవేర్చాలని బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి అన్నారు . జిల్లా అధ్యక్షులు రేఖా కాంతారావు పిలుపుమేరకు పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తాసిల్దార్ గోపాలకృష్ణ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తెలంగాణ ప్రజల తరపున సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీయడం పార్టీ శ్రేణుల కర్తవ్యం అన్నారు. జాబ్ క్యాలెండర్ సాక్షాత్ ముఖ్యమంత్రి ప్రకటించిన దాని ఊసే లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భవాని శంకర్, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ, వైస్ చైర్మన్ బత్తుల వెంకటరెడ్డి, జహంగీర్, కొండేరు రాము, సత్తిబాబు, సీనియర్ నాయకులు వాసు బాబు, మాజీ ఎంపీటీసీ సత్యం, శేఖర్, కామేష్, తదితర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటివ్ ఫారెస్ట్ ఆఫీసర్ నీ కలిసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) జూన్ 9గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో మంజూరైన రోళ్ళ వాగు ప్రాజెక్టు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత దాదాపు ఇరవై కోట్ల రూపాయల నిధులు ఇప్పటికే అదనంగా విడుదల చేసి,రివైజ్ ఎస్టిమేట్ కూడా విడుదల చేయటం జరిగిందనీ,దాదాపు కాంట్రాక్ట్ పనులు పూర్తి అయ్యాయనీ,ప్రాజెక్ట్ కు అటవీ శాఖ అనుమతులు కూడా చాలా ముఖ్యమని,ఎనిమిది వందల ఎకరాల అటవీ భూమి ముంపునకు గురవుతుంది కాబట్టి అటవీ శాఖకు వేరే చోట అడవుల పెంపకానికి జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎనిమిది వందల ఎకరాల భూమిని అటవీ శాఖకు కేటాయించడం జరిగిందనీ అన్నారు.ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటిక్ ఫారెస్ట్,కేంద్ర ప్రభుత్వ ఫారెస్ట్ అధికారులను కలవడం జరిగింది అని,పిసిసిఎఫ్ అధికారి రోళ్ళ వాగు ప్రాజెక్ట్ ను ప్రత్యేకంగా సందర్శించి, ప్రాజెక్ట్ అటవీ అనుమతుల నివేదిక కేంద్రానికి పంపాలని కోరారు.ఎంపీ అరవింద్ ని మూడు రోజుల క్రితం హైదరాబాద్ లో కలిసి ప్రాజెక్ట్ అటవీ అనుమతుల నివేదిక డిల్లీ పంపిన వెంటనే అటవీ పర్యావరణ అధికారి, అటవీ శాఖ మంత్రితో మాట్లాడి అనుమతులు వచ్చే విధంగా చూడాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని ,కేంద్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్తో మాట్లాడి అనుమతులు ఇవ్వడానికి చొరవ తీసుకుంటానని అన్నారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం..



మెదక్ జిల్లా చేగుంట మండల్ జూన్ 9 (తెలంగాణ పత్రిక) చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల మరణించిన ముప్పిడి మంగవ్వ కుటుంబానికి దశ దిన కర్మకు 50 కిలోల బియ్యం అందజేసిన చౌదరి శ్రీనివాస్ ఇట్టి ఈ కార్యక్రమంలో దొర గొల్ల పోచయ్య మరిపల్లి గణేష్ సాకలి కుమార్ నీల యాదయ్య ముప్పిడి మల్లయ్య ఎర్రగుళ్ల వెంకన్న ముప్పిడి రాజు పిడి కనకరాజు ముప్పిడి కిష్టయ్య ముప్పిడి కర్ణాకర్ ముప్పిడి నరసయ్య ముప్పిడి శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# శ్రీహరి కి మంత్రి పదవి.. సిరిసిల్ల ముదిరాజుల హర్షం





సిరిసిల్ల టౌన్ జూన్ 9 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజ్ బిడ్డ వాకాటి శ్రీహరికి చోటు లభించడం పట్ల సిరిసిల్లలో జిల్లా ముదిరాజ్ సంఘం హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో సోమవారం జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చొక్కాల రాము, ఉపాధ్యక్షులు పంబాల దేవరాజ్, జంగాపల్లి శేఖర్, వంకాయల కార్తీక్, కోల నరేష్, మునిగల రాజు, చుక్కా శేఖర్ రాయిని ప్రతాప్, ప్రశాంత్, పోచవేని నారాయణ, శ్రీనివాస్, ప్రశాంత్, మామిండ్ల నారాయణ తో కలిసి మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులకు రిజర్వేషన్ ప్రకారం అవకాశం కల్పించాలని కోరారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఫిషరీస్ డిపార్ట్మెంట్ చేపలు వేయలేదని ఇప్పటికైనా చేపలు వేసేలా, పెంపకం చేసేలా చూడాలని కోరారు. ముదిరాజులను బిసి–డి నుండి ఏ గ్రూప్ నకు మార్చాలని కామారెడ్డిలో ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్ పిల్లలు అత్యధిక మార్కులు సాధించిన ఉన్నత విద్యలో సీట్లు లభించడం లేదన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇప్పటివరకు జ్యోతిబా పూలే విగ్రహం ఏర్పాటు కాలేదని, ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతులు తీసుకొచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ , ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు,కళ్యాణ లక్ష్మీ,షాధి ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 09 (తెలంగాణ పత్రిక) యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం కళ్యాణ లక్ష్మీ, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేసారు.బొమ్మలరామారం మండలంలో 163 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను,445 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది.

# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించండి





**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

నిర్మల్ జిల్లా:– ప్రతినిధి జూన్ 9 తెలంగాణ పత్రికప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తులో పేర్కొన్న అంశాన్ని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ స్థితిగతులను పరిగణనలోకి తీసుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో శానిటేషన్ చర్యలు నిర్లక్ష్యం కాకుండా నిర్వహించాలని సూచించారు. స్కూల్లు, హాస్టళ్ళు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎరువులు, విత్తనాల సరఫరాలో ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్ష చేసి, పనుల్లో వేగం తీసుకురావాలని సూచించారు. ప్రజల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క శాఖ సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారుఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేని బోధన...



**- పెద్దూరు బడిబాట లో సిరిసిల్ల ఎంఈఓ దూస రఘుపతి వెల్లడి**

సిరిసిల్ల టౌన్ జూన్ 9 (తెలంగాణ పత్రిక)ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన ఒత్తిడి లేని విద్యాబోధన ఉంటుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం బోధన తో వంద శాతం ఫలితాలను సాధిస్తున్నాయని సిరిసిల్ల ఎంఈఓ దూస రఘుపతి పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు ఎం పి హెచ్ ఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామసభ ఏర్పాటు చేయగా ఎంఈఓ రఘుపతి, పాఠశాల హెచ్ఎం చక్రవర్తుల రమాదేవి, ఏఏపిసి చైర్ పర్సన్ తిప్పవరం సుధా , కాంప్లెక్స్ హెచ్ఎం లకావత్ మోతిలాల్, స్థానిక కౌన్సిలర్లు చెన్నమనేని కీర్తి కమలాకర్ రావు, లింగంపల్లి సత్యనారాయణ, ఎస్ఎంసి మాజీ చైర్మన్ తమ్మటి జీవన్ లతో కలిసి మాట్లాడారు. పెద్దూరు పాఠశాలలో సకల వసతులు తో కూడిన తరగతి గదులు, ఆంగ్ల భాషలో డిజిటల్ విద్యాబోధన, అమ్మాయిలకు కరాటే, కెరీర్ గైడెన్స్, మోటివేషనల్ క్లాసెస్ నిర్వహిస్తూ పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు గ్రామస్తులు స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. పాఠశాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మంగ ప్రశాంత్, బడుగు భరత్, కారోబార్ సుమన్ ఇప్పలపల్లి పాఠశాల ఉపాధ్యాయులు సుప్రజ, సుమన్, పెద్దూరు పాఠశాల ఉపాధ్యాయులు గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, భాగ్యనగర్ మాధవి, లకావత్ ఉమా, బైరి వాణిశ్రీ, కధర్ల కల్పన, నాగుల వీణ, నందాల శంకర్, రాజమల్లు, రవికుమార్, అంగన్వాడి టీచర్లు సురేఖ, మాధవి, ఆశ వర్కర్ లావణ్య, సిఆర్పి సత్యకుమారి, సోమారపు గంగయ్య, బత్తిని పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య...





**- ప్రభుత్వ బడుల పరిరక్షణ అందరి బాధ్యత...**
**- మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు...**

రాయికల్ జూన్ 09(తెలంగాణ ప్రతిక):ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని జగిత్యాల జిల్లా రాయికల్ మండల విద్యాశాఖాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు. సోమవారం ఇటిక్యాల గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ ఉపాధ్యాయ బృందం కలిసి నిర్వహించిన ఇంటింటికి బడి బాట కార్యక్రమంలో ఆయన పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని వాటిని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, నూతన పోకడలకు అనుగుణంగా, ప్రైవేటు పాఠశాలలకంటే మెరుగైన పద్ధతి లో విద్యార్థులకు కంప్యూటర్ విద్య, ఐ.ఎఫ్.పి ప్యానెల్స్ ద్వారా డిజిటల్ క్లాస్ ల నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, సీనియర్ పాత్రికేయులు అనుపురం లింబాద్రిగౌడ్ లు పాల్గొని ప్రభుత్వ బడులలో లభిస్తున్న మెరుగైన విద్య, ప్రభుత్వ విద్య ప్రాధాన్యత, పరిరక్షణ గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కనగర్తి శ్రీనివాస్, ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం, ఎద్దండి రమేష్ రెడ్డి, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# వికసిత కృషి సంకల్ప్ అభియాన్...



గొల్లపల్లి జూన్ 09తెలంగాణ పత్రిక గొల్లపల్లి మండలం, రాపల్లి గ్రామంలో నేడు 'వికసిత కృషి సంకల్ప్ అభియాన్ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం ఉత్సాహంగా సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్య నిర్వహణ, పంట మార్పిడి, యూరియా సరైన వినియోగం, వ్యవసాయంలో నీటి యాజమాన్యం వంటి కీలక అంశాలపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా అగ్రికల్చర్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా" జి. వేణుగోపాల్ మాట్లాడుతూ, యూరియా వాడకాన్ని మోతాదుకు మించి వాడకూడదని రైతులకు సూచించారు. నేల పరీక్షల ఆవశ్యకతను మరియు సమగ్ర పోషక యాజమాన్యం గురించి ఆయన వివరించారు. సహాయ అధ్యాపకులు డా" వి. రత్నాకర్ మాట్లాడుతూ, సమగ్ర సస్యరక్షణ ఆవశ్యకతను తెలియజేశారు. రైతులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు తమ అనుభవాలను, సమస్యలను శాస్త్రవేత్తలతో పంచుకున్నారు. 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందని, దీని ద్వారా నూతన వ్యవసాయ పద్ధతులు తెలుసుకొని తమ దిగుబడులను పెంచుకోవడానికి అవకాశం ఉంటుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బుర్ర భూమయ్య గౌడ్, గంద్ర రామారావు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి..





**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 09 (తెలంగాణ పత్రిక)వివిధ ప్రాంతాల ప్రజల సమస్యల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 41 అర్జీలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి స్వీకరించారు.సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 28,జిల్లా పరిషత్ 4,మున్సిపాలిటీ 3,జిల్లా పంచాయతీ శాఖ 2,హౌసింగ్,జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ,పశు వైద్య శాఖ,ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏసీబీ విచారణకు మనీశ్ సిసోడియా గైర్హాజరు

దేశ రాజధాని ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల భవనాలు, తరగతి గదుల నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా సోమవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విచారణకు డుమ్మా కొట్టారు. సుమారు రూ. 2,000 కోట్ల మేర అవినీతి జరిగిందంటూ గత ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేసిన మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసులు నమోదైన విషయం తెలిసిందే.ఈ కేసుకు సంబంధించి విచారణ నిమిత్తం ఏసీబీ అధికారులు వారికి సమన్లు జారీ చేశారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం మనీశ్ సిసోడియా ఏసీబీ అధికారుల ఎదుట హాజరు కావాల్సి ఉండగా, ఆయన రాలేదని ఏసీబీ వర్గాలు వెల్లడించాయి.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ధ్రువపత్రాల పంపిణీ







**- మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్**

(.తెలంగాణ పత్రిక రేగోడు జూన్9) మండల కేంద్రమైన రేగోడు లో ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పత్రాలను మాజీ కోఆప్షన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను నిరుపేదలబ్ధారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అరుణ్ కుమార్, వట్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫాజిల్, మాజీ పిఏ సి ఎస్ చైర్మన్ రావు, నాయకులు నాగప్ప గారి దశరథం, మల్లికార్జున్ , కుమ్మరి నారాయణ, హరీష్ , చిదిరే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో గ్యాంబ్లింగ్



**- కలెక్టర్ ను ఆశ్రయించి 120 వినతి పత్రం అందించిన కేశపట్నం గ్రామస్తులు...**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- జూన్ 09 :-ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల పరిధిలోని కేశవపట్నం గ్రామంలో.... అసలైన అర్హులను విస్మరించి... అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని... కాబట్టి సరైన సర్వే చేపట్టి అర్హులైన తమకు కూడా ఇందిరమ్మ లో కేటాయించాలని డిమాండ్ చేస్తూ... ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించిన సుమారు 120 మంది కేశవపట్నం గ్రామస్తులు... ఈ సందర్భంగా షాహిద్ మాట్లాడుతూ... తమ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లిస్టులో తమ పేరు ఉన్న కూడా తమను కాదని ఇతరులకు మంచి పొజిషన్లో ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించి తమను లిస్టులో నుండి తీసివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. రీ సర్వే చేయించి అర్హులైన తమకు కూడా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి తమ కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అల్తాఫ్, షేక్ మొహమ్మద్, షేక్ ఫరీద్, ఫిరోజ్ మరియు 120 కుటుంబాల గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## గౌరవ డాక్టరేట్ పొందిన కమలాకర్ ను సన్మానించిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సభ్యులు



తెలంగాణ పత్రిక (కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కార్యాలయంలో ఇటీవలే గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ ను జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి, పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్ మాట్లాడుతూ సామాజిక రంగంలో గౌరవ డాక్టరేట్ పొందడం అభినందనీయమన్నారు. సమాజానికి సేవ చేయడం ద్వారా గుర్తింపు దానంతట అదే వస్తుంది అనడానికి కమలాకర్ నిదర్శనం అని అన్నారు. నిరంతరం గ్రామస్థాయి వరకు కమలాకర్ సమాచార హక్కు చట్టంపై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై, చట్టాలపై మరియు సైబర్ మోసాలపై నిరంతరం ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. నేటి యువకులకు విద్యార్థులకు సేవా కార్యక్రమాలు ఆదర్శమని అన్నారు. సమాజం కొరకు కష్టపడే వ్యక్తికి సరియైన గుర్తింపు డాక్టరేట్ తో రావడం జిల్లా కమిటీ సభ్యులందరికీ సంతోషకరమని అన్నారు. మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ఆర్గనైజర్ రాజన్న, జిల్లా ప్రచార కార్యదర్శి తాళ్ల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, అబ్రద్, ఆదిలాబాద్ రూరల్ మండలం అధ్యక్షులు భూమన్న, ధీరజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా చర్యలు...

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- 190 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 470 కోట్ల విలువ గల 2.2 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు**
**- మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కోసం దాదాపు 7 కోట్ల కమిషన్ లబ్ది**
**- ప్రతి మండలంలో 2 విత్తనాలు,ఎరువుల షాప్ మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుకు కృషి**
**- ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం పై మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 09 మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించడం పై మహిళా సంఘాల సభ్యులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో పాల్గొన్నారు.యాసంగి ధాన్యం కొనుగోలు సీజన్ నందు జిల్లాలో మహిళా సంఘాలకు 190 కోనుగోలు కేంద్రాల బాధ్యతలను కలెక్టర్ అప్పగించడంతో రికార్డు స్థాయిలో 470 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశారు. మహిళా సంఘాల కు లాభం చేకూర్చేలా ధాన్యం కొనుగోలు బాధ్యతలు అప్పగించిన జిల్లా కలెక్టర్ కు మహిళా సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ ను మహిళా సంఘాల సభ్యులు శాలువా, మొమెంటో తో సన్మానించారు.అనంతరం విజయవంతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించిన మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. గతంలో 42 కొనుగోలు కేంద్రాల మాత్రమే మహిళా సంఘాల నిర్వహించేవారని, తాను కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత యాసంగి కోనుగోలు సీజన్ నందు అత్యధికంగా 190 కోనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని, చాలా మంది అంచనాలకు విరుద్ధంగా మహిళా సంఘాల విజయవంతంగా యాసంగి కొనుగోలు ప్రక్రియ చేపట్టారని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళలను కోటీశ్వరులను చేయాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాలకు అప్పగించామని కలెక్టర్ అన్నారు. యాసంగి సీజన్ లో మహిళలకు దాదాపు 7 కోట్ల రూపాయల కార్పస్ ఫండ్ వచ్చిందని, ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాబోయే ధాన్యం కొనుగోలు సీజన్ నందు మహిళా సంఘాలకు 220 కంటే ఎక్కువ కోనుగోలు కేంద్రాల అప్పగిస్తామని అన్నారు.రవాణా, హామాలీ సమస్య పరిష్కారం కోసం మహిళలు ముందస్తుగా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు యాసంగి సీజన్ నందు మహిళా సంఘాలతో ఎటువంటి సమస్య రాలేదని, భవిష్యత్తులో కూడా ఇదే పని తీరు కోనసాగించాలని కలెక్టర్ సూచించారు.మహిళలకు విత్తనాలు, ఎరువుల లైసెన్స్ కూడా అందిస్తామని అన్నారు. ప్రతి మండలంలో కనీసం 2 విత్తనాలు ఎరువులు షాపులను మహిళలకు కేటాయించాలని లక్ష్యంతో ఉన్నామని, మహిళా సంఘంలో అర్హులై ఉండి ఎవరికైనా ఆసక్తి ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఎరువుల, విత్తనాల విక్రయంతో మహిళా సంఘాలకు మంచి లాభం వస్తుందని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా 192 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించడం వల్ల అధికంగా కమిషన్ లభించిందని, జిల్లా కలెక్టర్ తమ పై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ విజయవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసామని అన్నారు. మహిళా సంఘాలపై నమ్మకంతో 190 కొనుగోలు కేంద్రాలు కేటాయించినందుకు జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం వివిధ సమస్యల పై కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు సౌకర్యార్థం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద సమీకృత జిల్లా కార్యాలయ సమావేశం మందిరం ఆవరణలో శ్రీ రాజ రాజేశ్వర మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన జిరాక్స్ సెంటర్ ను కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. శేషాద్రి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం, అదనపు డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు , సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ నీళ్లు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

**- రూ.2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం**
**- చొప్పదండిలో వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే లు శంకుస్థాపన**
**- స్థానిక ఎమ్మెల్యేతో కలిసి భూమిపూజ చేసిన బండి సంజయ్**



చొప్పదండి జూన్ 9 (తెలంగాణ పత్రిక): చొప్పదండి పట్టణంలోని నల్లాలబావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్' స్కీంకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం శంకుస్థాపన, భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ .చొప్పదండి మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరికీ సరిపడ నీళ్లను అందించాలనే లక్ష్యంతో అమృత్ 2 పథకం కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో పైప్ లైన్, వాటర్ సంప్ ఇతర పనులను చేపట్టేందుకు నేడు నల్లాల బావివద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. అలాగే అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.2021లో అమృత్ 2.0 పథకం ప్రారంభమైంది అని ఐదేళ్లపాటు ఈ పథకం అమలులో ఉంటుంది అని తెలిపారు .ఈ స్కీం కింద కేంద్ర, రాష్ట్రాలు, మున్సిపాలిటీల భాగస్వామ్యంతో ఈసారి 2 లక్షల 99 వేల కోట్ల రూపాయల ఖర్చు చేయాలని నరేంద్రమోదీ గారి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించబోతున్నం. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకోవాల్సి ఉంది అని అన్నారు.మన రాష్ట్రం విషయానికొస్తే.... అమృత్ 1, అమృత్ 2.0 కింద మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేయబోతున్నం. ఇందులో కేంద్ర వాటా 3 వేల 591 కోట్ల 72 లక్షల రూపాయలు. రాష్ట్ర వాటా కింద 2 వేల 614 కోట్ల 82 లక్షల రూపాయలు. ఎంపిక చేయబడిన మున్సిపాలిటీల వాటా 669 కోట్ల 85 లక్షల రూపాయలు. అమృత్ 1 కింద 11 వందల 53 కోట్లు, అమృత్ 2 కింద 2వేల 438 కోట్ల రూపాయలను నరేంద్రమోదీ, ప్రభుత్వం కేటాయించింది అని తెలిపారు.చొప్పదండి మున్సిపాలిటీలో అమృత్ 2 కింద 36 కోట్ల 30 లక్షల రూపాయల నిధులతో ఇంటింటికీ నీళ్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో కేంద్ర ప్రభుత్వం 17 కోట్ల 89 లక్షలు, రాష్ట్రం వాటా 15 కోట్ల 11 లక్షలు, మున్సిపాలిటీ వాటా 3 కోట్ల 30 లక్షలు. ఈ పథకము ద్వారా నల్లాల బావివద్ద వాటర్ సంప్, 46.21 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ నిర్మాణంతోపాటు 1500 కె ఎల్ ఇ ఎల్ బి ఆర్ కమ్ ఇ ఎల్ ఎస్ ఆర్ లను ఏర్పాటు చేస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ స్కీం ద్వారా 2 వేల 800 నల్లా కనెక్షన్లకు నీటిని సరఫరా చేయబోతున్నాం.నిజానికి మన దేశంలో 40 శాతం జనాభా పట్టణాల్లోనే నివసిస్తోంది. 2047 నాటికి ఈ సంఖ్య 50 శాతం కంటే ఎక్కువ కాబోతోంది. పట్టణాల్లో నివసించే వారికి రోజుకు సగటున ప్రతి వ్యక్తికి 136 లీటర్ల నీళ్లు అవసరం కానీ 60 నుండి 69 లీటర్ల నీరు మాత్రమే అందుతోంది దీనిని దృష్టిలో ఉంచుకుని మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఎంతో దూరదృష్టితో నగరాలు, పట్టణాల్లో నివసించే ప్రతి ఇంటికీ సరిపడా నీటిని అందించడం తోపాటు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి నీటి భద్రతా నగరాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అమృత్ (అటల్ మిషన్ ఫర్ రిజువెనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్) పథకాన్ని ప్రారంభించారు.వాస్తవానికి చొప్పదండిలో ఎప్పుడో ఈ స్కీంను స్టార్ట్ చేయాల్సి ఉండే. గత ప్రభుత్వం సహకరించకపోవడంవల్ల, ల్యాండ్ కేటాయించక పోవడం వల్లే ఈ స్కీం ఆలస్యం అయిందని లేకుంటే ఇప్పటికే ప్రారంభం అయ్యి చాలా కాలం అయ్యేది అని ఇవాళ్ళ అన్ని అడ్డంకులను అధిగమించి పథకం పనులకు శ్రీకారం చుట్టడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు. వచ్చే ఏడాది చివరి నాటికి ఈ పనులను పూర్తి చేసి చొప్పదండి ప్రజలకు ఇంటింటికీ సరిపడా నీళు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అనినేను ఎంపీగా ఉన్న సమయంలో స్మార్ట్ సిటీ, అమ్రుత్ నిధులు రావడం కరీంనగర్ పార్లమెంట్ ను అభివృద్ధి చేసుకునే అవకాశం లభించడం ఆనందంగా ఉంది. దీంతోపాటు సీఆర్ఐఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లను నిర్మిస్తున్నాం. ఇవిగాకుండా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నాం అని తెలిపారు .చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వ సహకారంతో చొప్పదండి పట్టణ ప్రజలకు ఇంటింటికీ నీటిని సరఫరా చేయబోతున్నాం. అతి త్వరలోనే చొప్పదండి ప్రజల దాహార్తిని తీర్చబోతున్నాం అని కేంద్ర మంత్రి బండి సంజయ్, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం అని అన్నారు.

# మంత్రి పదవి వస్తే మరింత అభివృద్ధి జరిగేది...

**- ఆది సీనన్నకు మంత్రి పదవి రాకపోవడంతో ప్రజలు నిరాశ చెందారన్న జిల్లా మున్నూరు కాపు సంఘం నేతలు**




సిరిసిల్ల టౌన్ జూన్ 9 (తెలంగాణ పత్రిక) మంత్రివర్గ విస్తరణలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మంత్రి పదవి రాకపోవడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు నిరాశ చెందారని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య అన్నారు. సిరిసిల్ల ప్రెస్క్లబ్లో సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో బొప్ప దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పొంచెట్టి శంకర్, దుమాల శ్రీనివాస్, కూరగాయల కొమురన్న, ఎర్రం మల్లయ్య, రాజు, నీలి రవి, నీలి శంకర్, బైరి ప్రభాకర్, కోహినేని బాలయ్య మహేష్ లతో కలిసి మాట్లాడారు. ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇచ్చి ఉంటే బాగుండేదని సిరిసిల్ల ప్రజల అభిప్రాయం అని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాలు అందరూ సంతృప్తి పడే వారిని వివరించారు. జిల్లా ప్రజలతో ప్రస్తుతం మమేకమవుతూ, వారి సమస్యలు ఎప్పటికప్పుడు తీరుస్తూ అందరి అభిమానాన్ని పొందుతున్న శీనన్నకు మంత్రి పదవి లభిస్తే సిరిసిల్ల జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుందన్న ఆశాభావంతో ఉన్నట్టు తెలిపారు. ఇక్కడి ప్రజల మనోభావాన్ని సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, జయంతి నటరాజన్ తదితరులు గమనించి ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. అలాగే బలమైన సామాజిక వర్గమైన మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు లభించకపోవడం కూడా నిరాశకు గురిచేసిందన్నారు. రైతులంటేనే మున్నూరు కాపులని, వచ్చిన ప్రభుత్వమే రైతు రాజ్యంగా చెప్తుండగా ఇందులో ఈ సామాజిక వర్గానికి మంత్రి పదవి లేకపోవడాన్ని అధిష్టాన వర్గం గమనించాలని కోరారు. ప్రజా పాలన అంటే ఏమిటో ప్రజల మధ్య ఉంటూ వారితో మమేకమవుతున్న ఆది శ్రీనివాస్ ప్రత్యక్షంగా తన చేతల ద్వారా నిరూపిస్తున్నారని వివరించారు. తనకు, పార్టీకి మంచి పేరు తీసుకుని వస్తున్న ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇస్తే రాష్ట్రానికి కూడా తన సేవలు అందే అవకాశం ఉంటుందన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ లలితా దేవి మండల కాలపూజలు పూర్తి



వనపర్తి జిల్లా జూన్ 09 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని ప్రతిష్టించి సోమవారానికి 41 రోజు పాటు అభిషేకాలతో ప్రత్యేకంగా పూజలు అందుకున్న అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యులు మండలకాల పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉదయం గణపతి పూజ, పుణ్యావచనం, కలశస్థాపన, సతీసమేతనవగ్రహ హెూమం, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు, శ్రీ లలితా దేవి హెూమం, శాంతి హెూమం, పూర్ణాహుతి, మహానీరాజనలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం, అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గోవర్ధనా చార్యులు, మదనాపురం గోపాలకృష్ణ గురుస్వామి, పవన్ కుమార్ శర్మ, రోహిత్ శర్మ, ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్, పున్న. శ్రీనివాసులు, యస్.మధు, అల్వాల ప్రదీప్ గౌడ్, మునీశ్వర్ నాయుడు, గొడుగు.బాలవర్ధన్, నారాయణ(ఎలక్ట్రికల్), గొడుగు.శాంతన్న చిన్న రాములు, బాలగౌడ్, బి.అనిల్ గౌడ్, వడ్డే సాయి, సాయి మణి, నాగేశ్వర్ రెడ్డి, కె.వినోద్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# మావోయిస్టు మైలారపు ఆడేళ్లు అంతఃక్రియల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**- ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయకులను పొట్టనపెట్టుకోవడం సరికాదు**

**- కామ్రేడ్ ఆడేళ్లు కుటుంబానికి ప్రభుత్వం అదుకునేలా ఒత్తిడి తీసుకొస్తా**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– జూన్ 09 :–బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన మావోయిస్టు మైలారపు ఆడేళ్లు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్కు అటవీ ప్రాంతంలో శు క్రవారం ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. వారి అంతఃక్రియలు సోమవారం రోజు వారి స్వగ్రామం పొచ్చరలో నిర్వహించగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అంతఃక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతఃక్రియలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆడేళు కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యే గా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. వీరి వెంట మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి తో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని వినతి



సంగారెడ్డి జూన్ 9 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి... ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు 100% రాయితీతో ఉచిత విద్య అందించేలా జీవో జారీ చేయాలని కోరుతూ టి యు డబ్ల్యూ జే ఆధ్వర్యంలో జిల్లా అధికారి వెంకటేశ్వర్లను కలిశారు. సంగారెడ్డిలో సోమవారం విద్యాధికారి వెంకటేశ్వర్లకు వినతి పత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ జీవో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. జర్నలిస్టులు పొద్దంతా కష్టపడి పని చేస్తారు కాబట్టి ఊర్లు పల్లెటూర్లలో ఎక్కడైనా తిరిగి జర్నలిస్టులకు వారి పిల్లలకు, ప్రైవేట్ పాఠశాలలో 100% ఉచిత విద్యను అందించేలా కృషి చేయాలని సంగారెడ్డి జిల్లా డిఈఓ కు వినతిపత్రం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రవి, ఆరిఫ్, నాగరాజు గౌడ్, వరం జ్యోతి, రాజు గౌడ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులుకు నిధులు విడుదల చేయక పోతే జిహెచ్ఎంసి తాళం వేస్తా: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు









**- డివిజన్ సమస్యలుపై వ్యక్తిగతగా దృష్టి పెట్టిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

**- త్వరలో పాదయాత్ర చేపడతా.. ఎమ్మెల్యే**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/జూన్ 09 తెలంగాణ పత్రిక : అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బోయిన్ పల్లి లోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ముందుగా బోయిన్ చెరువు సుందరీకరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా చెరువు వద్ద అసంతృప్తిగా జరుగుతున్న పనులు పై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.చెరువును రెండు సంవత్సరాల క్రితమే ఎంతో సుందరీకరణగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 17 కోట్లు నిధులు కేటాయించి పనులు మొదలు పెట్టామని.ఇక్కడ కాలనీ వాసులు దోమలతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో గుర్రపు డెక్క నిర్మూలన,చెరువు శుద్ధి,బతుకమ్మ కుంట ఎంతో అందంగా తీర్చిదిద్దామని..ఇంకా చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేయాల్సి ఉందని ఇందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు.. అలాగే చెరువు వద్ద మట్టి తెచ్చి వేయడం పై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.చెరువుకట్ట పైన వాహనాల పార్కింగ్ చూసి సంబంధిత అధికారులకు వెంటనే తొలగించాలని ఆదేశించారు.చెరువుని ఎంతో అభివృద్ధి చేద్దామన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తుంటే ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యం చేయడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు.. అనంతరం కార్పొరేటర్ ముద్దమ్ నరసింహ యాదవ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన అన్ని విభాగాల అధికారులు మరియు అసోసియేషన్ సభ్యులతో సమస్యలపై చర్చించారు..ఇందులో కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వారి వారి కాలనీలో ఉన్న డ్రైనేజ్, విద్యుత్, రోడ్లు,ఇతర మౌలిక సదుపాయాలు సమస్యల పై వినతి పత్రాలు అందించి వారి సమస్యలను వివరించారు.వర్షాకాలం దృష్ట్యా కొన్ని కొన్ని కాలనీలో నీరు నిలవ ఉండడం వల్ల ఎన్నో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని అలాగే డ్రైనేజ్ సమస్యలు అక్కడక్కడ ఉన్నాయని ఆర్ఆర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీ మొదలగు కాలనీ వాసులు వివరించడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ వారి వినతి పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఆ పత్రాలు అందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలిపారు.అలాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అనేక పనులు పెండింగ్లో ఉండిపోయాయని కొన్ని పనులు నిధులు కేటాయించినా కూడా ముందుకు సాగనివ్వడం లేదని,అధికారులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు.. బోయిన్ పల్లి లోని ప్రధానంగా రోడ్డు విస్తరణ పనులు కూడా ఆగిపోవడాన్ని ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకు వచ్చారు..వెంటనే సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు వెళతామని అన్ని సమస్యలు సత్వరమే పూర్తి చేస్తామని ప్రజలకు ఎప్పుడూ నేను అండగా ఉంటానని అభివృద్ధికి ఎక్కడైనా అధికారులు కానీ, ప్రభుత్వం కానీ నిర్లక్ష్యం వహిస్తే ప్రజల పక్షాన పోరాడడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉంటానని,నిధుల విడుదల చేయడంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలకి ఒక తీరుగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు మరో తీరుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు.ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లో మరో 4,5 నెలల్లో పాదయాత్ర ప్రారంభించినట్లు రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలియజేశారు..శాంతి భద్రతల విషయంలో పోలీసుఅధికారులు కూడాపటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో అన్ని విభాగాల అధికారులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,నాయకులు కార్యకర్తలు,మహిళా నాయకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# వేములవాడ పట్టణం లో 21వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లుకు భూమి పూజ

**- సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.**

**- ప్రతి నిరుపేద కుటుంబానికి కూడు, గూడు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.**

వేములవాడ, జూన్,9, తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణం లో 21 వ వార్డులో సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి కూడు, గూడు సమస్య లేకుండా చూడడమే లక్ష్యంగా పని చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జి కోయల్ కార్ మస్తాన్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని వేగంగా ప్రారంభించాలని సూచించారు. ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయల సహాయం నాలుగు దశల్లో అందించబడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే ఈ సహాయాన్ని పొందేందుకు ఎలాంటి దళారీ వ్యవస్థ లేదా అధికారుల ద్వారా పైరవి అవసరం లేదని స్పష్టం చేశారు.ఇంటి నిర్మాణం పురోగతిని బట్టి పారదర్శకంగా నిధులు విడుదల అవుతాయి. ఒక్క రూపాయి కూడా ఎవరికి ఇవ్వాల్సిన అవసరం లేదు," అని ప్రజలకు భరోసా ఇచ్చారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ డబ్బులు రావాలి చేస్తున్న ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ వస్తదని బిఆర్ఎస్,బిజెపి నాయకులు తప్పుడు ఆరోపణ చేస్తున్నారు కాబట్టి వారికి తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పాలని వారు అన్నారు ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికి డబ్బులు వస్తాయని ఎవరు అధైర్పడవద్దని స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో డబ్బులు వారి అకౌంట్లో పడతాయాని తొందరగా అందరూ ఇందిరమ్మ ఇండ్లను స్టార్ట్ చేసి వచ్చే దసరా వరకు గృహప్రవేశం చేసుకోవాలని అన్నారు బిజెపి బిఆర్ఎస్ నాయకుల తప్పుడు మాటలు నమ్మదని అన్నారు. ఇల్లు మంజూరు చేయించిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమరయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూర దేవయ్య, కాంగ్రెస్ పార్టీ వికలాంగుల నాయకులు జోగిని తిరుపతి తదితరులు ఉన్నారు.



# అర్హులు అయినా ప్రతి ఒక్కరికి సంక్షేమ పధకాలు లభించేలా చూస్తాం...

**- యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య**

మంగపేట,జూన్,09 (తెలంగాణ పత్రిక)మంగపేట మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కు ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరీ అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనాయకుడు కుంజా సూర్య విచ్చేసి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పధకం ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సామాజిక బాధ్యత మీడియా పై వుంది అదేవిధంగా సమాచారాన్ని సరిగ్గా ధ్రువీకరించి నిజాయితీగా వార్తలను అభిప్రాయాలను ఇచ్చిన సత్యాన్ని ప్రజలకు తెలియజేయాలి, వార్తలను ఏ పక్షపాతం లేకుండా న్యాయంగా ప్రస్తుత పరిస్థితులకు వ్యక్తిగత ప్రభావాలకు లోను కాకుండా సామాజిక బాధ్యత ( అసత్య ప్రచారం చేయక ) సామాజిక సామరస్యాన్ని పొందించే విధంగా పనిచేస్తూ ఒక విలేఖరి బాధ్యతలు సమాజంలో న్యాయం సత్యం మరియు ప్రజాస్వామ్యాన్ని సుస్థిరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తూ నైతికత ప్రామాణికత మరియు సామాజిక జవాబితారీతనం విలేకరి యొక్క ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని తెలియజేస్తూ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ప్రవేశపెట్టిన, పెట్టబోయే సంక్షేమ పధకం లో ప్రజలతో పాటుగా మీడియా సోదరులలో అర్హులు అయినా వారికీ ఈ పధకాలు లభించే విధంగా మంత్రి సీతక్క చొరవ చూపిస్తారు అని తెలుపుతూ మీడియా కి ప్రభుత్వనికి మధ్య సంబంధం సమతుల్యంగా స్వాతంత్రంగా ప్రజాస్వామిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలి సమాజంలో పారదర్శకత జవాబిదారితనం ప్రజా సంక్షేమాన్ని ప్రోత్సహించేలా ఉండాలి, ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా పనిచేయాలి ప్రభుత్వం మరియు ప్రజల మధ్య సమాచారం సంభాషణలను సులభతరం చేయడమే ధ్యేయం గా పనిచేయాలని అదేవిధంగా ప్రజల దగ్గర ఎవరైనా నాయకులు ఇల్లు ఇపిస్తాం, పింఛన్ ఇపిస్తాం, సంక్షేమ పధకాలు ఇపిస్తాం అని ఎవరైనా నాయకులు చేస్తున్నారు అని ఉంటే కచ్చితంగా వారు ఏ స్థాయి నాయకులు అయినా వారిపై చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో...మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల బుచ్చిరెడ్డి,జిల్లా హ్యూమన్ రైట్స్ ఆర్టిఐ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,యస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్లికొండ యాదగిరి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాధ మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుళ్ళ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు....



# మృతుల కుటుంబాలకు పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయాన్ని అందించిన తుంబురు దయాకర్ రెడ్డి..

**- పాల్గొన్న జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ**

తిరుమలాయపాలెం తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 9)తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు పాపాయిగూడెం ఎదుల చెరువు తెట్టెలపాడు తిప్పారెడ్డిగూడెం పాతర్లపాడు బీరురోలు జూపెడ మేడితపల్లి కాకరవాయి గ్రామంలో ఇటీవల చనిపోయిన మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ. 10వేల రూపాయాల ఆర్థిక సహాయాన్ని అందించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి వారితో పాటు పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ తాటికొండ కిరణ్ గొల్ల లింగయ్య సిరిగద్దే ఉపేందర్ విన్నం సుధాకర్ రెడ్డి మిర్యాల విక్రం రెడ్డి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్ గుగ్గిళ్ళ అంబేద్కర్ షేక్ సైఫుద్దీన్ గోగులోతు గణేష్ యువజన నాయకులు సురేష్ జడల రమేష్ సోమనబోయిన మహేష్ తిమ్మిడి వెంకట్ చామకూరి శ్రీనివాస్ రావూరి యాకుబ్రావ్ షేక్ సలీం జానీ పుసులూరి సురేష్ కుమార్ జాల కిరణ్ సాయి గూడూరు ఉపేందర్ గడిగో పృల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# సక్సెస్ కి చిరునామాగా మారిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి అభినందించిన కరాటే వేణు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 9 ) కరాటే వేణు రెడ్డి బిజినెస్ గ్రూప్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ కేర్ హెల్త్ సీనియర్ అడ్వైజర్ అయినటువంటి నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానం చేసి బొకే అందించి అభినందనలు తెలియజేసినారు. కరాటే వేణు మాట్లాడుతూ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో నలబోలు జనార్ధన్ రెడ్డి సూర్య కళ దంపతులకు ఆగస్టు 11న జన్మించారు. వారిది సాధారణ మధ్యతరగతి కుటుంబము. కుటుంబనేపథ్యంలో వాళ్ల నాన్న ఒక ప్రైవేట్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గా పని చేస్తున్నారు. ప్రవీణ్ కుమార్ రెడ్డి చిన్నప్పటి నుండి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదువుకున్నారు.ఆ తర్వాత ఇంటర్మీడియట్ సర్వేపల్లి రాధాకృష్ణ జూనియర్ కళాశాలలో ఎంఇసి గ్రూపులో పూర్తి చేశారు. ఆ తర్వాత వేసవి కాలంలో క్యాట్ కంప్యూటర్స్ నున్న నరేందర్ దగ్గర జాయిన్ అయ్యి కంప్యూటర్ నేర్చుకున్నారు. అందులో డిసిఏ, పిజిడిసిఏ, టిడిపి ఫోటోషాప్ మరికొన్ని కోర్సులో నేర్చుకోవడం జరిగింది.ఆ తర్వాత బీఏ ఆర్ట్స్ ఆర్ జె సి డిగ్రీ కాలేజీలో పూర్తిచేస్తూ మరొక వైపు స్థానిక తాసిల్దార్ ఆఫీస్ లో నరేందర్ సూచన మేరకు టిడిపి ఆపరేటర్ గా పార్ట్ టైమ్ జాబ్ చేశారు.తర్వాత మహమ్మదీయ పీజీ కాలేజీలో ఎంసీఏ పూర్తి చేసినారు. ఆ తర్వాత క్రమంలో హైదరాబాద్ వెళ్లి సాఫ్ట్వేర్ స్థిరపడడానికి వెళ్లి అక్కడ సంవత్సరకాలం జాబ్ చేసి ఆ ఫీల్డ్ నచ్చక ఖమ్మంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ లో ఫ్రెండ్ గోపాల్ సహాయంతో అందులో జాయిన్ అయ్యారు హాస్పిటల్లో ఫ్రెండ్స్ అంతా గ్రూప్-2 కోచింగ్ కి వెళ్లండి అని ప్రోత్సహించారు అది విని అక్కడ మధ్యలో



జాబ్ మానేసి గ్రూప్ 2 కోచింగ్ కి ఆర్ సి రెడ్డి లో సంవత్సర కాలం పాటు కోచింగ్ తీసుకున్నారు. అనంతరం నోటిఫికేషన్లు ఏమీ లేకపోవడం వల్ల మళ్లీ కాలేజీలో లెక్చరర్ గా పనిచేశారు. ఆ తర్వాత కాలంలో శీలం సౌమ్య ని వివాహం చేసుకున్నా అనంతరం స్నేహితుడు చిరంజీవి సలహా మేరకు మరొక ఫ్రెండ్ గోపాల్ రావు సహాయం తో మహబూబాద్ డెవలప్మెంట్ ఆఫీసర్ గౌరిశెట్టి పవన్ కుమార్ దగ్గర జాయిన్ అయ్యి మొదటి సంవత్సర కాలం నుండే బాగా కష్టపడుతూ డెవలప్మెంట్ ఆఫీసర్ సలహాలు సూచనలు పాటిస్తూ ఇద్దరు జాయింట్ కాల్స్ కి వెళ్లి జీవిత బీమా ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి అవగాహన కార్యక్రమాలు చేపడుతూ హైదరాబాద్ మరియు ఖమ్మం జిల్లా కృష్ణాజిల్లా పరిసర ప్రాంతాల్లో పర్యటించి తక్కువ తక్కువ టైంలో అత్యధిక ప్రీమియం తీసుకొచ్చి రికార్డు నమోదు చేయగా ఖమ్మం బ్రాంచ్ లో మొదటి పదిమందిలో ఒకరుగా మూడవ సంవత్సరంలోనే ఎం డి ఆర్ టి ని సాధించారు.ఇంత తక్కువ టైంలో ఎం డి ఆర్ టి సాధించడం కేవలం




ప్రవీణ్ కుమార్ రెడ్డి కే సాధ్యమైంది. ఆ తర్వాత కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో జాయిన్ అయ్యి హెల్త్ ఇన్సూరెన్స్ ఆవశ్యకతను ప్రతి ఒక్కరికి తెలియజేసి కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ లో కూడా అత్యధిక ప్రీమియంను తీసుకువచ్చి రికార్డు నమోదు చేశారు అని తెలియజేశారు.అంతేకాకుండా మరి ఎన్నో సాంఘిక కార్యక్రమాలు పిల్లల పుట్టినరోజు వేడుకలు అనాధ శరణాలయంలో చేయడం ప్రతినెల ఏదో ఒక కార్యక్రమం తో పెళ్లి రోజు ,పుట్టినరోజు పండగలు పేరు తో అన్నదానాలు చేయడం అనాధ పిల్లలకు బట్టలు పంచిపెట్టడం మరెన్నో సాంఘిక కార్యక్రమాలు కూడా చేస్తున్నారు అని కరాటే వేణు కొనిఆడారు ఈ కార్యక్రమంలో కరాటే వేణు,నలబోలు జనార్ధన్ రెడ్డి ,నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, నలబోలు సైదిరెడ్డి,నలబోలు అశోక్ రెడ్డి బీరెల్లి జానకి రెడ్డి మేడ నరేష్ రెడ్డి బద్దం నవీన్ రెడ్డి సోలిపురం దుర్గారెడ్డి తిప్పి రెడ్డి శ్యామ్ నరసింహ రెడ్డి, తిప్పిరెడ్డి సందీప్ రెడ్డి కందాల ప్రవీణ్ రెడ్డి యరమల సాయికిరణ్ రెడ్డి మరికొందరు పాల్గొన్నారు.

# సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి



**- కాంగ్రెస్ కార్యకర్తలకు బి. సి. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పిలుపు**

తెలంగాణ పత్రిక,హైదరాబాద్ జూన్ 9: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మన్ననలు పొందాలని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నా, మనం చేసిన మంచి పనులను చెప్పుకోవడంలో తప్పు లేదని అలా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు తీసుకోవాలని కోరారు. పార్టీ పదవులు నామినేటెడ్ పోస్టులను, పార్టీ పట్ల అంకితభావం చిత్తశుద్ధితో పనిచేసే వారికి భవిష్యత్తులో ఖచ్చితంగా గుర్తింపు గౌరవం దక్కుతుందని భరోసా ఇచ్చారు. త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ పటిష్టతకు ఇప్పటినుండే క్షేత్రస్థాయిలో దిగాలని కోరారు.

# మరో రెండు నెలలులో నామినేటెడ్ సభ్యురాలు పదవి ఉంటుందా...!! ఊడుతుందా...!





**- సీనియర్లు ఈ పదవి పనికి రారా..?**
**- బ్రోకర్లకు,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కేనా....!!**
**- పైరవీకారుల మాటలుకు బిజెపి అధిష్టానవర్గం లో చెల్లబాటు ..!!**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/జూన్ 09 తెలంగాణ పత్రిక : జెండా మోసిన నాయకులను కాదని పార్టీలు మారొచ్చిన నాయకులని అందలం ఎక్కిస్తున్నారని కంటోన్మెంట్ బిజెపి సీనియర్ నాయకులు పోతున్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గం లోఎన్నోసంవత్సరాలుగా బిజెపి సీనియర్ నాయకులు పార్టీ కోసం కష్టపడుతూ పార్టీనీ అంటిపెట్టుకొని ఉన్నారు..ఈ క్రమంలో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ పదవి సీనియర్ నాయకులుకు, కష్టపడ్డా కార్యకర్తలకు కూడా అవకాశం కల్పించాలని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను సీనియర్ నాయకులు కోరుతున్నారు.మరో రెండు నెలలు లోనామినేటెడ్ సభ్యురాలు పదవి మార్పు జరిగే అవకాశ ముందని స్వయంగా మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ గతంలో చెప్పినట్లుగా అంతర్గతంగా చర్చించుకున్నట్టు సమాచారం.. గతంలో ఈ పదవి మూడేళ్ల పాటు వలస బీజేపీకి చెందిన రామకృష్ణ కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడిగా కొనసాగారు.మూడు నెలల క్రితం రామకృష్ణ స్థానంలో మరో వలస నేత బానుక నర్మదకు ఎంపీ ఈటల రాజేందర్ అవకాశం కల్పించారు.ఈ ఇద్దరు వలసనేతలు కావడం విశేషం,కొన్నేళ్ల గా ఆ ఇద్దరూ బీజేపీలో కొనసాగుతున్నారు.కంటోన్మెంట్ నియోజక వర్గంలో బిజెపి పార్టీకి తిరుగులేని శక్తిగా ఎదిగింది ఇందు కోసం పనిచేసిన సీనియర్ నాయకులు ధనుంజయ చారి,రాయల్ కుమార్,జేవీ నర్సింగ్ రావు,టోపీ శంకర్, విజయానంద్ లాంటి సీనియర్ నాయకులు ఈ పదవి కోసం ఎదురు చూస్తున్నారని తెలుస్తుంది..బి.ఎన్.శ్రీనివాస్ వంటి వారికి ఇస్తే ఇబ్బందులు ఎదుర్కొన వలసిందే అన్ని అధ్యక్షులకు సంకేత్కాలు ఇస్తున్నారు..ఏది ఏమైనా బిజెపిలో ఆధిపత్య పోరు, ఎక్కువ అవడం తో మార్పు కోరుకుంటున్నారు. గత ఎలక్షన్ లో బ్రోకర్లు,రియల్ఎస్టేట్ వ్యాపారులు,పైరవీకారుల మాటలుకు బిజెపి అధిష్టానవర్గంలో చెల్లబాటు అయిన పిదప ఓ వలస వచ్చిన వార్డ్ సభ్యుడు కూడా కానీ నాయకుడికి రాత్రికి రాత్రి కంటోన్మెంట్ బిజెపి ఎమ్మెల్యే సీటు ఇచ్చిఘనత బిజెపి ఇదే కదా..!! అన్ని పార్టీ సీనియర్ నాయకులు కొందరిని దూరం చేసుకున్న మాట వాస్తవం కాదా.? అన్ని స్థానిక సీనియర్లు ప్రశ్నిస్తున్నారు..ఈ సారీ అయినా సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవీ అవకాశం మా ఎంపీ ఈటల రాజేందర్ కల్పించాలని బిజెపి నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు...

# అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

**- ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- మొత్తం 134 దరఖాస్తుల రాక**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూన్ 09 ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ శాఖకు 51, హౌసింగ్ 32, ఏడీ ఎస్ఎల్ ఏ, డీఈఓ కు 7 చొప్పున, డిఆర్డీఓకు 6, జిల్లా సంక్షేమ అధికారి 5, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఉపాధి కల్పన శాఖకు మూడు చొప్పున, సిరిసిల్ల మున్సిపల్, ఎంపీడీఓ బోయినపల్లి కి రెండు చొప్పున ఎస్పీ, ఎస్డీసీ, నీటి పారుదల శాఖ, సెస్, ఎక్సైజ్ శాఖ, మిషన్ భగీరథ,



ఎల్డీఎం, ఏడీ హ్యాండ్ లూమ్స్, సీపీఓ కి ఒకటి చొప్పున దరఖాస్తులు మొత్తం 134 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణిలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పురస్కారం అందుకున్న సందర్భంగా అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్

సంగారెడ్డి కాంసెన్సీ ( న్యూస్ తెలంగాణ దినపత్రిక) జూన్ 9జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు, హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి గ్రీన్ ఛాంపియన్ పురస్కారం 2025ను అందుకున్న సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నిజాంపూర్ (కె)ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ను మరియు జిల్లా,మండల స్థాయి అధికారులను జిల్లా కలెక్టర్ క్రాంతి.వల్లూరు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నిజాంపూర్ (కె )పాఠశాలలో 2024- 2025 విద్యా సంవత్సరంలో నిర్వహించిన కార్యక్రమాలను సంబంధించిన పాఠశాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సెక్టోరియల్ అధికారి వెంకటేశం, అకాడమిక్ మానటరింగ్ ఆఫీసర్



బాలయ్య,జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి మండల విద్యాధికారి శంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మొదలగువారు పాల్గొన్నారు

# రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్



**- బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్...**

కోటగిరి తెలంగాణ పత్రిక జూన్ 9కోటగిరి మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు వేముల నవీన్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్లో రైతు డిక్లరేషన్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా రైతులకు అమలు చేస్తానన్న హామీలు ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా ఎకరాకు 7500, భూమిలేని ఉపాధి హామీ కూలీలకు 12,000,కౌలు రైతులకు రైతు భరోసా సన్న వడ్లకు బోనస్ ఇస్తానని కాంగ్రెస్ పార్టీ చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రచారంలో హామీలు ఒక్క హామీ నెరవేర్చకుండా రైతులను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పి బకాయి ఉన్నటువంటి రైతు భరోసా బోనస్ డబ్బులు రుణమాఫీ భూమి లేని రైతులకు 12 వేల రూపాయలు వెంటనే రైతు ఖాతాలలో జమ చేయాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ హామీలు నెరవేర్చకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హామీలలో విఫలమైనటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని కోటగిరి మండల అధ్యక్షుడు వేముల నవీన్ డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో ఈ హామీలు నెరవేర్చకపోతే ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి విలాస్ శ్యామ్ మామిడి శ్రీనివాస్ జగదీష్ సీనియర్ నాయకులు హావగిర్ రావు దేశాయ్ మహిళా నాయకురాలు శ్యామల రాజు మామిడి సాయి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# డాక్టర్ గోపీనాథ్‌కు దాసరి శ్రీనివాస్ శుభాకాంక్షలు

**- భావి జీవితం బడుగులకు ఉపయోగ పడాలని ఆకాంక్ష**

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జూన్ 9)ఖమ్మం : ఉద్యమ నేత, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్ కు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖమ్మంలో రిటైర్డ్ అగ్రికల్చర్ ఏడి ఫిరంగి రాందాస్, బిఎస్ఎన్ఎల్ డీలర్ శేఖర్, బహుజన సంఘాల నాయకులు సుతారి లక్ష్మణ్, కే నాగేశ్వర రావుతో కలిసి డాక్టర్ గోపీనాథ్ ను కలిసిన శ్రీనివాస్, పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన భావి జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని,



బడుగు బలహీన వర్గాలకు మరింత ఉపయోగ పడాలని శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఎస్ టి యు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

సంగారెడ్డి జూన్ 9 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 79 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఎస్టియు భవన్లో ఆ సంఘం పథకావిష్కరణ జిల్లా అధ్యక్షులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజాం ప్రభుత్వంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి మగ్గం మొహిదొద్దీన్ 1947లో ఏర్పాటు చేసిన సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్ అని తెలిపారు. రాష్ట్రంలో తొలి సంఘమంటే ఎస్ టి యు సంఘమని తర్వాత అర్చన సంఘాలన్నీ నామ మాత్రమేనని ఆయన తెలపడం జరిగినది. 79 సంవత్సరాల నుంచి నడుస్తున్నటువంటి ఆ యొక్క సంఘం మరియు ఆ యొక్క టీచర్లు ఎంతమంది పిల్లలకు చదువు చెప్పి ఉంటారని విషయాన్ని గుర్తు చేశారు. ఆ యొక్క టీచర్స్ చెప్పినటువంటి పిల్లలు కలెక్టర్లు మరియు ఇంజనీర్లుగా మరియు




లాయర్లుగా ప్రొఫెసర్ గా మారారని అలాంటప్పుడు ఈ యొక్క సంఘం గట్టిదేనని మన స్వతంత్రం వచ్చినప్పుడు నుంచి ఉన్నటువంటి సంఘమని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ యొక్క సంఘానికి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కు అనుకూలంగా ఉండాలని ఆయన తెలిపారు.

## ప్రజల సొమ్ము నిలువు దోపిడి చేస్తున్న
# మీ..సేవ సెంటర్లు..?

- సర్టిఫికెట్ అప్లై చేస్తే చూపించే రేట్ ఒకటి.. తీసుకునే రేట్ మరొకటి..?!
- పైగా మాకు ఏమి మిగుల్తది అనే హుకుం..!
- ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారుల కంటికి మాత్రం ఏది కనబడదు!




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,జూన్ 9 (తెలంగాణ పత్రిక):** పెద్దపల్లి జిల్లా పరిధిలో గల మండలాల్లో మీ సేవసెంటర్లు అక్రమ వసూలకు అడ్డగా మారినవి, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాలు అవినీతి అక్రమాలకు వేదికగా మారాయి. మీసేవ కేంద్రాల్లో అవినీతి జరుగుతుందని తెలిసినా సంబంధిత రెవెన్యూ అధికారులు ఆ మీసేవ సెంటర్ల వైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో మీ సేవ నిర్వాహకులు వారికి ఇష్టం వచ్చినట్లు దండుకోవడం,అదనంగా అక్రమ వసూలు చేయడం అలవాటుగా మారింది. ప్రభుత్వ పథకాలు వచ్చాయంటే అర్హత ఉన్నప్రతి ఒక్కరు మీ సేవలోనే అప్లై చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయిస్తుంది దీనితో మీసేవ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. కానీ మీ సేవ కేంద్రాలను కనీసం ఆకస్మిక తనిఖీ చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మీసేవ నిర్వాహకులు బరితెగించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న. కొన్నిమీసేవ సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీసేవ సెంటర్లకు కూత వేటు దూరంలో ఉన్న ఎమ్మార్వో కార్యాలయం ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదని అక్కడ జరిగే అక్రమ వసూళ్లను అడ్డుకట్ట వేయడం లేదని జిల్లా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ప్రభుత్వ సర్వీసులను పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాలు అవినీతి అక్రమాలకు నిలయంగా మారాయి. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా నేరుగా తమకు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకునేందుకు ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయంలో అవినీతిని అరికట్టేందుకు ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాలు మరింత అవినీతి కూపంగా మారాయి.

ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు ధరను మీ సేవ కేంద్ర నిర్వాహకులు వసూలు చేస్తూ ప్రజలను లూటీ చేస్తున్నారు. ఇది చాలదన్నట్లు జిరాక్స్ లు,స్కానింగ్ ల పేరుతో అందినకాడికి దోచుకుంటున్నారు. మరోవైపు పనిపై వచ్చిన ప్రజలు మీసేవా కేంద్రాల్లో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

మీ సేవలో ఇతర సర్వీసులు కూడా ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే రెట్టింపు ధరను నిర్వాహకులు వసూలు చేస్తున్నారు. అధికారులు పట్టించు కొక పోవడం వల్లే వారు ఇష్టం వచ్చినట్లు వసూల్ చేస్తున్నారని ఆరోపణలున్నాయి. ఇకనైనా జిల్లా సంబంధిత అధికారులు మీసేవ సెంటర్లను తనిఖీ నిర్వహించి అర్జీదారుల కు అదనపు చార్జీలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## రైతు భరోసా నిధుల
# విడుదలలో జాప్యం..

## నిధుల జాప్యం వల్ల రైతుల్లో అసంతృప్తి..!



**తెలంగాణ పత్రిక స్టేట్ బ్యూరో:** తెలంగాణలో అట్టహాసంగా ప్రారంభించిన పథకం రైతు భరోసా ఈ పథకం కింద నాలుగు ఎకరాలకు పైబడి భూమి కలిగిన రైతుల కు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రభుత్వం చెప్పి నప్పటికీ నిధుల విడుదలలో జాప్యం కొనసాగుతోంది. మూడు ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు సహాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటి కీ,చాలా మంది రైతులు ఈ పథకం యొక్క ప్రయోజనాలను ఇంకా పొందలేదని సమాచారం. ఈ ఆలస్యం వల్ల రైతులు నిరాశతో ఉన్నారు.

### నిధుల జాప్యం వల్ల రైతుల్లో అసంతృప్తి...


రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ. 12,000 ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే,ఈ నిధుల విడుదలలో జాప్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా నాలుగు ఎకరాలకు పైబడి భూమి కలిగిన రైతులకు ఇప్పటి వరకు ఎలాంటి సహాయం అందలేదు. జనవరి 26, 2025న పథకాన్ని ప్రారంభించినప్పటి నుండి, ప్రభుత్వం రూ. 5,057 కోట్లను 57 లక్షల మంది రైతులకు, ముఖ్యంగా నాలుగు ఎకరాల లోపు భూమి కలిగిన వారికి పంపిణీ చేసినట్లు పేర్కొంది.



అయి నప్పటికీ,సుమారు 13 లక్షల మంది రైతులకు, ముఖ్యంగా నాలుగు ఎకరాలకు పైబడి భూమి ఉన్నవారికి, రూ. 4,000 కోట్ల నిధులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక సంక్షోభం కారణంగా నిధులను చిన్న చిన్న వాయిదాల్లో విడుదల చేస్తున్నామ ని అధికారులు తెలిపారు. ఈ ఆలస్యం యాసంగి (రబీ) సీజన్ పంటలు సిద్ధమవుతున్న రైతులకు మరింత ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తోంది. ప్రభుత్వం మార్చి 31, 2025 నాటికి అందరికీ నిధులు అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఈ హామీ నెరవేరకపోవడంతో రైతులు నిరాశతో ఎదురుచూస్తున్నారు.

## పాంక్రియాటిక్ క్యాన్సర్‌కు ముక్కుతాడు

### ముక్కునుంచి ఔషధం అందించే విధానం అభివృద్ధి



హ్యూస్టన్: ప్రాణాంతక పాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సకు అమెరికాలోని రైస్ యూనివర్సిటీ పరిశోధకులు కొత్త విధానాన్ని అభివృద్ధి చేశారు. పాంక్రియాటిక్(క్లోమ (గ్రంధి) క్యాన్సర్ కణతులు చిన్న పేగు వంటి కీలకమైన అవయవాలకు సమీపంలో ఏర్పడతాయి. దీంతో అధిక డోస్‌తో రేడియేషన్ థెరపీ చేయడం వల్ల తీవ్రమైన జీర్ణకోశ సంబంధ సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. క్యాన్సర్ కణతుల సమీపంలోని ఆరోగ్యకర కణజాలానికి నష్టం కలుగుతుంది. అయితే, ఆమైఫోస్టిన్ అనే ఔషధం రేడియేషన్ థెరపీ చేస్తున్నప్పుడు ఆరోగ్యకర కణజాలానికి రక్షణనిస్తుంది. ఇప్పటివరకు సిరల ద్వారా ఇచ్చే ఈ ఔషధం వల్ల సైడ్ ఎఫెక్ట్స్ అధికంగా ఉంటున్నందున ఎక్కువగా వినియోగించడం లేదు. నోటి నుంచి ఈ ఔషధాన్ని ఇస్తే కడుపులోని ఆమ్లాలు దాని ప్రభావాన్ని తగ్గించేస్తాయి. దీంతో రైస్ యూనివర్సిటీ పరిశోధకులు ఈ ఔషధాన్ని ముక్కు నుంచి ఇచ్చే పద్ధతిని తయారు చేశారు. ఒక ట్యూబ్ ద్వారా నేరుగా ముక్కు నుంచి జీర్ణ వాహిక పై భాగానికి అందించవచ్చని వీరు చెప్తున్నారు. తద్వారా రేడియేషన్ థెరపీ సమయంలో ఆరోగ్యకర కణజాలానికి కలిగే నష్టాన్ని నివారించవచ్చని తెలిపారు. ఈ పద్ధతిని ఎలుకలపై ప్రయోగించగా సత్ఫలితాలు వచ్చాయని చెప్పారు.

# రైతన్నకు ప్రభుత్వ చేయూత తప్పనిసరి...



న్యూఢిల్లీ: వ్యాపార, పారిశ్రామిక రంగాలు ఎంతలా విస్తరిస్తున్నా ఇప్పటికీ భారత్.. వ్యవసాయ ప్రధాన ఆధారిత దేశమేనని తాజా ఆర్థిక సర్వే చెప్పకనే చెప్పింది. కేంద్రం, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని చిన్నచూపు చూస్తున్న నేపథ్యంలో వ్యవసాయ రంగం వృద్ధే.. దేశఆర్థిక లక్ష్యాల సాధనకు కీలకమని కుండ బద్దలు కొట్టింది. ఇంకా చెప్పాలంటే అధికారం కోసం రైతులకు ఎడాపెడా హామీలిచ్చి మోసం చేయడం.. దేశ వృద్ధిరేటును పరోక్షంగా అడ్డుకున్నట్టేనన్న సంకేతాలను ఈ సర్వే ఇవ్వడం గమనార్హం. వచ్చే ఆర్థిక సంవత్సరా నికి (2025-26)గాను పార్లమెంట్‌లో శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్న క్రమంలో ఆర్థిక సర్వే విడుదలైంది.

ముఖ్య ఆర్థిక సలహాదారు వీ అనంత నాగేశ్వరన్ నేతృత్వంలోని బృందం రూపొందించిన ఈ సర్వేను లోక్‌సభలో మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఇక ఇందులో భారతీయ వ్యవసాయ రంగంలో ఆశించిన స్థాయిలో ఉత్పాదకత ఉండటం లేదన్న ఆందోళన వ్యక్తమైంది. ప్రస్తుతం దేశంలో తృణధాన్యాల ఉత్పత్తి ఎక్కువగానే జరుగుతున్నా.. ఇతర దేశాలతో పోల్చితే మాత్రం పంట దిగుబడులు తక్కువేనన్నది. పెరుగుతున్న ఆహార అవసరాల దృష్ట్యా వ్యవసాయ రంగంలో ఉత్పాదకత మరింత మెరుగుపడాల్సి ఉన్నట్టు ఈ సందర్భంగా సర్వే అభిప్రాయపడింది.

**మద్దతు ధరలు ఉండాల్సిందే:** రైతుల కష్టానికి తప్పక లాభం దక్కాల్సిందేనన్న ఆర్థిక సర్వే.. వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర ఉండాల్సిందేనని చెప్పింది. అంతేగాక రైతులకు బ్యాంకింగ్, ఇతర సంస్థాగత రుణ సదుపాయాలను కల్పించాలన్నది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర కార్యకలాపాల దిశగా అత్యధికులు అడుగులు వేస్తున్నారన్న సర్వే.. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే దీనికి పరిష్కారంగా పేర్కొన్నది. అప్పుడే అంతా మళ్లీ వ్యవసాయంలోకి దిగుతారన్నది. ఉత్పాదకత పెరగడానికి ఇది చాలా ముఖ్యమని కూడా నొక్కిచెప్పింది. దేశ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దాదాపు ఐదోవంతు వృద్ధిరేటు ఇక్కడి నుంచే వస్తున్నది మరి.

**ద్రవ్యోల్బణంపై..:** ఆహార ద్రవ్యోల్బణం.. కూరగాయలు, పప్పుధాన్యాల అధిక ధరలతోనే చోటుచేసుకుంటున్నదని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. ముఖ్యంగా టమాట, ఉల్లి ధరలు పెరిగిపోయాయని, గత కొన్నేండ్లలో ఉల్లి ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గ సరఫరా లేదని, దాంతో ధరలు ఎగబాకాయని పేర్కొన్నది. ఇక అననుకూల వాతావరణ పరిస్థితులు ఆహార ద్రవ్యోల్బణాన్ని ఎగదోస్తున్నాయన్న సర్వే.. ఇప్పటికీ దేశంలో అత్యధిక విస్తీర్ణంలో సాగు భూములు వర్షాధారంగా ఉండటమే దీనంతటికి కారణమని పేర్కొనడం గమనార్హం. తద్వారా సాగు నీటి ప్రాజెక్టులకు అటు కేంద్ర,

ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యతనివ్వడం లేదని వాపోయినైట్టెంది. ఇక పంట దిగుబడులు వచ్చినా.. వాటిని మార్కెట్‌కు తరలించడం, నిల్వ చేయడం వంటి వ్యవస్థలు బలహీనంగా ఉన్నాయని, ఇవి కూడా ధరల పెరుగుదలకు దారితీస్తున్నాయంటూ ప్రభుత్వ అసమర్థతను ఎండగట్టింది.

***ప్రత్యామ్నాయ పంటలు:***

కందిపప్పు, ఉల్లి, టమాట సాగు పెరగాలన్న సర్వే.. ఒకే రకం పంటలు కాకుండా రకరకాల పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ క్రమంలోనే ఉద్యానవన పంటల సాగు పెరగాల న్నది.

అలాగే పశు సంపద పెరగాలని, మత్స్య, కోళ్ల పెంపకాలకు పెద్దపీట వేయాలని కూడా చెప్పింది. మొత్తానికి ద్రవ్యోల్బణం విజృంభణ, దేశ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రతికూల ప్రభావం నడుమ సర్వేలో వ్యవసాయ రంగం బలోపేతానికి పేర్కొన్న సూచనలు ఇప్పుడు మిక్కిలి ప్రాధాన్యాన్నే సంతరించుకుంటున్నాయి.

ఎగబాకు తున్న ఆహార ద్రవ్యోల్బణం.. రిటైల్, హోల్‌సేల్ ద్రవ్యోల్బణాలనూ పైపైకి తీసుకెళ్తోంది. ఈ పరిణామం రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్ల కోతలకు అడ్డం పడుతున్నది. అధిక వడ్డీరేట్లతో ఆటో, నిర్మాణ దాని అనుబంధ రంగాల ప్రగతి దెబ్బ తింటుండగా.. యావత్తు ఆర్థిక వ్యవస్థే మసకబారిపోతున్నది.

# ఎఐతో దేశ శ్రామిక శక్తికి 'ముప్పు': ఆర్థిక సర్వే..!

న్యూఢిల్లీ:తక్కువస్థాయి నైపుణ్యం, తక్కువ స్థాయిసమర్థతతో కూడిన భారత శ్రామిక శక్తికి కృత్రిమ మేధస్సు (ఎఐ) హాని కలిగిస్తుందని 2024-25 ఆర్థిక సర్వే వాదించింది. బలమైన సంస్థల ఏర్పాటు కు పిలుపునిచ్చింది. కార్మికులను మధ్యస్థ-ఉన్నతస్థాయి ఉద్యోగాల్లో నియమించడానికి వీలుగా బలమైన సంస్థలను రూపొందించాలని పిలుపునిచ్చింది. తద్వారా ఎఐ కార్మికుల స్థానాలను భర్తీ చేయ డానికి బదులు వారి సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు అవ కాశం కల్పిస్తున్నదని పేర్కొంది. కార్మికులపై ఎఐ ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అధికంగా ఉన్నప్ప టికీ.. తక్కువ తలసరి ఆదాయం,ప్రమాణాల కారణంగా భారతదేశంలో ఈ సమస్య అధికంగా ఉంటుందని ఆర్థిక సర్వే పేర్కొంది. దీంతో "నిర్వాహక సంస్థలు" అనే ప్రతిపాదనను సర్వే ప్రతిపాదించింది. అన్నిరంగాల్లో కోతలను నివారిస్తుందని, తద్వారా శ్రామిక శక్తికి ఎదురయ్యే అవకాశాలను, బెదిరింపులు రెండింటినీ గుర్తించ డానికి అవకాశం కలుగుతుందని పేర్కొంది. ఆవిష్కరణలకు పెద్ద పీట వేస్తూ ప్రజాసంక్షేమాన్ని సమతుల్యం చేసే విధానాన్ని రూపొందించేందుకు నిర్వాహక సంస్థలు బాధ్యత వహించాలని సర్వే సూచించింది. నిర్వాహక సంస్థలు ఆవిష్కరణల పై పరిమితులు విధించడం, సాంకేతికత కోసం సంకుచిత విధానా నునిర్దేశించడం సరికాదని స్పష్టం చేసింది. అయితే ప్రభుత్వయంత్రాంగం అవకాశం వచ్చినపుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు సంబంధించి కొంత జ్ఞానాన్ని ప్రదర్శించాలని పేర్కొంది. దీంతో సాంకేతిక పరంగా ఎదురయ్యే ప్రతికూలతలను తగ్గిం చవచ్చని తెలిపింది. ఎఐ వినియోగం సామాజిక విలువలకు అనుగు ణంగాఉండేలా, జవాబుదారీ తనం, పారదర్శకతతో కూడిన ఆవి ష్కరణలను సమతుల్యం చేసేలా రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌లను పున: సమీక్షించడం, సవరించడం అవసరమని సర్వే తెలిపింది. 13వ అధ్యాయంలో 'ఎఐ యుగంలో శ్రామిక శక్తి : సంక్షోభం లేదా ఉత్ప్రేరకం' అనే శీర్షికతో కార్పొరేట్ రంగం సామాజిక బాధ్యతను అధికస్థాయిలో చూపాలని పేర్కొంది. ఒకవేళ కంపెనీలు ఎఐ సాంకేతికతను ఎక్కువకాలం పాటుఅభివృద్ధి చేయకపోతే, సమర్థవంతంగా నిర్వహించకపోతే, విధాన పరమైన జోక్యం కోసం డి మాండ్, ఆర్థిక వనరులపై డిమాండ్ ఎదుర్కోవాల్సి వుంటుందని సర్వే పేర్కొంది. పరిశ్రమలు-విద్యాభాగస్వామ్యాల భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ తప్పనిసరి అని, నిరంతరం నైపుణ్యాభివృద్ధికి, ప్రపంచ వ్యాప్తంగా పోటీతత్వ శ్రామిక శక్తిని సృష్టించేందుకు అనువైన శిక్షణా నమూనాలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించింది. నైపుణ్యా భివృద్ధి సాధించడానికి కీలక రంగాల శ్రద్ధ, జోక్యం అవసరమని తెలిపింది. ప్రతి సాంకేతిక విప్లవం అతిపెద్ద రంగాల్లోని శ్రామిక శక్తిని తొలగించడంతో పాటు ఆర్థిక అసమానతకు దారితీసిందని వాదిస్తూ.. ఇటువంటి పరిస్థితి ప్రమాదకర స్థాయిలో నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్న భారతదేశానికి ప్రమాదకరమని సర్వే పేర్కొంది. 2023-24 సర్వేలో పేర్కొన్నట్లు పెరుగుతున్న శ్రామిక శక్తికి అనుగుణంగా భారత్ 2030 నాటికి వ్యవసాయేతర రంగంలో ఏడాదికి సగటున 78.5 లక్షల ఉద్యోగాలను సృష్టించా ల్సి ఉంటుంది. భారత్ ప్రధానంగా సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ ఐటిలోగణనీయమైన వాటాను కలిగి ఉంది. అలాగే తక్కువ విలువ కలిగిన సేవల్లో శ్రామిక శక్తి ఉంది. ఇటువంటి ఉద్యోగాలు యాంత్రీకరణకు గురవుతాయి. ఖర్చులను తగ్గించుకునే క్రమంలో సంస్థలు శ్రామిక శక్తిని తొలగించే అవకాశం ఉంటుందని పేర్కొంది. భారతదేశం వినిమయ శక్తిపైన ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ. కార్మికులను తొలగిస్తే వినిమయ శక్తి పడిపోయి ఆర్థికపరమైన చిక్కులను ఎదుర్కొంటుంది. ఇటువంటి అధ్వాన్నమైన విధానాలు కార్యరూపం దాలిస్తే దేశ ఆర్థిక వృద్ధి తిరోగమనంలోకి జారిపోతుం దని సర్వే హెచ్చరించింది. దేశ సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ యు వత, జనాభాతో కలిసి అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ప్రయోజనా లను సక్రమంగా అమలు చేస్తేనే ఫలితాలు సమర్థవం గా ఉంటాయని సర్వే సూచించింది. 2025-26 ఆర్థిక సంవత్సరా నికి గాను జిడిపి వృద్ధిరేటు 6.3-6.8 మధ్యఉంటుం దని ఆర్థిక సర్వే అంచనా వేసింది. పార్లమెంటులో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దేశీయ ఆర్థిక పెట్టుబడులు, క్షీణిస్తున్న నిరుద్యోగం రేటు, స్థిరమైన ద్రవ్యోల్బణం, వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి మరిన్ని సంస్కరణలను తీసుకురావాలని సర్వే పేర్కొంది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## చిన్నారుల శారీ ఫంక్షన్ కు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట జూన్ 09 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వ ఉపాధ్యాయులు అనంతుల శుష్మ –శ్రీధర్ గౌడ్ ల కూతుర్లు చార్విత గౌడ్, హనీష గౌడ్, కుమారుడు ఈషాన్ ఆర్య గౌడ్ దోతి ఫంక్షన్ మన వేదిక బంకెట్ హాల్ లో జరిగింది. ఈ ఫంక్షన్ కు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకు దెబ్బ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్, పెరుమాండ్ల మల్లికార్జున్ గౌడ్, అనంతుల కనక సమ్మయ్య గౌడ్, పబ్బు సాంబయ్య గౌడ్, మట్టేవాడ ఎస్ఐ. దుంపటి సాంబయ్య, మాజీ సర్పంచ్ అనంతుల సదయ్య గౌడ్, పబ్బు చంద్ర శేఖర్ గౌడ్, గుంటూరు జీఎంసీ. ఆర్థోపెడిక్ డాక్టర్ అజయ్ కుమార్ గౌడ్, బత్తిని శంకర్ లింగం గౌడ్, అనంతుల విజయ్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, కిషోర్ గౌడ్, ప్రదీప్ గౌడ్, తరుణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీటౌన్ సిఐ శివప్రసాద్ ను అభినందించిన. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



కొత్తగూడెం ఆర్ సి జూన్ 9 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:–జూన్ 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి. చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ని ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ అవార్డును దక్కించుకోవడం జరిగింది.పోలీస్ శాఖలో క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేసే అధికారులు,సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు,గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై అర్జీల స్వీకరణ కార్యక్రమం



ఊరుకొండ జూన్ 09(తెలంగాణ పత్రిక) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాహసిల్దార్ యూసుబ్ అలీ అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండపేట, రేవల్లి గ్రామలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు తాహసిల్దార్ యూసుబ్ అలీ, ఉప తహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాహసీల్దార్ యూసుబ్ అలీ మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు పట్ట పుస్తకాలలో పేరు మార్పుడి, డిజిటల్ సంతకం, సర్వే నెంబర్ల మిస్సింగ్,ఇతరతర సమస్యలపై రైతులకు వివరిస్తూ రైతుల నుండి పలు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు రాఘవేందర్,నరేష్,రెవిన్యూ సిబ్బంది, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు చేరుకుంటున్న దుస్తులు

నంగునూరు, జూన్ 9 (తెలంగాణ పత్రిక) :ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేసేందుకు అవసరమైన దుస్తులు పాఠశాలకు చేరుకుంటున్నాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో నెల కిందటే నోటు పుస్తకాలు, పక్షం రోజుల కిందట పాఠ్యపుస్తకాలు ఆయా పాఠశాలలకు చేరుకున్నాయి. విద్యార్థులకు అవసరమైన యూనిఫారాలు కుట్టించేందుకు బట్ట కూడా నెలన్నర కిందటనే బట్టలు కుట్టే వారికి అందించారు. పాఠశాల పునః ప్రారంభం రోజే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు దుస్తులు ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం వీటిని స్థానిక దర్జీలతో కుట్టించింది. ఇందుకోసం ఏప్రిల్ నెల ఆఖరిలో అవసరమైన బట్టను పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా దుస్తులను కుట్టే ఏజెన్సీలకు అందించింది. డ్రెస్ ల కోసం బట్టలను తీసుకున్న ఏజెన్సీలు విద్యార్థుల కొలతలను తీసుకుని వేసవి సెలవులలో దుస్తులను తయారు చేశాయి. ఈ మేరకు మండలంలోని నర్మెట ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కుట్టిన దుస్తులను సోమవారం పాఠశాలకు అందజేశారు. కట్టించిన దుస్తులను ఐకేపీ ఏపీఎం మహిపాల్, సీసీ పంగ లింగం, నర్మెట్ట గ్రామ సీఏలు భాగ్య, మౌనిక, ఏఏపీసీ లింగంపల్లి రజిత కుమార్, స్వయం సహాయక బృందం సభ్యులు ప్రతిభ, లత తదితరులు ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ కు అందజేశారు. ఈ నెల 12 వ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున కుట్టిన స్కూల్ యూనిఫారాలను ముందస్తుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తాహసీన్ సుల్తానా, అర్షద్, యాదగిరి, దాసరి సునీత, లలితలు పాల్గొన్నారు.



## జాతీయ ఆవార్డుకు తెల్లం మురళి మధు ఎంపిక. హర్షం వ్యక్తం చేసిన హుస్నాబాద్ కళాకారుల బృందం.

హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 9 (తెలంగాణ పత్రిక):రిటైర్డ్ పోస్టు మాస్టర్ సిని గేయ రచయిత, గాయకులు తెల్లం మురళి మధుకు కాంతి కార్ సబీర్ జాతీయ పురస్కారం 2025కు ఎంపికైనట్లు భారతీయ కవి సమ్మేళన జాతీయ అధ్యక్షులు దీలిప్ గణపతి నెవాస్ పాటిల్, అఖిల భారత అంబేద్కర్ సాంస్కృతిక మండలి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మధుకర్ తెలిపారు. భారతదేశంలో 19మందిని ఎంపిక చేసినట్లు తెలుగు రాష్ట్రాల్లో నలుగురికి చోటు దక్కిందని జూన్ 11న కాంతికారి సంత కబీర్ 627 జయంతి సందర్భంగా నాగ్ పూర్ లో జరిగే జాతీయ మెగాఫిసియల్ కార్యక్రమానికి బుద్దిస్టు దేశమైన నేపాల్ కు చెందిన ఆరోగ్య శాఖ మంత్రి శత్రుఘన్ ప్రసాద్ సింగ్ చేతుల మీదుగా మురళీ మధు అవార్డు అందుకుంటున్నా సందర్భంగా హుస్నాబాద్ కు చెందినప్రముఖ టివి రెడియో జానపద గాయకులు గడిపె మల్లేశ్,సినియర్ కళాకారులు వరుకోలు కళా చందర్,పిట్టల తిరుపతి,గజ్జెల కనకయ్య,నన్నే అజయ్ కుమార్,తిప్పర్తి శ్రీనివాసులు,డాక్టర్ తైదల అంజయ్య,జాల ఆగయ్య, దేవర కనకయ్య,శ్రీదాస్యం లక్ష్మయ్య,పార్నంది రవిందర్, డాక్టర్ పోన్నాల బాలయ్య, నాధమునుల రామారావు, కన్నోజు సంజీవచారి, నారోజు చంద్రమౌళి, వలువోజు జగదీశ్వరాచారి,బత్తులచంద్రమౌళి,మోరే కనుకచంద్ర,



ఎర్రమరాజు దేవరాజు,ఖాత ఎలీషా,బస్వపత్రి లక్ష్మయ్య, కల్లేం లక్ష్మణ్,తాండూరి సురేష్,చిట్టి దేవేందర్ రెడ్డి,తూర్పాటి మహెందర్,కత్తి ద్రాక్షయిని,సత్రంసరిత,పొతారాజు లావణ్య, ముద్దసాని విజయ,జక్కి మంజుల,దుడ్డేల సమ్మయ్య,గొల్లపల్లి వినోద్,బొనగిరి శ్రీకాంత్, గద్ద సంపత్,మంద రవిందర్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## మంత్రి మెప్పుకోసం మాపార్టీ పై విమర్శలా

### - రాజకీయంగా జన్మనిచ్చిన బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటు..- 420హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్..- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య..

చిగురుమామిడి,జూన్ 09(తెలంగాణ పత్రిక):రాజకీయంగా జన్మనిచ్చిన బిఆర్ఎస్ పార్టీని మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ విమర్శించడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మామిడి అంజయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాస్ పథకములో లబ్ధిదారులను గుర్తించడంలో ఎంపీడీవో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపిక చేశారని,దానిపై విచారణ జరపాలని తాము ధర్నా నిర్వహిస్తే మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్ తమ పార్టీలు చిన్నచితిక పార్టీలు అంటూ విమర్శించారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీలో సర్పంచ్ నుండి మండల అధ్యక్షుడిగా,జెడ్పిటిసి గా అన్ని రకాలుగా లబ్ధి పొందిన గీకురు రవీందర్ బిఆర్ఎస్ పార్టీని చిన్నచితికా అంటూ హేళన చేయడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆపార్టీలోకి వెళ్లి పబ్బం గడుపుకునే గీకురు రవీందర్ మంత్రి పొన్నం ప్రభాకర్ మెప్పు పొందేందుకు అర్థరహిత విమర్శలు చేస్తున్నారన్నారు.420హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు.ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాస్ పథకం లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్



చేశారు.ఎంతోమంది రైతులు మృతి చెందారని వారికి రైతు బీమా డబ్బులు చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని,వెంటనే మృతి చెందిన రైతుల కుటుంబాలకు రైతు బీమా అందజేయాలని అంజయ్య డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షులు కత్తుల రమేష్ యాదవ్,బిసి సెల్ అధ్యక్షులు హనుమడ్ల సత్యనారాయణ,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి,మండల ప్రచారకార్యదర్శి బెజ్జంకి రాంబాబు,మాజీ సర్పంచ్ సన్నిల్ల వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి వేణు,దొనపాటి కిష్టారెడ్డి,దామ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## సోలీపూర్ ప్రభుత్వ, గ్రామకంఠ భూములకు రక్షణ కల్పించండి

### - ఎన్ని సార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలి..?- ప్రజావాణి పరిష్కార వేదికేనా..? లేక టైంపాస్ కార్యక్రమమా..?- ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి: గ్రామస్థుల డిమాండ్

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం సోలిపూర్ గ్రామం (ప్రస్తుతం షాద్ నగర్ మున్సిపాలిటీ 5వ వార్డు) శివారులోని ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూములకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు సింగపాగ జంగయ్య, సింగపాగ శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వారు మరోసారి అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో మార్చి 3వ తేదీన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అదే కారణంగా ఈ రోజు మళ్లీ ప్రజావాణిలో అధికారులను కలిసామని పేర్కొన్నారు.సర్వే నంబర్లు 01, 102లో గల ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూములను కొంతమంది ఆక్రమించి గేదెల షెడ్లు, ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని, అలాగే సర్వే నంబర్లు 98, 99, 100, 100/ఆ, 101లో కొత్తగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఈ వెంచర్ నిర్వాహకులు గ్రామంలోని కొన్ని రాజకీయ ఆశ్రయం కలిగిన భూఅక్రమదారులతో కలిసి ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.గత ఏడాది జూలై 4న ఫరూక్‌నగర్ తహసిల్దార్, సర్వేయర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. డిసెంబరులో సర్వేయర్ గ్రామానికి వచ్చి కొన్ని చోట్ల మాత్రమే హద్దురాళ్లు పాతినట్టు, పూర్తి నివేదిక ఇప్పటికీ అందలేదని అన్నారు. సర్వే నంబర్ 102లోని



మాదిగోని కుంట భూమిని హద్దులు ఉన్నా కూడా అక్రమంగా ఆక్రమించారని పేర్కొన్నారు.పలువురు రాజకీయ నాయకులు, పాత సర్పంచ్‌లు, రెవెన్యూలో ఉద్యోగి సహా కీలకులే ఈ అక్రమాలకు మూల కారణమని, వారిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం దారుణమని మండిపడ్డారు.మీ భూములు పట్టా భూములైతే%ా% సర్వేయర్‌పై ఫిర్యాదు చేయడం ఎందుకు? అంటే మీ ఆక్రమణే నిజమని అర్థమవుతోంది” అని జంగయ్య, శ్రీశైలం అన్నారు. ప్రజావాణిలో స్పందన లేకపోతే ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు

## ప్రభుత్వం పాఠశాలల విలీనం మానుకోవాలి



### - డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి

హుజూరాబాద్ జూన్ 09 (తెలంగాణ పత్రిక): జమ్మికుంట మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వేణుమాధవ్ అధ్యక్షతన సెలవు నిబంధనలు మరియు ప్రభుత్వ ఉత్తర్వుల మీద అవగాహనా సదస్సు ఏర్పాటు చేయనైనది. ఈ సదస్సులో పాఠశాల నిర్వహణపై రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి మాట్లాడారు. సెలవు నిబంధనలు మరియు ప్రభుత్వ ఉత్తర్వుల మీద రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి సంపూర్ణ అవగాహన కల్పించారు .

ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను మూసివేత దిశగా ఆలోచనలు చేస్తున్న ప్రభుత్వం అందులో భాగంగానే పాఠశాలలను కుదించాలనే కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది నిరుపేద ఎస్.సి, ఎస్.టి , బలహీన వర్గాలకు చెందిన పిల్లలని వారికి సమానమైన, నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అని అందుకోసం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదుతరగదులతో పాటు ఐదుగురు టీచర్లను నిరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి రాంమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శులు తిరుపతి, చక్రధర్, జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ , ఇల్లందకుంట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంపత్, వేణు మరియు రాగిణి, లహరి అనూష , ప్రవీణ, హరీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యం



నంగునూరు, జూన్ 9 (తెలంగాణ పత్రిక):సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల మాజీ అధ్యక్షుడు ఎం.డి.ఇమ్రాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణలో సామాజిక న్యాయం పాటిస్తూ మంత్రి వర్గ విస్తరణ చేసినందుకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో దళిత వర్గానికి చెందిన వారికి నలుగురికి, బిసి వర్గానికి చెందిన ముగ్గురికి మంత్రి పదవులు కట్టబెట్టడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా కులాల వారిగా జనాభా ప్రాతిపదికన కిత్న ఆద్మీ హై ఉతున రోటీ దేనేక హై అని చెప్పి పదవులు ఇవ్వడం హర్షణీయమని చెప్పారు. మంత్రి వర్గ విస్తరణతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రుజువైందన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నియోజకవర్గం జూన్ 09 (తెలంగాణపత్రిక) సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట 2025 కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలలో ఎంతో ఉన్నతమైన విద్యార్హతలు, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లల సర్వే నిర్వహించడంతోపాటు, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలపై తల్లిదండ్రులకు వివరించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, రాగి జావా, యూనిఫార్మ్ అందించటం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారనే మంచి నాణ్యమైన విద్యా అందుతుందన్నారు. ప్రతీ ఒక్కరు తమ పిల్లలను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు

## గ్రంథాలయ అభివృద్ధికి నిధులు మంజూరు..!:కేడం లింగమూర్తి



హుస్నాబాద్ ప్రతినిధి జూన్ 9 (తెలంగాణ పత్రిక)హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని గ్రంథాలయ అభివృద్ధికి నిధులు మంజూరు అయినట్లు సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. సోమవారం రోజున విడుదల చేసిన ప్రకటనలో హుస్నాబాద్ పట్టణం లోని గ్రంథాలయ నూతన భవనానికి 30 లక్షల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు.గత ప్రభుత్వం గ్రంధాలయాలపై సవతి ప్రేమ చూపిందని సీఎం రేవంత్ సర్కార్ గ్రంథాలయాల అభివృద్ధి కి ప్రత్యేకత చొరవ తీసుకుందని తెలిపారు.గ్రంథాలయాలు విజ్ఞాన బాండారాలని విజ్ఞానాన్ని పెంపొందించ డానికి దోహదం చేస్తాయని అన్నారు. గ్రంథాలయంలో వివిధ రకాల పుస్తకాలు, పత్రికలు, వార్తాపత్రికలు, ఇతర సమాచార వనరులు ఉంటాయని విద్యార్థులు, పుస్తక పఠన ఆసక్తిపరులు వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర రవాణా బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా ప్రభుత్వం లో పేదవారి సొంత ఇంటి కల సాకారం

హుజురాబాద్ జూన్ 09 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట మున్సిపాలిటీలోని 8వ వార్డు 22వ వార్డు లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పున్నం ప్రభాకర్ కి దుదిల్ల శ్రీధర్ బాబుకి మరియు హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ కి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పక్షాన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నగంటి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు, చెంచల శ్రీనివాస్, మొలుగూరి రమేష్ ,యాట్ల అశోక్,పాతకాల ప్రవీణ్, రాజకుమార్, గుల్లి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.



## అంతిమ యాత్రలో పాల్గొన్న బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు



నల్లబెల్లి జూన్ 09 (తెలంగాణ పత్రిక) లెంకాల పల్లి గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు ఏరుకొండ వెంకటేష్ ,వేణు తండ్రి గారైన ఎరుగొండ రాములు గుండె పోటు త ఈ రోజు ఉదయం మృతి చెందగా వారి భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబం సభ్యులను పరామర్శించి వారి అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ భానోతు సారంగపాణి, పాక్స్ చైర్మన్ చేట్టుపల్లి మురళీధర్ , గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి అశోక్ , గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మామిళ్ళ పెల్లి రాజు, కస్తూరి రవి, మాజీ సర్పంచ్ పప్పు శంకర్, మేకల సాంబయ్య, ఆకుల సాంబారావు, మాజీ ఉపసర్పంచ్ కక్కెర్ల శ్రీనివాస్, డాక్టర్ నరేష్, మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పార్టీ నాయకులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## ఆదర్శవంతమైన రక్తదానం



కథలాపూర్ తెలంగాణ పత్రిక జూన్ 9పుట్టినరోజు అంటే విందులు, వినోదాలు, కేక్ కట్టింగ్ లు కాకుండా సిరికొండ గ్రామానికి చెందిన సేవ భారత్ స్వచ్ఛంధ సంస్థ సభ్యుడు అలకుంట అజయ్తన పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేయాలన్న ఆలోచనతో....అత్యవసర సమయంలో తన రక్తం ఎవరికైనా ఉపయోగపడుతుందన్న ఉద్దేశ్యంతో పుట్టినరోజున స్వచ్చందంగా మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.పుట్టినారోజు సందర్భంగా స్వచ్చందంగా రక్తదానం చేసిన అలకుంట అజయ్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్తలు, సేవ భారత్ స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకుడు కోడిపెల్లి అనిల్ రెడ్డి, ఎనుగందుల ఉదయ్ కుమార్, యువజన సంఘాల సభ్యులు, స్నేహితులు అభినందించారు.

## అమ్మ మాట -అంగన్వాడి బాట



సోన్ మండల ప్రతినిధి జూన్ 9 తెలంగాణ పత్రిక) సోన్ మండలం సాకేర గ్రామంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రీస్కూల్ పిల్లలను డోర్ టు డోర్ వెళ్లి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని అంగన్వాడీ టీచర్ సిహెచ్. దయాసాగరి, హెల్పర్ నవనీత గ్రామమంతా తిరిగి తల్లిదండ్రులకు చెప్పారు. అంగన్వాడీలో మంచి పౌష్టికాహారం అందిస్తున్నామని త్వరలోనే వారంలో ఒకటి లేదా రెండు సార్లు ఎగ్ బిర్యానీ కూడా అందుబాటులోకి వస్తుందని వారు అన్నారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తల్లులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా ఎన్నో సమస్యలకు చెక్:



డిప్యూటీ తహసిల్దార్ జ్యోతి. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి రెవెన్యూ సదస్సులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల డిప్యూటీ తహసిల్దార్ జ్యోతి అన్నారు. భూభారతి చట్టం ద్వారా ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి భూ సమస్యలను ఈ చట్టం ద్వారా సులువుగా పరిష్కరించుకోవచ్చని ఆమె అన్నారు. రైతులు తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలను ఓపికతో విని, అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ జ్ఞానేశ్వర్, సిబ్బంది సాగర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామంలో మావోయిస్టు మైలారపు ఆడేళ్లు అంతఃక్రియలు

బోథ్, జూన్ 9,తెలంగాణ పత్రిక:బోథ్ మండలంలోని పొచ్చర గ్రామానికి చెందిన మావోయిస్టు మైలారపు ఆడేళ్లు ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం ఎన్ కౌంటర్ లో మృతి చెందారు. అతని అంతఃక్రియలు సోమవారం పొచ్చరలో నిర్వహించగా పెద్ద మొత్తంలో గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు అంతఃక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరామర్శించి అంతఃక్రియలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆపరేషన్ ఖగార్ పేరుతో అమాయక బహుజనులను పొట్టనపెట్టుకోవడం సరికాదని వారితో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆడేళ్లు కుటుంబానికి ప్రభుత్వం తరపున సహాయం అందేలా నియోజకవర్గ ఎమ్మెల్యే గా కొట్లాడి సహాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

# పెబ్బేరు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమంలో అధ్యాపకులు

వనపర్తి జిల్లా జూన్ 09 తెలంగాణ పత్రిక: పదవ తరగతి పాస్ అయిన విద్యార్థుల యొక్క గ్రామాలలో జానంపేట, పాతపల్లి, అయ్యవారిపల్లి, గ్రామాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు అధ్యాపకులు ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించడం జరిగింది. ప్రచార కార్యక్రమంలో ఈ క్రింది అంశాలను తమ కళాశాలలో ప్రత్యేకతలు ఉంటాయని కళాశాల అధ్యాపకులు తెలియజేశారు. తమకళాశాలలోని విద్య గ్రూపులు: ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ఐసి. ◻అధునాతన సైన్స్ లాబొరేటరీ సదుపాయాలు. ◻ఉచిత పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందించబడును. ◻ప్రవేశ అడ్మిషన్ రుసుము విద్యార్థులకు ఉండదు. ◻ఇతర ఫీజులు, ఎగ్జామ్ ఫీస్ తప్ప, ఎలాంటి ఇతర ఫీజులు వసూలు చేయబడవు.◻విద్యార్థులకు అన్ని రకాల యూనిట్ టెస్ట్'లు, క్వార్టర్లీ, ఆఫ్ ఇయర్లీ, ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించబడును.◻వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ –తల్లిదండ్రులతో నెలవారి సమావేశాలు నిర్వహించడం జరుగును. పై అంశాలు మా కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు సి కృష్ణయ్య తెలియజేశారు. మా కళాశాల విద్యార్థుల పట్ల మా ప్రిన్సిపాల్ భద్రాసేన్ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని ఇంటింటి ప్రచారంకి వచ్చిన అధ్యాపకులు తెలియజేశారు. చదువుతోపాటు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలగజేయడానికి, మంచి ప్లేగ్రౌండ్ ఉండడంవల్ల ప్రతి శనివారం ఆటల కార్యక్రమం ఉంటుందని అధ్యాపకులు తెలిపారు. మా కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సిఇసి, హెచ్ఈసి, ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియంలో గ్రూపులు కలవని ఆయా గ్రామాల విద్యార్థులకు తెలపడం జరిగింది. ప్రైవేటు కళాశాలలో మోజులో పడి తల్లిదండ్రులకు భారం కలగనివద్దని విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా జానంపేట పాత పల్లి, అయ్యవారిపల్లి, గ్రామాల లో ఇంటింటి ప్రచారాలు కొనసాగించి, తమ ఔన్నత్యాన్ని చాటి చెప్పి తమ కళాశాలలో చాలావరకు అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. ఆయా గ్రామాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు మా కళాశాల యొక్క ఉత్తమ ఫలితాలను, సదుపాయాలను తెలుసుకొని ఆ గ్రామాల విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరు నందు సంతృప్తికరంగా, సంతోషంగా అడ్మిషన్స్ తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని అడ్మిషన్ డ్రై కు వెళ్లిన



అధ్యాపకులు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ అధ్యాపకుడు కృష్ణయ్య మా కళాశాలలో మంచి సుశిక్షితులైన అధ్యాపకులు ఉన్నారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరము ప్రైవేటు కళాశాలలకు దీటుగా నా విద్యార్థులు పోటీపడుతూ మాకు మా కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొస్తున్నారని సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది. మా ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేరులో చదివిన ఎంతోమంది విద్యార్థులు, ఉన్నత చదువులు చదివి, మంచిగా వారి జీవితంలో సెటిల్ అయ్యారని అందుకు మాకు అందరికీ గర్వంగా ఉందని అధ్యాపకులు తెలియజేశారు. మా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులకు ఇంజనీరింగ్ సీట్లలో 10 శాతం రిజర్వేషన్ సీట్లు, ఇంజనీరింగ్ చదువుటకు అవకాశం ఉంటుందని ఇంటింటి ప్రచారానికి వచ్చిన అధ్యాపకులు తెలియజేశారు. వెంకటాపురం ఉన్నత పాఠశాల, ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులు, జానంపేట గ్రామంలో వారి పాఠశాల బడిబాట కార్యక్రమానికి వచ్చి, మాతో కలిసి మాట్లాడడం జరిగింది. మా పాఠశాల విద్యార్థులను ప్రతి సంవత్సరం మీ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పంపుతామని, ప్రభుత్వ సెక్టార్'లో ఉన్న మనం కలిసి పని చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. మాకు అక్కడ ఉపాధ్యాయులు సపోర్టుగా నిలవడం జరిగింది .అందుకు ఆయా గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం అని లెక్చరర్స్ తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థుల అడ్మిషన్స్ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పెబ్బేర్ అధ్యాపకులు సి కృష్ణయ్య, జ్ఞానేశ్వర్ రెడ్డి, రవీందర్, జాకీర్ హుస్సేన్, నవీన్ కుమార్, ఈశ్వర్, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ ఫీజులపై రాయితీ కల్పించండి


### రంగారెడ్డి కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే నేతల వినతిపత్రం

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా: జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులపై రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిగి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు) మాట్లాడుతూ "ప్రజాసేవలో నిరంతరం ముందుండే జర్నలిస్టుల పిల్లలకు మంచి విద్య అందించడంలో ప్రభుత్వం ముందుకొచ్చి, గతంలో విధించినట్లు ప్రైవేట్ స్కూల్ ఫీజులో 50% రాయితీ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఈ మేరకు విద్యాశాఖ ప్రత్యేక సర్కులర్ జారీ చేసింది. త్వరలోనే విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నందున, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సర్కులర్ విడుదల చేయాలి" అని వారు పేర్కొన్నారు. అదే విధంగా, జిల్లా విద్యాశాఖ అధికారికి



కూడా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు దామోదర్ రెడ్డి, వర్కల చందు, ప్రేమ్, డి. శ్రీనివాస్, రాజ్ కుమార్, శ్రావణ్, మహేందర్, కలెక్టరేట్ రిపోర్టర్లు ప్రదీప్, పాండు, బాలు, భాస్కర్, పాండురంగ రెడ్డి, పాండు యాదవ్, శ్రీనివాస్, ఇలియాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 09: బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్–2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నానో యూరియా వినియోగంపై అవగాహన

చెన్నూర్/జూన్ 09(తెలంగాణ పత్రిక) మందమర్రి మండలం రైతులకు నానో యూరియా వినియోగం, ప్రాముఖ్యతపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు. మండలంలోని గుడిపల్లి గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నానో యూరియా వినియోగం పై అవగాహన కల్పిస్తూ ఈ సందర్భంగా మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి మాట్లాడుతూ. నానో యూరియా సాధారణ యూరియా బస్తాతో పోల్చినట్లయితే తక్కువ పరిమాణం కలిగి అంతే స్థాయి పోషకాలను అందిస్తుందన్నారు. తక్కువ ధరలో ఎక్కువ పోషకాల లభ్యతతో పాటు పొలానికి అందించడానికి సులువుగా ఉంటుందని, నానో యూరియా ద్రవ రూపంలో ఉండి పైపాటుగా పంటపై పిచికారి చేయటం ద్వారా తక్కువ ఖర్చుతో పాటు సమయం ఆదా అవుతుందన్నారు. అంతే కాకుండా పర్యావరణ హితంగా ఉండి భూగర్భ జల కాలుష్యం తగ్గుతుందన్నారు. రాబోవు రోజుల్లో యూరియా కొరతను అధిగమించడానికి నానో యూరియా ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని సూచించారు.



నానో యూరియా నిదానంగా మొక్కకు అందుతూ శాఖీయ ఎదుగుదలకు తోడ్పడు తుందని, తద్వారా అధిక వినియోగానికి,దిగుబడులకు తోడ్పాటు అందిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైతు లందరూ నానో యూరియా వినియోగానికై మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సైన్ల కనకరాజు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే -గ్రీవెన్స్ డే ప్రోగ్రాం-ఫిర్యాదులు పరిశీలించిన- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



తెలంగాణ పత్రిక,నల్లగొండ జూన్ 9: ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

## జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఘనంగా ఏఐ మరియు రోబోటిక్ ల్యాబ్ ప్రారంభోత్సవం



స్థానిక జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ లో సంగారెడ్డి జిల్లా అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఏ.సంజీవరావు ప్రారంభించినారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థులందరికీ ఏఐ మరియు రోబోటిక్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు మరియు సదాశివ పెట్ పట్టణంలో మొదటిసారిగా జీనియస్ స్కూల్లో ఏఐ మరియు రోబోటిక్ ల్యాబ్ ఏర్పాటు చేసినందుకు స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ పోల వెంకటేశం కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీమతి ప్రీతి,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అవమానంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య



నల్లబెల్లి జూన్ 09 (తెలంగాణ పత్రిక):నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన కొల కొమురమ్మ అనే ఆమె ఒక మేకను కోయటానికి ఆదివారం ఉదయం జెల్ల శ్రీకాంత్, పత్రీ అశోక్ లను పిలువగా వారు మేకను కోసిన తరువాత జెల్ల శ్రీకాంత్ అతని చేతులకు అంటిన మేక రక్తాన్ని నీళ్ల తొట్టిలో ని నీటితో చేతులను కడుగుతుండగా ఎందుకు చేతులు కడుగుతున్నావని కొల కొమురమ్మ జెల్ల శ్రీకాంత్ ను బూతుమాటలు తిట్టి,చిన్న పచ్చి బరిగా తో వీపు పైన కొట్టగా అవమానంతో మనస్తపం చెంది జెల్ల శ్రీకాంత్ తన ఇంట్లో ఉన్న పురుగుల మందు త్రాగి అస్వస్థతకి గురికాగా జెల్ల శ్రీకాంత్ నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మరణించినాడు మృతుడి తల్లి జెల్ల లక్ష్మి పిర్యాదు మేరకు కొల కొమురమ్మ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వి గోవర్ధన్ తెలిపారు

## భూ భారతీతో సమస్యలకు పరిష్కారం కౌడిపల్లి తాసిల్దార్ ఆంజనేయులు

నర్సాపూర్ ప్రతినిధి జూన్ : 09( తెలంగాణ దినపత్రిక )భూ సమస్యలు ఉన్నవారు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కౌడిపల్లి తాసిల్దార్ ఆంజనేయులు సూచించారు. సోమవారం మండలం లోనీ సలాబత్ పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు హాజరై మాట్లా డారు భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకో వచ్చిందని తెలిపారు.భూసమస్యలతో ఇబ్బందులు పడుతున్న కోసమే ఈ సదస్సులు ఏర్పాట్లు చేసిందనీ తెలిపారు రైతులు తమ భూములకి సంబంధించినటు వంటి ఫిర్యాదులపై తాసిల్దార్ విచారణ జరిపి తగిన చర్యలు పరిష్కారానికి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. సలాబత్ పూర్ లో 160దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.కౌడిపల్లి తాసిల్దార్ ఆంజనేయులు, ఆర్ ఎ శ్రీహరి, సంబంధిత రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## బైక్‌ను ఢీ కొట్టిన ట్రాక్టర్ వ్యక్తికి గాయాలు

నార్సింగి జూన్ 09 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీ కొట్టగా భార్యా భర్తలు, ఇద్దరు పిల్లలు గాయపడిన సంఘటన నార్సింగి - నర్సంపల్లి రోడ్డు పై జరిగింది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం లింగరాజు పల్లి గ్రామం దౌల్తాబాద్ మండలం సిద్దిపేట జిల్లా కు చెందిన అబ్రమైన అనిల్ తన భార్య ఇద్దరు పిల్లలతో తన నార్సింగి లోని తమ్ముడి అత్తగారింటికి మల్లన్న పండుగ నిమిత్తం వచ్చాడు. సోమవారం జూన్ 9 న ఉదయం 5:40 ని లకు తిరిగి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనం పై వెళుతూ మార్గ మధ్యంలో నార్సింగి - నర్సంపల్లి రోడ్డు పై గల పౌల్ట్రీ షెడ్డు సమీపంలో బోండ్ల లక్ష్మణ్ ట్రాక్టర్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న అనిల్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టాడు.ప్రమాదంలో వాహనం పై ప్రయాణిస్తున్న అనిల్ భార్య ఇద్దరు పిల్లలకు గాయాలు కాగా చికిత్స నిమిత్తం పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన చికిత్స కోసం డాక్టర్ సలహా మేరకు సిద్దిపేట కు తరలించి క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు.గాయపడిన అనిల్ సోదరుడు అబ్రమైన లక్ష్మీపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ తెలిపారు.

## రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



సత్తుపల్లి, జూన్ 09 (తెలంగాణ పత్రిక):మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామంలో భూ భారతి చట్టం - 2025 లో బాగం గా సత్తుపల్లి తహశీల్ధార్ఆ ధ్వర్యంలో జరుగుతున్న రెవిన్యూ సదస్సు కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ భారతి చట్టం 2025 ద్వారా ఇక నుండి భూ సమస్యలు వుండవు అని, గతం లో ఆఫీస్ లు చుట్టూ తిరిగి న మీకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టనున్న భూ భారతి చట్టం ద్వారా అనేక సమస్యలు పరిస్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్ధార్, ఆర్ ఐ, రెవిన్యూ అధికారులు సత్తుపల్లి పట్టణ, సత్తుపల్లి మండల, కాకర్లపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

సత్తుపల్లి, జూన్ 09 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణ పరిధిలోని ద్వారకాపూరి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లి మండల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేశారు. సత్తుపల్లి మండలం కు చెందిన మొత్తం 23 మంది లబ్ధిదారులకు 6,47,000 రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధి, పథకాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి ధన్యవాదములు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ద్వారా పేద ప్రజలకు 10 లక్షలు రూపాయలతో పాటు, ట్రీట్మెంట్ జరిగిన తరువాత వైద్య ఖర్చులు నిమిత్తం సిఎమ్ ఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు..

## వినతి పత్రం అందజేత



గుండాల, తెలంగాణ పత్రిక: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల పంచాయతీ కార్యదర్శుల ఫోరమ్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ డి. దేవేందర్ రావుకు సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.ఎండి. మునవర్ మాట్లాడుతూ దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల విధి నిర్వహణ కాలాన్ని సర్వీస్ గా పరిగణించాలని నిజామాబాద్, కరీంనగర్ ఇతర జిల్లాలో ఆన్లైన్ హాజర్ పై జిల్లాపంచాయతీ అధికారులు పంచాయతీ కార్యదర్శిలపై జారీచేసిన మెమో , షోకాజ్ నోటీసులు వెంటనే రద్దు చేయాలని పంచాయతీలకు సాధారణ నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి. సలీం , పంచాయతి కార్యదర్సులుఎం. దయాకర్ రెడ్డి, రమేష్,మధు, సైదులు, విజయ, సరిత, ప్రియాంక, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదరాలి పెండ్లికి అండగా నిలిచిన అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి..

వీణవంక ప్రతినిధి, జూన్ 9( తెలంగాణ పత్రిక) వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మ్యాకల స్వరూప సమ్మయ్య ల ఏకైక కుమార్తె రోజా వివాహం ఆదివారం వీణవంక లో జరుగగా అదే గ్రామానికి చెందిన అతిథి బిల్డర్,కాంగ్రెస్ యువనేత కొమ్మిడి రాకేష్ రెడ్డి పుట్టే మస్తెలు,బోజన వసతి,ఫంక్షన్ హాల్ కోసం ఆర్థిక సహాయం అందించి,నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కామిడి వెంకట్ రెడ్డి,సతీష్ కుమార్,తోకల సంపత్ రెడ్డి,గట్టయ్య, గ్రామస్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## బస్టాండ్ ప్రాంగణంలోకరెంటు డ్రైనేజ్ చేపట్టాలి



భీమదేవరపల్లి మండల ప్రతినిధి జూన్ 9 (తెలంగాణ పత్రిక):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం హుస్నాబాద్ నియోజకవర్గం లోని ముల్కనూర్ బస్టాండ్ ప్రాంగణం లోని ఖాళీ స్థలాల్లో 2024 నవంబర్ లో కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో హుజురాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలోని ముల్కనూర్ ఆవరణ లోని ఖాళీ ప్రదేశంలో 18 షాపులకు గాను ఓపెన్ టెండర్ల ద్వారా అద్దె నిర్ణయించి2025 ఏప్రిల్1,2030 మార్చి31 వరకు ఇవ్వడం జరిగినది. ఈ షాపులను దక్కించుకున్న టెండర్ యజమానులు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అడ్వాన్సుగా 900000 లక్షల పైగా రూపాయలు చెల్లించడం జరిగినది.

ఇప్పటికీ రెండు నెలలుగా అద్దె కూడా ఆర్టీసీకి చెల్లించడం జరుగుతుంది. ఆర్టీసీ సివిల్ ఇంజనీర్స్ వారు ఇచ్చిన కొలతల ప్రకారం ముల్కనూర్ బస్టాండ్ లో 18 షాపులకు స్థలం కేటాయించారు.

ఆర్టీసీ ఇచ్చిన నిబంధన ప్రకారం అద్దె రూములు నిర్మించడం జరుగుతుంది.కానీ గత రెండు నెలల క్రితం హుజురాబాద్ ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న ముల్కనూర్ బస్ స్టేషన్ హనుమకొండ ఆర్టీసీ బస్ డిపో పరిధిలోకి మారడంతో ముల్కనూర్ బస్ స్టేషన్ ప్రాంగణంలో లో టెండర్ ద్వారా వచ్చిన 18 షాపులకు నీరు, కరెంటు, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో వారు ఏ డిపో మేనేజర్ కి వారి సమస్య ఎవరికీ చెప్పాలో అర్థం కాక అయోమయం లో పడుతున్నారు. ముల్కనూర్ బస్టాండ్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గంలో ఉన్నా, ఆర్టీసీ అధికారులు ఈ సమస్య పరిష్కారం చేయడం లేదని, మంత్రి స్వయంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని టెండర్ ద్వారా షాపులు పొందిన వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా మా సమస్యను త్వరగా పరిష్కరించాలని టెండర్ల ద్వారా వచ్చిన షాప్ యజమానులు గౌడ బాలాజీ, గౌడ చంద్రబాబు, ఎర్రోజు రమణాచారి, గంప రమేష్, గజ్జల రమేష్, పోగుల శ్రీకాంత్, శనిగరపు సదానందం,గుడి కందుల రాజేందర్, గుడికందుల భద్రయ్య, శనిగరపు సదానందం, తాళ్ల పెల్లి శ్రీనివాస్, సుధీర్, బైరి రాజు, వంగ శ్రీనివాస్ లు కోరుతున్నారు.కోస మెరుపు: కరీంనగర్ రీజినల్ ఆర్టిసి కార్యాలయంలో టెండర్ల ద్వారా ముల్కనూర్ ఆర్టీసీ ఖాళీ స్థలంలో స్టాల్ నెంబర్(12) గల అద్దె రూమును పొందిన తాళ్ల పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ఈ రూము కొరకు అప్పు చేయడం జరిగిందని వాటికి మిత్తి కట్టలేకపోతున్నానని వాపోయాడు.

## ఇంటింటి బడిబాట

### - విద్యా వాహిని ప్రచార రథంతో ఆయా గ్రామాల్లో బడిబాట కార్యక్రమం..

చిగురుమామిడి,జూన్09(తెలంగాణ పత్రిక):ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా విద్యావాహిని ప్రచార రథంతో మండలంలోని సుందరగిరి, ఉల్లంపల్లి,కొండాపూర్, నవాబుపేట గ్రామాలలో మండల విద్యాధికారి పావని ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ..బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించే విధంగా తల్లిదండ్రులను ప్రోత్సహించారు.ప్రభుత్వ పాఠశాలలో అందించే సదుపాయాలను వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ఆధారిత విద్యాబోధన,ఉచిత పుస్తకాలు,ఉచితంగా రెండు జతల దుస్తులు,మధ్యాహ్న భోజనం ప్రభుత్వమే అందిస్తుందని,ఎలాంటి ఫీజులు కట్టకుండా ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు చెప్పారు.కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉ




పాధ్యాయులు,సీఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైద్య వృత్తికే వన్నెతెచ్చిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ భూంరెడ్డి మృతి బాధాకరం

### - సిపిఐ జాతీయ నేత,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



- కరీంనగర్ టౌన్,జూన్9(తెలంగాణ పత్రిక) ఉత్తర తెలంగాణ జిల్లాలలో మొట్టమొదటి సర్జన్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని వైద్య వృత్తికే వన్నెతెచ్చిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ వి.భూంరెడ్డి మృతి అత్యంత బాధాకరమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్న భూంరెడ్డి సోమవారం మధ్యాహ్నం మృతి చెందిన వార్త తెలియగానే తనను ఎంతగానో కలిచివేసిందని, వ్యక్తి గతంగా ఆయనతో నాకు అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉండేవని,పేదల ప్రజలకు తక్కువ ఖర్చులో వైద్య సహాయం చేయాలని కోరిన వెంటనే చేసే సహృదయం కలిగినవారని,ప్రజల కోసం పనిచేసే నాయకుడిగా నన్ను గుర్తించేవాడని,ప్రజా నాయకుడిగా నన్ను సంబోధించేవారని,2025 ఫిబ్రవరి 25వ తేదీన ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవడానికి ఆయనను కలిసినప్పుడు కూడా ఆప్యాయంగా మాట్లాడినారని,కరీంనగర్ జిల్లాలో వైద్య వృత్తికే వన్నె తెచ్చి,ఎంతో మందికిఆదర్శప్రాయుడయ్యారని అలాంటి గొప్ప వైద్యనిపుణులు భూంరెడ్డి మరణం బాధాకరమని ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి పెలుపుతున్నట్లు చాడ వెంకటరెడ్డి తెలిపారు.

## శేరిపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ లు అందజేత



నార్సింగి జూన్ 09 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో 23 మంది లబ్ధిదారులకు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను ఎంపీడీవో ఆనంద్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండి ముగ్గురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా క్లోజింగ్ కాఫీలు అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మిగిలిన వారికి ఈరోజు ప్రొసిడింగ్ కాపీలు అందజేయడం జరగ్తుందుని ఆయన తెలిపారు.60 గజాలు మించకుండా ఇంటి నిర్మాణం చేసుకోవాలని 60 గజాల పైన కట్టుకుంటే పేమెంట్ రాదని అకౌంట్ జిరాక్స్ కార్యదర్శికి ఇవ్వాలని ప్రతి సోమవారం డబ్బులు ఇవ్వడం జరుగుతుందని లబ్ధిదారులు తొందరగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించి శేరిపల్లి గ్రామంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదని ఇల్లు మంజూరు కానీ వారు అధైర్య పడవద్దని కొద్దిరోజుల్లో మరికొన్ని ఇల్లు మంజూరు అవుతాయని వారు తెలిపారు.పంచాయతీ కార్యదర్శి ఏఈ కలిసి ముగ్గు వేయడం జరుగుతుందని దాన్నిబట్టి ఇల్లు నిర్మించాలని వారన్నారు.మన నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని మన గ్రామానికి 23 ఇండ్లు రావడం సంతోషమని రాబోయే రోజుల్లో మరిన్ని ఇండ్లు తీసుకొచ్చి అందరికీ ఇల్లు వచ్చేలా కృషి చేస్తామన్నారు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా మన గ్రామానికి ఒక్క ఇల్లు కూడా రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇల్లు రావడం జరిగిందని వారు తెలిపారు గతంలో ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడు శేరిపల్లిలో ఇందిరమ్మ కాలనీ ద్వారా చాలామందికి ఇల్లు ఇవ్వడం జరిగిందని వారన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గజవెల్లి చంద్రకళ,శ్రీరామ్ చంద్రకళ,చెప్యాల బాలాజీ,నర్సింలు గౌడ్,నవీన్,గ్రామ కాంగ్రెస్ నాయకులు తాళ్ల కృష్ణ గౌడ్, డాక్టర్ లక్ష్మీ నర్సింలు,గ్రామ అధ్యక్షులు శ్రీరామ్ భరత్,అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు తాళ్ల స్వప్న, ఉపాధ్యక్షులు వెంకటి,ప్రధాన కార్యదర్శి చిన్నబాబు,శ్రీరామ్ మల్లేష్,బాలకృష్ణ, సత్యనారాయణ పోతన్ శ్రీనివాస్ చెప్యాల వెంకటేష్,మంగలి రాములు తదితరులు పాల్గొన్నారు

## తక్షణమే విద్యార్థుల బస్ పాస్ రేట్లను తగ్గించాలి : బిజెపి డిమాండ్



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జూన్ 9. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో, మీడియాతో మాట్లాడుతూ. ఉచిత బస్సు ప్రయాణం పేరుతో, విద్యార్థుల బస్ పాస్ ల పైన రేట్లు పెంచిన తెలంగాణ సర్కార్ అని భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ నెంబర్ ఎలిమినేటి వెంకటేశం విలేకరుల సమావేశంలో మాట్లాడినారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పేరుతో తెలంగాణ ఆర్టీసీని నష్టాల్లో నెట్టిందని, ఆ నష్టాన్ని పూడ్చడం కోసం చదువుకునే విద్యార్థుల బస్ పాస్ రేట్లు పెంచిందని వారు ఎద్దేవా చేశారు. తక్షణమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్ పాస్ రేట్లు తగ్గించకుంటే రానున్న రోజులలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

## బోథ్ మండలం లో బిజెపి పార్టీ కార్యవర్గ సమావేశం



బోథ్, జూన్ 9,తెలంగాణ పత్రిక: బోథ్ మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బోథ్ మండల ఇంచార్జ్ తాటి పెల్లి రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జ్ తాటి పెల్లి రాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజనలో ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారులకు వివరించి చెప్పడం వల్ల రాబోయే స్థానిక ఎన్నికలలో ప్రతి గ్రామం నుండి జెడ్పిటిసిగా, ఎంపీటీసీగా, సర్పంచ్గా ,వార్డ్ మెంబర్లుగా, డైరెక్టర్లుగా, సునాయాసంగా గెలుపొందే అవకాశం బిజెపి పార్టీకి ఉంటుంది. కావున ప్రతి ఒక్క కార్యకర్తలు నాయకులు 11 సంవత్సరాల బిజెపి పరిపాలన గురించి ప్రతి గడప గడప కు తెలియజేసే అవసరం ఉందని మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరే రవీందర్, ఆధ్వర్యంలో బోథ్ మండల ఇన్చార్జ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటి పెల్లి రాజు గ, మాజీ రైల్వే బోర్డు మెంబర్ జీవీ రమణ , ప్యాక్స్ చైర్మన్ కదం ప్రశాంత్ , బీజేవైఎం జిల్లా నాయకులు మండల కార్యవర్గ సభ్యులు, శక్తి కేంద్ర అధ్యక్షులు బూత్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్షా మరియు 30 మందికి జరిమానా....



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 09 :మద్యం తాగి ఆదివారం వాహనాలు నడిపినటువంటి (33 ) మందికి ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ సార్ సోమవారం కౌన్సిలింగ్ నిర్వహించారు.అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ఎదుట హాజరుపరచగా ( 30 ) మందికి 57000 /- రూపాయలు జరిమానా విధించి,(1) రాజపుత్ బాలకృష్ణ తండ్రి రాజన్న నివాసము అచ్చంపేట,(2) మూల రాజేశ్వర్ తండ్రి నారాయణ నివాసము సిరికొండ,అను వ్యక్తులకు మూడు రోజుల జైలు శిక్ష (3)కొత్తూరి గంగాధర్ తండ్రి రాములు నివాసము ఆనంపల్లి,అను వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.

## జంబిగి కె లో భూభారతి ద్వారా ఎన్నో సమస్యలకు చెక్:



తెలంగాణ పత్రిక జూన్ 09 రాయికోడ్ తహసిల్దార్ ఆశాజ్యోతి తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి రెవెన్యూ సదస్సులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల డిప్యూటీ తహసిల్దార్ ఆశాజ్యోతి అన్నారు భూభారతి చట్టం ద్వారా ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి భూ సమస్యలను ఈ చట్టం ద్వారా సులువుగా పరిష్కరించుకోవచ్చుని ఆమె అన్నారు. రైతులు తమ దృష్టికి తీసుకువచ్చిన అన్ని సమస్యలను ఓపికతో విని, అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బంది మాజీ సర్పంచ్ నవీన్ ఆత్మకమిటి డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్ యువ నాయకులు దత్తు పలువురు గ్రామ పెద్దలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

నర్సంపేట జూన్ 09 (తెలంగాణ పత్రిక) నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ..1వ వార్డు స్థానికులు గొర్రె సువర్ణ - వెంకటేశ్వర్లు గార్ల ద్వితీయ పుత్రుడు గొర్రె రాము - తేజశ్రీ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై..నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన 1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం

## బీజేపీ కొత్తూరు మున్సిపాలిటీలో బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం పై చర్చ



కొత్తూరు, జూన్ 9(తెలంగాణ పత్రిక)బీజేపీ కొత్తూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కార్యాలయంలో సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ హాజరై, పార్టీ సంస్థాగత నిర్మాణంపై కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై కార్యకర్తలతో చర్చించారు.సమావేశంలో మహేందర్ మాట్లాడుతూ, "బీజేపీ విజయానికి మూలాధారం బూత్ కమిటీలు. ప్రతి కార్యకర్త నిష్ఠతో పని చేస్తే వచ్చే ఎన్నికల్లో విజయం సాధించగలం. అందుకు అనుగుణంగా ప్రతి వార్డు, ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీని గట్టిపరిచే కార్యక్రమాలు తీసుకురానున్నాం" అని వివరించారు. ఈ సమావేశానంతరం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు బాబన్న, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు రణధీర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణ వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదు, సామూహిక కర్తవ్యం కూడా. ప్రతి బీజేపీ కార్యకర్త కనీసం ఒక మొక్క నాటాలని పార్టీ పిలుపునిస్తోంది," అని చెప్పారు.కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చారీ, మున్సిపాలిటీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కొత్తూరులో చైతన్యాన్ని నింపింది.

## ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేసిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, జూన్ 09 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణ పరిధిలోని ద్వారకాపూరి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ విద్యార్థులకు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. సత్తుపల్లిలో ఉంటున్న విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సత్తుపల్లి శాసనసభ్యులు, రాష్ట్ర నాయకులు దయానంద్ నేటి సమాజంలో ఇంగ్లీష్ ప్రాముఖ్యమైంది అని సత్తుపల్లి నియోజకవర్గ విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ 45 రోజుల క్లాసెస్ నిర్వహించడం జరిగింది. ఈ క్లాసెస్ కి హాజరైన విద్యార్థులకు పార్టిసిపెంట్ సర్టిఫికెట్ సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇలాంటి అవకాశాన్ని మాకు కల్పించిన సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి మేడం,మట్టా దయానంద్ విజయ్ కుమార్ సార్ లకు మాపై ఎక్కువ ప్రత్యేక శ్రద్ధతో ఇలాంటి ప్రత్యేకమైన క్లాసులు నిర్వహించినందుకు, మా తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సత్తుపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ సమ్మర్లో నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ కు హాజరైన ప్రతి ఒక్క విద్యార్థికి ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు సాధించి మీకును మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము అన్నారు. ఫ్రీ కోచింగ్ డైరెక్టర్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన ఇంగ్లీష్ మేడం లెక్చర రజిత కి, రాణి సెలబ్రేషన్స్ తోట గణేష్ సుజల రాణి కి, కమల్ మిత్ర మోటార్స్ కమల్ పాషా ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, యువ సేవాసమితి వ్యవస్థాపకులు, జై భీమ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి, విజినరీ డైరెక్టర్ జొన్నలగడ్డ రాజు, యువసేవ సమితి కల్లూరుగూడెం ఇంచార్జ్, బిజినరీ ఇన్స్టిట్యూట్ కో డైరెక్టర్ ఖమ్మం పాటి రామకృష్ణ, బిజినరీ డైరెక్టర్ జమలాపురం సాయి వెంకటప్రసాద్, జొన్నలగడ్డ రవి పాల్గొన్నారు.

## బాల్కొండ మండలంలో యువతి అదృశ్యం

నిజామాబాద్ జిల్లా క్రైమ్ ( తెలంగాణ పత్రిక ) జూన్ 09బాల్కొండ మండలంకిసాన్ నగర్ గ్రామానికి చెందిన పంకజ్ పటేల్ కూతురు ఇషా పటేల్ (20) అదృశ్యమైనట్లు బాల్కొండ ఎస్ఐ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. డిగ్రీ విద్యార్థి ఈ నెల( 7) న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని,తండ్రి పంకజ్ పటేల్ ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎస్ఐ మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎవరైనా ఇట్టి అమ్మాయి ఆచూకీ గుర్తించినచో ఎస్సై బాల్కొండ సెల్ నెంబర్ 8712659860 అను నెంబర్ కి సంప్రదించగలరని తెలియజేశారు.



# జెఈఈ అడ్వాన్స్ లో ఓపెన్ క్యాటగిరిలో 72 ర్యాంకు సాధించిన ఇచ్చోడ సీఐ కుమారుడు బండారి రుష్మిత్

### శాలువా తో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేసినజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–జూన్ 09 :– పోలీసు పిల్లలు ఉన్నత చదువులు చదువు చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి....ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే విధంగా ఎదగాలని ఆకాంక్ష...ఈ సంవత్సరం జరిగిన మూడు పరీక్షలలో జేఈఈ అడ్వాన్స్ లో ఓపెన్ క్యాటగిరి 72వ ర్యాంకు, జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా 31వ ర్యాంకు, తెలంగాణ ఎంసెట్ నందు రాష్ట్రంలో 7వ ర్యాంకు సాధించిన విద్యార్థి పోలీసు కుటుంబీకులు పోలీసు ఉద్యోగుల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లా పోలీసు కీర్తిని ప్రతిష్టను మరింత పెంపొందించే విధంగా రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పరీక్షలలో ఉత్తమ ర్యాంకులను పొంది తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలను పేరును పెంపొందించే విధంగా కష్టపడి చదవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సోమవారం రోజు స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నందు ఇచ్చోడ సీఐ బండారి రాజు కుమారుడు బండారి రుష్మిత్ ఈ సంవత్సరం జరిగిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షలు జాతీయస్థాయి ఓపెన్ క్యాటగిరిలో 72వ ర్యాంకును ఓబీసీ కేటగిరీలో 7వ ర్యాంకును సాధించి జిల్లా ఎస్పీ చే సత్కరించబడ్డాడు. ఈ విద్యార్థి ఈ సంవత్సరం జరిగిన మూడు పరీక్షల నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన జరిగింది. అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఎంసెట్ నందు రాష్ట్రంలో ఏడవ ర్యాంకును సాధించాడు, జేఈఈ మెయిన్స్ నందు ఆలిండియా కేటగిరీలో 31వ ర్యాంకును, జేఈఈ అడ్వాన్స్ నందు ఆల్ ఇండియాలో 72వ ర్యాంకును



ఓబీసీ కేటగిరీలో 7వ ర్యాంకును సాధించి జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను పెంపొందించాడు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని కలిసిన ఇచ్చోడ సిఐ మరియు తన కుమారుడిని జిల్లా ఎస్పీ అభినందించి మరిన్ని విద్యాభ్యాసంలో మరియు జీవితంలో ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కలను సకారం చేయాలని, పోలీసు కుటుంబ సభ్యుల కీర్తిని పెంపొందించాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని పోలీసు సిబ్బంది ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఉన్నత చదువులను అభ్యసించాలని తెలియజేశారు. సిసి కొండ రాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుపల్లి పట్టణ బిజెపి కార్యవర్గ సమావేశం

మెట్టుపల్లి, జూన్, 09 ( తెలంగాణ పత్రిక )మెట్ పల్లి బిజెపి పట్టణ ఆఫీసులో పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో మెట్ పల్లి బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ వికసిత భారత్ బిజెపి లక్ష్యం ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి కేంద్ర ప్రభుత్వం గత పదకొండు సంవత్సరాలుగా వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తోందని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వేగవంతమైన సంస్కరణలతో ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణ పై భారతీయ జనతా పార్టీ ప్రపంచ పర్యావరణ దినం అయిన ఈనెల 5వ తారీఖు నుండి వచ్చే ఆగస్టు పదిహేనవా తారీకు వరకు దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టనుందని ఇందులో పాల్గొని విరివిగా చెట్లు నాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో యొక్క బిజెపి నాయకులు ఎన్నికలకు సిద్ధం కావాలని మెట్పల్లి మున్సిపల్ కైవసం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల అసెంబ్లీ



కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్ బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి,సంకేటి విజయ్,రమేష్ యాదవ్, తోకల సత్యనారాయణ కలలి రాజిరెడ్డి, చెట్టపల్లి సత్యనారాయణ గౌడ్, కలిగోట శ్రీకాంత్, అరిగెల రాకేష్, జెట్టి రూపేష్, రాజ్, గుంటుక హనుమాన్లు, జంగులా అనిల్, బాతు భాస్కర్, జలంధర్, మొగిలి పాక రాజయ్య, మాదాసు సాయి ప్రసాద్ దాడికే నరసయ్య పుల్ల సౌజన్య భోగ దత్తు లక్ష్మీనారాయణ ఉమేష్ లింగమూర్తి భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీలకు క్యాబినెట్ లో సముచిత స్థానం కల్పించండి...

### ఉమ్మడి జిల్లాల బంజారా సంఘం సదర్ నాయకులు రాజు నాయక్...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 09 రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీలకు క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించాలని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బంజారా సదర్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బంజారా, లంబాడ ఓట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని,అదేవిధంగా ఎస్టీలకు క్యాబినెట్లో సముచిత స్థానం కల్పించలేకపోతున్నారని రాజు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్టీలకు సముచిత న్యాయం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎస్టీలు వెన్నుదన్నుగా నిలిచారని,దీనిని దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. అంతగా ప్రాధాన్యత లేని డిప్యూటీ స్పీకర్,ప్రభుత్వ విప్ పదవులు కాకుండా క్యాబినెట్లో పదవులు కేటాయించి సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు.మేము ఎప్పటినుండో కాంగ్రెస్ పార్టీ




నాయకులమే అని,మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదు అని,మేము కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు అండగానే ఉన్నామని,బంజారాలకు సరైన హోదా కల్పించి మా సామాజిక వర్గ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజు నాయక్,మోహన్ నాయక్, కైలాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయానికి పెద్దపీట

### - రాష్ట్ర మంత్రి వర్గములో వాకిటి శ్రీహరికి చోటు దక్కడంతో ముదిరాజుల సంబరాలు..- మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్

చిగురుమామిడి,జూన్ 9(తెలంగాణ పత్రిక):రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజు కులస్థుడైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి కేటాయించడం పట్ల చిగురుమామిడి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘ నాయకులు సంబరాలు జరిపారు.మంత్రివర్యులు వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలుపుతూ బాణ సంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి,బీసీ సంక్షేమ సంఘం గీకురు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గంలో గత పార్లమెంటు ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజులకు మంత్రి పదవి కేటాయిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకున్నారని ఆయన గుర్తు చేశారు.అంతేగాక మూడు మంత్రి పదవుల్లో రెండు ఎస్సీకి,ఒకటి బీసీకి కేటాయించడంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిందన్నారు. అదేవిధంగా రాబోయే కాలంలో నామినేటెడ్ పదవుల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజ్ కులస్తులను గుర్తించి తగిన ప్రాధాన్యత ఇస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్టానానికి



ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,హుస్నాబాద్ శాసనసభ్యులు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి కూన మహేందర్,ముదిరాజ్ సంఘం నాయకులు పెసరి శ్రీనివాస్,కూన వెంకటేష్, బరిగేల సదానందం,పెసర మొగిలి,బొల్లి రాజ్ కుమార్, పొన్నం కనుకయ్య,శిరవేణి సంపత్,ముద్రవేణి కుమార్, గూడ సతీష్,మౌటం స్వామి, మల్లం అనంత రాములు, పొన్నం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను క్రమబద్ధీకరిస్తాం!జిల్లా కలెక్టర్ ఎం .మను చౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జూన్ 09 (తెలంగాణ పత్రిక):జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని క్రమబద్ధీకరించాలని ఎన్నికల సీఈవో సుదర్శన్ రెడ్డి సూచించరని... సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, బిఎల్ఓ లకు ఐడి కార్డుల జారీ తదితర అంశాలపై ఆదేశాలు జారీ చేశారని జిల్లా కలెక్టర్ ఎం మనో చౌదరి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి మాట్లాడుతూ 1200 అంతకంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను హేతు బద్ధీకరించి కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆ పోలింగ్ కేంద్రాల్లో కొత్తగా (బూత్ లెవెల్ ఆఫీసర్) బిఎల్ఓ ను నియమించడం జరుగుతుందని, బిఎల్ఓ లు అందరికి ఐడి కార్డ్స్ జారీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు



కలెక్టర్లు గరీమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, ఆర్డిఓలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ పాల్గొన్నారు


## కాలువలు పూడిక తీశారు-చెత్తను రోడ్ల పైన వదిలేశారు

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 8:పట్టణంలోని ప్రధాన మురికి కాలువల పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం సీతారాంపురం లోని మురికి కాల్వ ను పరిశీలించి అక్కడే నిరసన తెలిపారు. సీతారాంపురం ముత్తిరెడ్డి కుంట మురికి కాలువల పూడికతీత పనులకు గాను నాలుగు విభాగాలుగా 60 లక్ష రూపాయలు కేటాయించారని తెలిపారు. ఆయా బ్రిడ్జిల వద్ద కంపచెట్లు, పిచ్చి మొక్కలు, మురికి నీటితో నిండి ఉన్నాయని చెప్పారు. ఇటీవల మున్సిపల్ అధికారులు కేవలం బ్రిడ్జి దగ్గర మాత్రమే నామమాత్రంగా పూడిక తీశారని ఆరోపించారు. తీసిన సిల్ట్ బ్రిడ్జిలపైనే వేసి క్లీనింగ్ చేయలేదని దీనివల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని విమర్శించారు. కాల్వలలో పిచ్చి మొక్కలు మురికి నీరు అలాగే ఉందని ఇప్పుడు వర్షాలు పడితే నీరు పారకుండా బ్రిడ్జిలో జామ్ అయి సమీపంలో ఉన్న ఇండ్లలో వరద నీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. నామమాత్రంగా పనులు చేసి బిల్లులు డ్రా చేసుకుంటున్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కాల్వలో ఉన్న సిల్టును పూర్తిగా తీసివేయాలని కోరారు. వరద నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రవి నాయక్ టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ కౌన్సిలర్ వీరాచారి, భాస్కర్, నాగుల్, సాహెబ్, యాదమ్మ, బాబా, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రజావాణికి 135 ఫిర్యాదులు-సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచిన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 09: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 135 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో పాటు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీ ఎల్ వోలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్ రెడ్డి

భద్రాచలం జూన్ 9 (తెలంగాణ పత్రిక)బూత్ స్థాయి అధికారులకు బీ ఎల్ వో గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, జూన్ 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సీ సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అదనపు కలెక్టర్లతో సమీక్షా సమావేశం జరిపారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఇది వరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించవచ్చని తెలిపారు. ఎస్ ఎస్ ఆర్–2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, జూన్ 15 వ తేదీలోపు తమకు వివరాలు సమర్పించాలని, జూన్ 25వ తేదీలోపు బీ ఎల్ వో లకు గుర్తింపు కార్డులు అందజేయాలని సీఈవో సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ జెండా:ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి, జూన్ 09 (తెలంగాణ పత్రిక) పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ జెండా ఉంటుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి అన్నారు. పట్టణంలోని 6వ వార్డ్ తోట వెంకట్రావు వీధిలో జై బాపు, జై సంవిదాన్ కార్యక్రమంలో బాగంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సోమవారం నిర్వహించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా,మానుకోట ప్రసాద్,పింగుల సామ్యూల్, తోట సుజాల రాణి, తోట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజా చేసిన గర్శకుర్తి గ్రామస్తులు



గంగాధర (తెలంగాణ పత్రిక, జూన్ 9)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లబ్ధి దారులు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, ఆదేశాల మేరకుగంగాధర మండలంలోని గర్శకుర్తి గ్రామంలో భూమి పూజ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాదాసు తిరుపతి, కారోబరి మనోహర్ , కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గుండ రాజేశం , కార్యకర్తలు కొలిపాక రాజు, చిందము గణేశ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



రాయికోడు, జూన్ 9తెలంగాణ పత్రిక మండల పరిధిలోని జంబిగి కె గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తాసిల్దార్ ఆశాజ్యోతి, డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్,గృహ నిర్మాణ శాఖ ఏఈ లు టెంకాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వేగవంతంగా తమ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆమె సూచించారు జంబిగి గ్రామానికి 15 ఇండ్లు మంజూరైనట్లు పంచాయతీ కార్యదర్శి సునీల్ సింగ్ తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్ ఆత్మకమిటి డైరెక్టర్ ఒగ్గు శ్రీనివాస్ యువ నాయకులు దత్తు పలువురు గ్రామ పెద్దలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య...



కోనరావుపేట జూన్ 9 (తెలంగాణ పత్రిక): అప్పుల బాధలు తాళలేక యువ రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అన్నవేనీ తిరుపతి(36) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడని కుటుంబ పోషణ నిమిత్తం అయిన అప్పుల బాధలు భరించలేక ఈనెల 5వ తారీఖున గడ్డి మందు సేవించాడనీ తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడని తెలిపారు. కాగా మృతునికి భార్య లతిక కొడుకు శ్రీమాన్ష్,కూతురు హన్సినీ,లు ఉన్నారు. అతిపిన్న వయసులో మరణించిన తిరుపతి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## చీరతో ఉరి వేసుకొని మహిళా మృతి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జూన్ 9: చీరతో ఉరి వేసుకుని మహిళా మృతి. వివరాల ప్రకారం:రాజీవ్ నగర్ జంకుతండ వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన బుడిగపాక శోభ కూతురు దివ్య (23)గత నాలుగు సంవత్సరాల క్రితం యాదగిరి పల్లి గ్రామానికి చెందిన వడ్డెర కులస్తుడైన బొంత వెంకటేష్ అను అతనిని ప్రేమించి ప్రేమ వివాహం చేసుకోగా వారికి ఒక పాప బాబు సంతానం అనంతరం గత రెండు సంవత్సరాల నుండి వెంకటేష్ వేరే మహిళలతో అక్రమ సంబంధం పెట్టుకొనగా ప్రశ్నించినందుకు నువ్వు కట్నం తేలేదు తక్కువ కులస్తురాలు అయిన నిన్ను నేను చేసుకున్నాను అని లేనిపోని మాటలు తిడుతూ ఇబ్బందులు పెడుచుండగా దివ్య సోమవారం ఉదయం 8:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేనిది సమయంలో చీరతో ఉరి వేసుకొని చనిపోయింది. మృతురాలి తల్లి శోభ ఇచ్చిన దరఖాస్తు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య వివరాలు తెలిపారు.



## సింగరేణి కార్మికులు రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలి

### -సింగరేణి ఏరియా జిఎం దేవేందర్-



చెన్నూర్/జూన్ 09(తెలంగాణ పత్రిక): మందమర్రి ఏరియా సింగరేణి ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటిస్తూ విదులు నిర్వహించి నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ కోరారు. ఏరియా వర్క్ షాప్ లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక భద్రత అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఏరియా వర్క్ షాప్ లో ఫాటల్ ఫ్రీ జూన్ 2-2025 నెలగా మార్చడానికి ఉద్యోగులందరూ రక్షణతో విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో సింగరేణి సంస్థలో ఎదో ఒక చోట గనిలో ప్రమాదాలు జరిగి కార్మికుల మరణాలు సంభవిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకే గడిచిన మూడు సంవత్సరాలుగా ప్రతి జూన్ మాసంలో ఫాటల్ ఫ్రీ జూన్ పేరుతో ఉద్యోగుల్లో రక్షణపై అవగాహన పెంచుతున్నామ న్నారు. ఉద్యోగుల రక్షణ సంస్థ బాధ్యత అని, ఉద్యోగుల రక్షణపై వారి కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారని ఆయన గుర్తు చేశారు. రక్షణ అనేది ఉద్యోగి ఇంటి నుంచి ప్రారంభం కావాలని సూచించారు. ఉద్యో గులు భద్రతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేసి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్,జిఎం (రక్షణ) రఘు కుమార్, ఏరియా ఎజిఎం (ఈ అండ్ఎం) వై వెంకట రమణ, ఏరియా రక్షణాధికారి మాటూరి రవీందర్, వర్క్ షాప్ ఇంచార్జ్ వి ధూప్ సింగ్, అధికారులు దండే సదానందం హరికృష్ణ నాగుల శ్రీనివాస్, ఎఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు భీమనాదుని సుదర్శన్, ఫిట్ కార్యదర్శి ప్రభాకర్ శర్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధానకార్యాలయ ప్రారంభోత్సవానికి అమిత్ షాకు అధికారిక ఆహ్వానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 09: కేంద్ర హోం & సహకార మంత్రి శ్రీ అమిత్ షా తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు జూన్ 9, 2025న, అరవింద్ ధర్మపురి పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ), నిజామాబాద్, తెలంగాణ మరియు జాతీయ పసుపు బోర్డు చైర్‌పర్సన్ పల్లె గంగా రెడ్డి న్యూఢిల్లీలో కేంద్ర హోం & సహకార మంత్రి శ్రీ అమిత్ షా జీని కలిశారు. మరియు తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవానికి అధికారిక ఆహ్వానాన్ని అందజేసాము. దేశవ్యాప్తంగా పసుపు రైతులకు చారిత్రాత్మక మైలురాయి అయిన తెలంగాణలోని నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించాలనే ఆహ్వానాన్ని గౌరవనీయులైన కేంద్ర హోం మంత్రి మరియు సహకార మంత్రి శ్రీ అమిత్ షా మనస్ఫూర్తిగా అంగీకరించారని ప్రకటించడానికి అరవింద్ ధర్మపురి సంతోషిస్తున్నాను. ప్రారంభోత్సవ కార్యక్రమంలో, శ్రీ అమిత్ షా జాతీయ పసుపు బోర్డు అధికారిక లోగోను కూడా ఆవిష్కరిస్తారు, ఇది భారతదేశంలో పసుపు పండించే సమాజానికి సాధికారత, ఆవిష్కరణ మరియు ప్రపంచ మార్కెట్ యాక్సెస్ యొక్క కొత్త శకానికి ప్రతీక. నిజామాబాద్‌లో బోర్డు మరియు దాని ప్రధాన కార్యాలయం ఏర్పాటు, గౌరవనీయ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జీ దార్శనిక నాయకత్వంలో, రైతుల గొంతును గౌరవించడానికి మరియు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాగ్దానాలను దృఢ సంకల్పం మరియు సమగ్రతతో నెరవేర్చడానికి భారత ప్రభుత్వం యొక్క నిబద్ధతకు నిదర్శనం. ఈ కార్యక్రమం జూన్ చివరి వారంలో జరుగుతుంది. ఈ కార్యక్రమం యొక్క ఖచ్చితమైన తేదీ మరియు సమయాన్ని సకాలంలో ప్రకటిస్తారు. ఈ ముఖ్యమైన సందర్భం భారతదేశ వ్యవసాయ దృశ్యంలో, ముఖ్యంగా పసుపు సాగుదారులకు ఒక మలుపు తిరుగుతుంది మరియు సహకార సంఘాల స్ఫూర్తిని మరియు రైతుల నేతృత్వంలోని అభివృద్ధిని మరింత బలోపేతం చేస్తుంది ఒక ప్రకటన ద్వారా అరవింద్ ధర్మపురి తెలిపారు.


## రాజీవ్ యువ వికాసం పేరుతో అయోమయంలో దరఖాస్తుదారులు



భీమదేవరపల్లి మండల ప్రతినిధి జూన్ 9 (తెలంగాణ పత్రిక) భీమదేవరపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కండె సుధాకర్ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాజీవ్ వికాసం యువ పథకం ప్రవేశపెట్టి ఈ పథకాన్ని ఇప్పటివరకు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని భీమదేవరపపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కండె సుధాకర్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో రూ.యాభై నుండి లక్ష రూపాయలు వరకు రుణాలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో, రూ.రెండు లక్షల నుండి నాలుగు లక్షల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు అయోమయంలో పడ్డారని వారికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని భీమదేవరపల్లి మండలం బిఆర్ఎస్ సీనియర్ కండె సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు రుణ పత్రాలు అందజేస్తామని చెప్పి చివరి నిమిషంలో వాయిదా వేయడం పట్ల అసలు ఈ పథకం అమలవుతుందో కాదోనని దీనిపై ఆశలు పెట్టుకున్న యువకులు నిరాశకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు పేరిట అడ్డగోలు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 420 హామీలు ఇచ్చి,అవి ఆచరణలో పెట్టకుండా రాజీవ్ యువ వికాసం పేరిట నిరుద్యోగ యువతకు ఆశలు కల్పించి ఇవాళ యాభై నుంచి లక్షలోపు యూనిట్లకు మాత్రం మే మంజూరు అవుతాయని చెప్పడం సిగ్గుచేటన్నారు. యాభై వేలకు లక్ష రూపాయలకు ఏ ఉపాధి వ్యాపారం చేయగలుగుతారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. మీరు మాత్రం లక్షల్లో,కోట్లలో వ్యాపారాలు చేయొచ్చు కానీ,ఎస్సీ,ఎస్టీ, బీసీ దళిత నిమ్న వర్గాల జాతులకు చెందినవారు యాభై వేలు,లక్ష రూపాయల లోపు బిజినెస్ పెట్టుకుంటే ఎలా ఉపాధి అవుతుందో సమాధానం చెప్పాలన్నారు. అది కూడా నత్త నడకలో సాగుతుందన్నారు. రాజీవ్ యువ వికాస పథకం అది ఎప్పటికీ పూర్తి అవుతుందో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు లక్షల వరకు రుణాలను యువతకు అందించాలని డిమాండ్ చేశారు. ఆ యూనిట్లను బ్యాంకులకు సంబంధం లేకుండా నేరుగా ఉపాధి కోసం దరఖాస్తు పెట్టుకున్న లబ్ధిదారులకు జమ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం

### తాసిల్దార్ కిరణ్ కుమార్




కొడిమ్యాల జూన్ 09. (తెలంగాణ పత్రిక) జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పరిధిలో 14 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఈరోజు వరకు ఐదు గ్రామాలు పూర్తిచేసుకుని ఈరోజు 6.వ. రోజున రామ్ సాగర్ గ్రామం ప్రభుత్వం పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు తాహసిల్దార్ కిరణ్ కుమార్, ఆర్ఐ కరుణాకర్. కిరణ్.రాధిక. సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ భూ సమస్యలు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమల్లో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని.రైతులు భూములకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఉంటుందని అన్నారుగ్రామ గ్రామాన భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాలు 03.06.2025 నుండి 20.06.2025 వరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని.రైతులు భూములకు సంబంధించిన సమస్యలు రెవెన్యూ సదస్సు ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.రైతులు భూ పట్ట పుస్తకాలలో పేరు మార్పుడి, డిజిటల్ సంతకం, సర్వే నెంబర్ల మిస్సింగ్,ఇతరతర సమస్యలపై రైతులకు వివరిస్తూ రైతుల నుండి పలు దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్,రెవిన్యూ సిబ్బంది, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు మంత్రివర్గంలో చోటు కల్పించని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ ప్రతినిధి జూన్ 9 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ముస్లింలపై ప్రేమ లేదన్నది నిన్న బయటపడింది నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో అంతకు ముందు ఉన్న మంత్రివర్గంలో ఒక ముస్లిం సోదరుని చోటు కల్పించలేదుతెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల సంఖ్య సుమారు 15% వరకు ఉంటుంది వారి ఓట్లను దండుకున్నారు s రెండుసార్లు మంత్రి వర్గంలో చోటు కల్పించారు ఉప ముఖ్యమంత్రి హోదా ఇచ్చి ముస్లిం సోదరులకు ప్రాధాన్యత కల్పించారు మరియు నలుగురికి ఎమ్మెల్సీలు హోదా కల్పించి గౌరవించింది కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దానికి విరుద్ధంగా ముస్లిం సోదరులను పట్టించుకోవడం లేదు కేవలం వారిని ఓటు బ్యాంకు కింద పరిగణిస్తున్నారు కాబట్టి ముస్లిం సోదరులు ఇది గమనించాలని కాంగ్రెస్ పార్టీ మాటలకు మోసపోవద్దని మైనార్టీలను అక్కున చేర్చుకున్నది ఎవరో తెలుసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పర్వేజ్ పటేల్ మహ్మద్ సలీమ్ సోహెల్ నబిసాబ్ లు ఉన్నారు

## బానోతు సోనాలి మరణం బాధాకరం ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి, జూన్ 09 (తెలంగాణ పత్రిక):పంచాయతీ సెక్రటరీ బానోతు సోనాలి మరణం పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ విచారం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం విధి నిర్వహణకు వస్తూ వియం బంజర్ లో ప్రమాదవశాత్తు మరణించిన రామచంద్ర రావు బంజర్ పంచాయతీ సెక్రటరీ బానోతు సోనాలి మరణం పట్ల సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు విచారకరం వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఆఫీస్ పెట్ డివిజన్ సమస్యల మయం




శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూన్ 9,హాఫీస్ పేట్ డివిజన్ మొత్తం సమస్యల మాయం. బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ అన్నారు,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ లో రోడ్లు, విధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు ముఖ్యంగా రోడ్లను ఆక్రమించడం వల్ల అంబులెన్స్ మరియు వాహనాలు పోయే పరిస్థితి అక్కడ లేవు మరియు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాని బీజేపీ హాఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్, చందనగర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి వినతి పత్రం అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యలమైయం అయ్యింది అన్ని అన్నారు. ఈ యొక్క సమస్యలను అధికారులుగాని,నాయకులు గాని పట్టించుకోవడం లేదని అన్నారు. ఇకనైనా నాయకులు,అధికారులు మేలుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విదంగా పనిచైయండి అన్ని అన్నారు. లేని పక్షంలో ప్రజా పోరాటం తప్పదు అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి:కామారెడ్డి జిల్లా కలెక్టర్




కామారెడ్డి , జూన్ 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. అనంతరం జిల్లాలోని పాఠశాలలు జూన్ 12 నుండి ప్రారంభం అవుతున్నందున పాఠశాల యొక్క స్థితిగతులను మండల స్పెషల్ ఆఫీసర్లు ఎంపీడీవోలు పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల యొక్క పనులను వేగవంతంగా చేయాలని సూచించారు. అనంతరం ఇతర శాఖల యొక్క పనులపై అలా తీసి పూర్తిచేయాలని అన్నారు. భూ సమస్యలు రెండు పడకల గదుల ఇల్లు మంజూరు రైతు భరోసా పెంచల మంజూరు తదితర అంశాలపై అర్జీలు ఈరోజు చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో 50 అర్జీలు పలు శాఖలకు చెందిన అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ చందర్ కామారెడ్డి ఆర్ డి ఓ వీణ అలాగే ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లాను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం:బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుళాచారి...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 09రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి కూడా జిల్లా సమస్యలను పట్టించుకోవడంలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి అన్నారు. బీజేపీ పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా నుంచి పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఉన్నా..ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలు ఈ నిర్లక్ష్య ధోరణిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్నా మంత్రి పదవి ఇవ్వలేరని పేర్కొన్నారు. మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆలస్యం కావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్ర నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతోనే పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో రాష్ట్రస్థాయి నేతలు ఉన్న అభివృద్ధి చేయడం లేదని, కనీసం మంత్రి పదవికి నోచుకోవడం లేదనన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా నాయకులు పోతన్?కర్? లక్ష్మీనారాయణ, న్యాలం రాజు,నాగోల్ల లక్ష్మీనారాయణ,స్రవంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ గురించి తెలుసుకుందాం,
# ఎయిడ్స్‌ని నివారించి సురక్షితంగా జీవిద్దాం

మెట్టుపల్లి, జూన్, 09 ( తెలంగాణ పత్రిక ) మెట్టుపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల .అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో డా. ఎన్ శ్రీనివాస్, జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి సమక్షంలో ఆత్మకూర్ ఉప కేంద్రంలో టిబి,హెచ్ఐవి, హెపటైటిస్ పరీక్షలని ఏ ఏ ఎం కేంద్రంలో అనుమానిత రోగులను గుర్తించి ఉచితంగా పరీక్షలు నిర్వహించనైనది. అనంతరం గ్రామ ప్రజలకు డాక్టర్. ఎన్ శ్రీనివాస్ జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హెచ్ఐవి అనగా హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ ఇది ఒక వైరస్ అని హెచ్ఐవి సోకడానికి ప్రధానమైనటువంటి కారణం హెచ్ఐవి సోకిన వారు తీసుకున్న సిరంజి,బ్లేడ్,అసురక్షితమైన లైంగిక సంబంధం, అసురక్షితమైన రక్త మార్పిడి. అనుమానిత లక్షణాలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్ఐవి పరీక్షలు చేసుకోవాలని వారికి హెచ్ఐవి ఉన్నట్లు నిర్ధారణ అయినట్లయితే వారికి ఏ ఆర్ టి సెంటర్లో మందులు ఉచితంగా అందజేయబడతాయని అన్నారు. హెచ్ఐవి సోకిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అలాగే టిబి వ్యాధితో బాధపడుతున్న ప్రతి వ్యక్తి కూడా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ





కార్యక్రమంలో యంఎల్ హెచ్ పి డాక్టర్ కృష్ణవేణి, సూపర్వైజర్స్ అచ్యుతరావు, ప్రభావతి,ఏఎన్ఎం వసంత ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సీజనల్ వ్యాధులు
# ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్




కామారెడ్డి, జూన్ 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :జాతీయ కేటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమము క్రింద సోమవారం కామారెడ్డి కలెక్టరేట్ లో టాస్క్ ఫోర్స్ కమిటీ జిల్లా స్థాయి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో జరిగింది – జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ ఆఫీసర్, జిల్లా విద్యాధికారి, జిల్లా సంక్షేమ అధికారి , మిషన్ భగీరథ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి ఈ సమావేశానికి హాజరైనారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి ని గ్రామ స్థాయిలో దోమల నివారణ చర్యల కొరకు పాటించవలసిన జాగ్రత్తల గురించి డి.పి.ఓ. ద్వారా ఎం.డి.ఓ.లు గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయమని సూచించారు. పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భముగా ప్రతి గ్రామంలో పాఠశాలలు, అంగన్వాడీ సెంటర్లలో పరిసరాల పరిశుభ్రత ఉండేలాగా తగు చర్యలు చేపట్టాలని డి.పి.ఓ., డి.ఈ.ఓ., డి.డబ్ల్యు. ఓ. ల కు సూచించారు.... ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు , డిప్యూటి డి.ఎం.హెచ్.ఓ.లు , వైద్య శాఖ ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ బ్రాండ్ బియ్యం
# రైతుకు లాభం రాష్ట్రానికి గుర్తింపు

### ఎమ్మెల్యే రాగమయి దయానంద్

సత్తుపల్లి, జూన్ 09 (తెలంగాణ పత్రిక)తెలంగాణ వ్యవసాయ రంగంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవసరాలకు మించి సన్న వడ్ల దిగుబడి వస్తుండటంతో, మిగులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి, బియ్యాన్ని విక్రయించేందుకు పౌరసరఫరాల సంస్థ సిద్ధమవుతోంది అన్నారు. యాసంగి సీజన్‌లో భారీఎత్తున కొనుగోలు కేంద్రాలకు చేరిన సన్నధాన్యం, రాష్ట్ర రైతుల కృషికి నిదర్శనం అన్నారు. ముఖ్యంగా రేవంత్ సర్కార్ రైతులను ప్రోత్సహించడంలో చూపిస్తున్న నిబద్ధత వల్లే ఈ అద్భుత దిగుబడి సాధ్యమైంది అన్నారు. మరోవైపు బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం వంటి అధిక డిమాండ్ ఉన్న సన్నబియ్యం రకాలను పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా నిల్వ చేసింది అన్నారు. వీటిని తెలంగాణ బ్రాండ్ పేరుతో ప్యాక్ చేసి, ఓపెన్ మార్కెట్లో విక్రయించనున్నారు అన్నారు. ఇది రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, తెలంగాణ బియ్యానికి దేశవ్యాప్తంగా గుర్తింపు తెస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చనుంది అన్నారు. సూపర్‌మార్కెట్లు, కిరాణా దుకాణాలు, రేషన్



షాపులలో కూడా ఈ తెలంగాణ బ్రాండ్ బియ్యం అందుబాటులోకి రానుంది అన్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న కార్డుదారులు సైతం ఈ నాణ్యమైన బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తున్నారు అన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ బియ్యాన్ని విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను కేవలం అన్నపూర్ణగా మార్చడమే కాదు, బియ్యం ఎగుమతిలోనూ అగ్రగామిగా నిలబెట్టనుంది అన్నారు.

# అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరు కావాలి

### మండల ఇంచార్జి వావిలాల స్వామి మాదిగ



వెంకటాపురం( తెలంగాణ పత్రిక ) జూన్ 9 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం తోకల శివ మాదిగ ఎమ్మార్పీఎస్ వెంకటాపురం మండల అధ్యక్షులు అధ్యక్షతన సమావేశం నిర్వహించగాఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి వావిలాల స్వామి మాదిగ హాజరై మాట్లాడుతూ రేపు జరగబోయే వెంకటాపురం మండల సమీక్ష సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు హాజరుకావాలని వెంకటాపురం మండలంలోని గ్రామ కమిటీల నిర్మాణం మరియు అన్ని గ్రామాల్లో గద్దెల నిర్మాణం కొరకు జరిగే సమీక్ష సమావేశానికి జిల్లా ఇన్చార్జి చేతాల రమేష్ మాదిగ మరియు తడుగుల విజయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబుమాదిగ హాజరవుతారు కనుక అధిక సంఖ్యలో పాల్గొనని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ మండల సీనియర్ నాయకులు వేల్పుల వెంకటేష్ మాదిగ వ్యాసం వెంకటేష్ మాదిగ మండల సీనియర్ నాయకులు ఎమ్మెస్ పిఎస్ మండల ధ్యక్షులు కొడారి ఆనందరావు మాదిగ గుద్దేటి చంటి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో
# సీజన్ వ్యాధులపై అవగాహన సదస్సు

వాజేడు తెలంగాణ పత్రిక జూన్ 8 వాజేడు మండల కేంద్రంలో పేరూరు గ్రామంలో మహిళా సంఘాలకు కాపేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీజన్ వ్యాధులపై అవగాహన సదస్సు ను ఉద్దేశించి హెచ్ ఓ పి వేణుగోపాల కృష్ణ సీజన్ వ్యాధులపై ప్రజలకు వచ్చే వ్యాధుల గురించి మహిళా సంఘాలకు అవగాహన కల్పిస్తున్నారు సీజనల్ వ్యాధులు అంటే, నిర్దిష్ట కాలంలో లేదా సీజన్‌లో మరింతగా వచ్చే వ్యాధులు. వర్షాకాలంలో వచ్చే జలుబు, జ్వరం, డయేరియా, టైఫాయిడ్ వంటివి సీజనల్ వ్యాధులకు ఉదాహరణలు. సీజనల్ వ్యాధులు ఎలా వస్తాయి? వాతావరణ మార్పులు: వేడి, చలి, వర్షం వంటి వాతావరణ మార్పులు రోగనిరోధక శక్తిని తగ్గిస్తాయి, దీంతో వ్యాధులు సోకే అవకాశం పెరుగుతుంది. దోమలు: వర్షాకాలంలో దోమలు ఎక్కువగా పుడతాయి, దీని ద్వారా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు సోకుతాయి. ఆహారంలో కాలుష్యం: వర్షాకాలంలో వర్షం వల్ల నీరు కాలుష్యానికి గురవుతుంది, దీని ద్వారా జీర్ణ సంబంధిత వ్యాధులు సోకుతాయి. సీజనల్ వ్యాధులను ఎలా నివారించవచ్చు? శుభ్రత: చేతులు, ముఖం, శరీరాలను తరచూ శుభ్రం చేసుకోవాలి. నీరు: తాగుడు నీరు శుభ్రంగా ఉందో చూసుకోవాలి. జాగ్రత్తలు: దోమలు సోకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి. రోగనిరోధక శక్తి: రోగనిరోధక శక్తిని పెంచడానికి సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. వైద్యుడి సలహా: ఏదైనా వ్యాధి సోకితే




వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయాలు: సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందడానికి, పై జాగ్రత్తలు పాటించటం చాలా ముఖ్యం. వర్షాకాలంలో దోమల నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. తాగుడు నీరు శుభ్రంగా ఉండేలా చూడాలి. సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఈ కార్యక్రమానికి మహిళా సంఘాలు,. వాజేడు కోఆర్డినేటర్ జి కామేష్ వెంకటాపురం కోఆర్డినేటర్ జి హనుమంతు వాజేడు యానిమేటర్స్ సిహెచ్ రమాదేవి పి స్వరూప కె ప్రసాద్ పాల్గొనడం జరిగింది

# ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

నర్సంపేట జూన్ 09 (తెలంగాణ పత్రిక) నర్సంపేట మదర్స్ ల్యాండ్ స్కూల్ ఆవరణలో జరిగిన ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం కార్యక్రమం జయప్రదం గా జరిగింది జ్యేష్ఠ శుద్ధ త్రయోదశిసోమవారం రోజున జరిగిన సందర్భంగా స్వయం సేవక్, ప్రచారక్ బాధ్యులు యాకయ్య, ప్రముఖ్ సంచాలకులు పాశికంటి రమేష్, ప్రముఖ్ యాకయ్య శ్రీ ఐలోని ముఖ్య అతిథిలుగా పాల్గొని ఛత్రపతి శివాజీ హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరుగాంచిన వీరుడు అని 1674 జూన్ 6న రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి' అని బిరుదును ప్రదానం చేసారు. శివాజీ 1630 ఫిబ్రవరి 19 వైశాఖ శుక్ల పక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో శహాజీ భోస్లే, జిజాభాయి దంపతులకు జన్మించాడు. ఎన్నో యుద్ధాలు గెలిచి ఛత్రపతి బిరుదు తో కీర్తినో%శీ%దరు, వచ్చిన వక్తలుఅందరూ వారి మాటల్లో ప్రాచీన హిందూ రాజకీయ సంప్రదాయాలను, న్యాయస్థాన సమావేశాలను పునరుద్ధరించాడు. కోర్టు నిర్వహణలలో పెర్షియన్ భాష కాకుండా మరాఠీ, సంస్కృతం వాడకాన్ని ప్రోత్సహించాడు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కు ఈ దినోత్సవం రోజు చాలా



ముఖ్యమైంది,ఆర్.యస్.యస్. సంస్థాగత స్థాయిలో వారు అధికారికంగా జరుపుకునే ఆరు పండుగలలో ఇది ఒకటి. ఇతర ఐదు పండుగలు విజయదశిమి, మకర సంక్రాంతి, ఉగాది, గురుపూర్ణిమ, రక్షాబంధన్ మహోత్సవ్, విజయ పరంపరలో భాగంగా ఇ రోజు వేడుకలు జరుపుకున్నారు కార్యక్రమం లో జిల్లా ప్రచారక్ విష్ణు, ఐలోని సేవ ప్రముఖ్, రమేష్ ప్రిన్సిపాల్, ఎంవీ.కృష్ణ రావు ధర్మ జాగరణ బాధ్యులు రాజానర్సు, శ్రీధర్ కార్యదర్శి ఋషుంద్ర, రాజు, ఖండ ప్రముఖ్ సాధనంద్ అఖండ రము పొడిలా రాంచంధర్, ప్రముఖ సంస్థల పెద్దలు హిందూ ధర్మ ప్రచారక్ దాస్యం రంగనాధ స్వామి, బిజెపి నాయకులు వినయ్ తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు సుదర్శన్ రెడ్డి అనుచరుల వార్నింగ్.
## టీపీసీసీ అధ్యక్షుడికి 31 మందితో కూడిన రాజీనామా లేఖ.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూన్ 09:బోధన్ శాసనసభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి దక్కకపోవడంతో పార్టీలో రాజీనామాల పర్వం మొదలైంది. సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడానికి నిరసిస్తూ బోధన్ నియోజకవర్గానికి చెందిన సుదర్శన్ రెడ్డి అనుచర వర్గం ( 31 ) మంది ఉత్తమ పార్టీ పదవులతో పాటు,వివిధ పదవులకు రాజీనామా చేస్తూ లేఖ విడుదల చేశారు. తమ రాజీనామాలను ఆమోదించాలంటూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు లేఖను శుక్రవారం పంపించారు. సుదర్శన్ రెడ్డికి స్థానిక సంస్థల ఎన్నికలలోపు మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్ నియోజకవర్గంలో పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తూ లేఖలో పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షుడికి చేరడంతో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలు ఊపందుకున్నాయి. ఈ లేఖ బహిర్గతం కావడంతో కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది. రెండవ విడత మంత్రివర్గ విస్తరణతో జిల్లా కాంగ్రెస్ పార్టీలో సుదర్శన్ రెడ్డి అనుచరుల చిచ్చు పార్టీ హై కమాండ్ తలనొప్పి వ్యవహారంగా తయారైంది.



## కూనంనేని పై అనర్హత పిటిషన్
# కొట్టివేతపై సిపిఐ హర్షం వ్యక్తం చేశారు




వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 09 తెలంగాణ పత్రిక: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే అఫిడవిటి పై నందులాల్ అగర్వాల్ వేసిన పిటిషన్ తెలంగాణ హైకోర్టు కొట్టివేతపై సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కోర్టులో విజయం సాధించిన సాంబశివరావుకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. పిటిషన్ కొట్టివేత సందర్భంగా వనపర్తి ఆఫీసులో అభినందన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం నిరవధిక నిరాహార దీక్ష చేశారని, బయ్యారం గనుల అవినీతిపై అలుపెరుగని పోరాటం సాగించిన మచ్చలేని నేత సాంబశివరావు అన్నారు. ఆయన ఎన్నికల అఫిడవిట్ తప్పని, ఎమ్మెల్యే ఎన్నిక కొట్టివేయాలని నందులాల్ అగర్వాల్ హైకోర్టులో పిటిషన్ వేయటం సూర్యుని మీద బురద వేయటం వంటిదన్నారు. ఆయన ఎప్పటికీ తప్పు చేయరని ఎన్నికల పిటిషన్ కొట్టివేత ద్వారా మరోసారి రుజువైందన్నారు. రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీ తరఫున చట్టసభలో ఏకైక ప్రతినిధిగా పీడిత తాడిత ప్రజల గొంతుకగా ఆయన పని చేస్తున్నారన్నారు. ఇది సహించని ధనస్వామ్య వర్గాలు కుట్రపూరితంగా కూనమనేని పై కేసు వేయించాయని, కోర్టు తీర్పు వారికి చెంపపెట్టు అన్నారు. వారి కుట్రలు బద్దలు అయ్యాయన్నారు. నందులాల్ అగర్వాల్ బే షరతుగా సాంబశివరావుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా ఉప కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ సీనియర్ నేత పృథ్వినాథం, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, వనపర్తి డివిజన్ కార్యదర్శి వంశీ, పట్టణ మహిళా సమాఖ్య కో కన్వీనర్ శిరీష, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 80 మంది దరఖాస్తులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూన్ 09 (తెలంగాణ పత్రిక):ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదుదారుల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్ తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 88 వచ్చాయని.. అర్జిదారులకు న్యాయం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంపై గొడ్డలి పెట్టు:కొమ్మినేని శ్రీనివాసరావు
## అరెస్టుపై జర్నలిస్టులు, ప్రజాసంఘాల నిరసన

కామారెడ్డి, జూన్ 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ లో సాక్షి సీనియర్ జర్నలిస్ట కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్ట్ హేయనియమని, అతన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద గల అంబెద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో టియుడబ్ల్యూజే జర్నలిస్టులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ముక్తకంఠంతో ఖండించారు . పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏపీలో పత్రికా స్వేచ్ఛకు భంగం కలుగుతుందన్నారు. ప్రజాస్వామ్యం పై దాడి గొడ్డలి పెట్టనీ భావించారు. అక్కడి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పూనుకుంటుందని పేర్కొన్నారు. టివి డిబేట్ లో జరిపిన చర్చల సందర్భంగా వచ్చిన మాటలను ఎవరు ఆపే పరిస్థితి ఉండదని, అయినా ఆ వ్యాఖ్యలను వెంటనే ఖండించడం జరిగిందన్నారు. అయినా కొమ్మినేని శ్రీనివాస్ రావును చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కక్షపూరితంగా అరెస్ట్ చేయడం అన్యాయమన్నారు. వెంటనే అతన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు వేణుగోపాల చారీ, కామారెడ్డి జెఎసి కన్వీనర్ జగన్నాథం, ప్రజాసంఘాల నాయకులు క్యాతం సిద్దిరాములు, ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగల వెంకటి, టిపిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగం, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు విఠల్, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్ గౌడ్, విద్యార్థి సంఘాల నాయకులు అరుణ్, విఠల్, నాగరాజు, వినోద్, సురేష్, స్టాలిన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

